

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం 31-8-2025 పేజీలు : 21

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

## రాజకీయ ఎదుగుదలకే

# త్రిశూల్

- కార్యకర్తలకు గుర్తింపు,నాయకత్వం, భద్రత దీని లక్ష్యం
- దసరా నుంచి ప్రారంభం



- సమసమాజ స్థాపన లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం
- కులం కోసం రాజకీయం చేయడం లేదు
- విశాఖ సభలో పవన్ కళ్యాణ్ వెల్లడి

విశాఖపట్నం, ఆగస్టు 30,రీజనల్ బ్యూరో : జనసేన పార్టీ లో క్రియాశీలక కార్యకర్తలు రాజకీయంగా ఎదగడం కోసం త్రిసూల్ అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తెలియజేశారు. మూడు రోజులపాటు విశాఖలో నిర్వహించిన జనసేన పార్టీ నిర్వహించిన రాజకీయ సమావేశాలు శనివారంతో ముగిసాయి. శనివారం మధ్యాహ్నం స్థానిక మున్సిపల్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ త్రిశూలం అంటే శక్తి, ధర్మం, రహస్యం. అలాగే క్రియాశీలక కార్యకర్తలకు గుర్తింపు, నాయకత్వం, భద్రత కల్పించనున్నామని,

(తరువాయి 2వ పేజీలో)






## సీపీ శంఖబ్రత

# ఉదాంత..

- నిరాశ్రయులకు చేయూత?
- క్రమ శిక్షణ గల మంచి అధికారిగా గుర్తింపు
- పేదవాడికి చుట్టే బగ్గి సేవలు
- సీపీ మంచి సేవలకు పలువురి ప్రశంసలు

2వ పేజీలో



## ప్రాజెక్టుల రూపకల్పనలో పితామహుడు ఈ ఇంజనీర్...

### జీవీఎంసీ వాటర్ సప్లై ఎస్ ఈ పదవీ విరమణ చేసిన కెవిఎన్ రవి...

మేజర్ న్యూస్, సిటీ బ్యూరో : ఇంజనీరింగ్ పితామహుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్ఫూర్తితో ఇంజనీరింగ్ చదువు కొని 1987లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా పబ్లిక్ హెల్త్ , పట్టణ పురపాలక శాఖ విభాగంలో ఉద్యోగం పొందిన కెవిఎన్ రవి అంచ అంచెలుగా ఎదుగుతూ నేడు జీవీఎంసీ లో నీటి సరఫరా విభాగంలో పర్యవేక్షక ఇంజనీర్ గా విధులు నిర్వహించి

(తరువాయి 2వ పేజీలో)

పదవీ విరమణ

శుభాకాంక్షలు



విద్యావేత్తగా, ఇంజనీరుగా దేశ విదేశాలలో విధులు నిర్వహించి, ఎన్నో ఉత్తమ అవార్డులను పొంది నేడు జి.వి.యం.సి లో పర్యవేక్షక ఇంజనీర్ గా పదవీ విరమణ పొందుతున్న మా ప్రియ మిత్రులు

కె.వి.ఎన్ రవి గారికి

శుభాకాంక్షలు తో

మీ బంధువులు

శ్రేయోభిలాషులు,ఆప్త మిత్రులు




# రాజకీయ ఎదుగుదలకే 'త్రిశూల్'





### మొదటిపేజీ తరువాయి

**దసరా నుంచి ఈ నూతన కార్యక్రమం ప్రారంభించనున్నామని తెలియజేశారు.** తాను రాజకీయంగా అడుగులు వేసిన తొలి రోజుల్లోనే అనేకమంది యువతీ, యువకులు తన వెంట నడిచారని, తనకోసం ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. నోవాటెల్ హెూటల్లో పోలీసులు తనను నిలువరిస్తే మూడేళ్ల బిడ్డను చంకనెత్తుకొని ఒక వీర మహిళ రాత్రంతా బీచ్ ఒడ్డున తనకోసం కూర్చోవడం తనను ఎంతగానో కదిలించిందని పవన్ కళ్యాణ్ చెప్పారు. అందుకే ఆ వీర మహిళ గోవిందమ్మతో సమావేశానికి ముందు జ్యోతి ప్రజ్వలన చేయించారు. తనకు రాజకీయాలపై అవగాహన లేదని కొంతమంది పెద్దలు అంటుంటారు. అవగాహన లేకుండానే రాజకీయ పార్టీ పెట్టామా? రగిలే అగ్నిగుండం నుంచి పుట్టిన పార్టీ జనసేన అని పవన్ ఉద్ఘాటించారు. పార్టీ ఆవిర్భావం తర్వాత తను ఇతర విషయాలపై దృష్టి సారించలేకపోయానని, కార్యకర్తలతో కలిపి ఉద్యమాలు చేశానని రాజకీయంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ఇంత ఎత్తుకు ఎదిగానని ఆయన చెప్పారు. 12 సంవత్సరాల తర్వాత తన పార్టీ, క్యాడర్ తలెత్తుకునేలా చేశానని ఆయన చెబుతూ పార్టీ ఆవిర్భావంలో కేవలం 150 మంది కార్యకర్తలు మాత్రమే ఉండే వారిని ఇప్పుడు 12 లక్షల మంది క్రియాశీలక సభ్యులతో పార్టీని నడిపిస్తున్నామని పవన్ కళ్యాణ్ చెప్పారు. ప్రత్యర్థి పార్టీ తనపై ఎన్ని కుట్రలు పండినప్పటికీ వాటిని తట్టుకొని బలం పెంచుకున్నానని పవన్ కళ్యాణ్ వివరించారు. కాలం, సహనం తన రాజకీయ ఎదుగుదలకు కారణమని అన్నారు. పార్టీని స్థాపించినప్పుడు తన పార్టీ గురించి దేశమంతా మాట్లాడుకుంటుందని అనుకోలేదని,కార్యకర్తలు, వీర మహిళలు,మేధావులు ఇచ్చిన ప్రోద్బలమే ఇందుకు కారణం అని పవన్ తెలియజేశారు. తుపాకీ పట్టుకుంటేనే సమాజం బాగుపడుతుంది అనుకోవటం సరికాదు. దానికి శాంతియుత మార్గాలు కూడా ఉన్నాయని పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. గత పాలకుల చంపుతామని అనేకసార్లు తనను బెదిరించారు. ఇప్పుడు వారిని ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని పవన్ కళ్యాణ్ నొక్కి వక్కాణించారు. ప్రజల పట్ల అంకితభావం కలిగిన వారు మాత్రమే రాజకీయాలకు రావాలని అప్పుడే నాయకుల అవుతారని పవన్ చెబుతూ అలాంటి భావ జాలం ఉన్నవారు ముందుకు వస్తే వారిని రాజకీయంగా ఎదిగేలా చేస్తానని చెప్పారు. నాయకులు కావాలనుకునేవారు ఇందుకు సిద్ధపడాలని పవన్ పిలుపునిచ్చారు. కాగా ఇకపై తాను సెంటర్ ఆఫీసులో కూర్చుని మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు నాయకులను మానిటర్ చేస్తానని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత పాలకులు రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారని వారిని ఎదుర్కొనేందుకే జనసేన పార్టీని స్థాపించామని చెప్పారు. కూటమి ప్రభుత్వం ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు అందిస్తున్నామని, ఈ పథకాలను ప్రజలకు కార్యకర్తలు వివరించాలని మనోహర్ సూచించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 450 కోట్ల రూపాయలతో ఋషి కొండపై ప్యాలస్ ను నిర్మించారని, ప్రజాధనం, పర్యావరణాన్ని నాశనం చేసి ఇంత భవంతిని నిర్మించటం అవసరమా అని మనోహర్ ప్రశ్నించారు.

## ప్రాజెక్టుల రూపకల్పనలో పితామహుడు ఈ ఇంజనీర్...

### మొదటిపేజీ తరువాయి

శనివారం పదవి విరమణ చేయనున్నారు. జీవీఎంసీలు అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశారు. జే ఎన్ ఎన్ యు ఆర్, స్మార్ట్ సిటీ, అమృత్, ఏ డి బి, 24 గంటల నీటి సరఫరా పథకం తో పాటు బి ఆర్ టి ఎస్ , మెట్రో కార్పొరేషన్ లో, విఎంఆర్డీఏలో, అనేక ప్రాజెక్టులు రూపకల్పనతో పాటు వాటిని అమలు పరచడంలో రవి ఎలేని కృషి చేశారు. చాకచక్యంగా మాట్లాడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలకు నిధులు రాబట్టడంలో అనేక సంస్థలతో మెరుగైన సత్సంబంధాలు నిర్వహించారు. ప్రధానమంత్రి , ముఖ్యమంత్రి తో పాటు ముఖ్యమైన మంత్రులు, ప్రముఖుల పర్యటన సదర్భంగా రవి వారికి ప్రభుత్వాలు చేపడుతున్న ప్రాజెక్టుల వివరాలను సమగ్రంగా సవివరంగా తెలియజేసేవారు.

వివిధ కేంద్ర బృందాలు వచ్చినప్పుడు రవి సమన్వయకర్తగా వ్యవహరించేవారు. సాంకేతిక నైపుణ్యం తోపాటు, పారదర్శకంగా, ప్రణాళిక బద్ధంగా, వాస్తవికత తో ప్రజల ప్రమాణాలకు దోహదపడేలా ప్రాజెక్టులు చేపట్టడంలో ఆయనకు ఆయనే సాటి అన్న ప్రచారం పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ విభాగంలో జరిగేది. రాష్ట్రంలో అనేక మున్సిపాలిటీలు, కార్పొరేషన్ లో పనిచేశారు.

# సీపీ శంఖబ్రత ఉదారత..





**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో** : విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ వృత్తి పట్ల ఎంత నిపద్ధతితో ఉంటారో..సామాజిక సమస్యల పట్ల కూడా అదే స్థాయిలో స్పందిస్తారు.ఒకపక్క పోలీసుల సంక్షేమానికి కృషి చేస్తూనే మరోపక్క నిరాశ్రయులను ఆదుకోవడంలో కూడా ఆయన ముందు ఉన్నారు.సిపిగా విధి నిర్వహణలో తన దూకుడు పెంచుతున్నప్పటికీ కూడా సామాన్యుల సమస్యలు పరిష్కారానికి మాత్రం ఒక కుటుంబ సభ్యుడిగా స్పందించి వారికి పోలీసు శాఖ పరంగా తగిన సహకారం అందించడంలో ఆయన ఎప్పుడూ ముందుంటారు.ఇదివరకు విశాఖలో సీపీగా పని చేసిన వారిలో అందరికంటే ఈ సీపీ కొంచెం భిన్నంగా కనిపిస్తారు.ఆయన ఆలోచన లు కూడా అలాగే ఉంటాయి.ఎప్పుడు ఎదుటివారికి మంచి చేయాలన్న తపన ఆయనకి ఎల్లప్పుడూ ఉంటుంది.ఆయనలో ఒక క్రమశిక్షణ గల పోలీసు అధికారి మాత్రమే కాదు మానవత్వంతో స్పందించే వ్యక్తి మాత్రమే కాకుండా మంచి వ్యక్తిత్వం గల ఒక సామాజిక సేవకుడు కూడా ఆయనలో ఉన్నారు. జ్యోతిర్గమయ కార్యక్రమం ద్వారా, విశాఖ మహా నగరంలో భిక్షాటన చేస్తున్న 243 యాచకులను రేస్క్యు చేసి, వారికి నగరంలో పలు ఆశ్రమాలలో ఆశ్రయం కల్పించిన విషయం అందరికీ తెలిసిందే.243 మంది యాచకులలో వారి బంధువులకు, ఆశ్రయాల నిర్వాహ కులకు అప్పగించగా మిగిలి ఉన్న 128 మంది యాచకులకు శనివారం సిపి ఆదేశాల మేరకు నగర పోలీసులు ,ఏ.యూ. టి.డి, జివిఎంసి వారి డే - నైట్ హెూం లెస్ షెల్టర్ వారి ఆధ్వర్యంలో, ఆధార్ సేవా కేంద్రం,ద్వారకానగర్ వారి సహాయంతో వారికి ఆధార్ ఉన్నదీ, లేనిదీ , వారి వేలి ముద్రల ఆధారంగా వారి ఆధార్ కార్డు వివరాలు తెలుసు కొని వారిని వారి బంధువులతో రీయూనియన్ చేసే నిమిత్తం ఒక స్పెషల్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రామ్ ను సిపి తెలియ జేయు వివరాల ద్వారా వెరిఫికేషన్ చేయడం జరిగింది. సీపీ సదరు కార్య క్రమానికి హాజరయి వెరిఫికేషన్ ప్రక్రియ ను స్వయంగా పరిశీలించడం కూడా జరిగింది.ఏదైనా ఒక మంచి పని చేయాలంటే సిపి ఎప్పుడు ముందు ఉంటారు. సామాజిక బాధ్యతతో స్పం దించి మానవత్వంతో తన చేయూతను అందిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా పోలీసు సిబ్బందికి ఆయన స్ఫూర్తిగా నిలిచారు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు.ఒక మంచి పోలీస్ అధికారిగా గుర్తింపు పొందిన సిపి మానవత్వంతో స్పందించి చేస్తున్న సేవలకు కూడా పలువురు నుంచి ప్రశంసలు వస్తున్నాయి.

## ఉద్యోగ విరమణ చేసిన సిబ్బందికి

# సీపీ సత్కారం..!

**పోలీస్ శాఖలో 40 ఏళ్ళకు పైగా**
**పని చేసిన సిబ్బందికి గౌరవం గా వీడ్కోలు!**




**మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో** విశాఖ కమిషనరేట్ లో పోలీసు విధులు నిర్వర్తించి, ఉద్యోగ విరమణ చేసిన 07 మంది ఎస్.ఐ లు , 03 ఏ.ఎస్.ఐ లు, 01 ఉమెన్ ఏ.ఎస్.ఐ, 01 ఎ.ఆర్.హెచ్.సి) లను పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి కాన్ఫరెన్స్ హాల్ నకు ఆహ్వానించి , వారి కుటుంబసభ్యులు మరియు పోలీసు అధికారుల సమక్షంలో శాలువాతో సత్కరించి, పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు.శనివారం పదవీ విరమణ పొందిన వారి వివరాలు: డి.రాము, ఎస్.ఐ , ఎమ్. అన్వరాల్ హక్, ఎస్.ఐ , పి.ఆది నారాయణ, ఏ.ఎస్.ఐ ,జి.అప్పలరాజు,ఏ.ఎస్.ఐ ,పి.బాబూ రావు, ఏ.ఎస్.ఐ ,డి.అరుణ కుమారి,ఉమెన్ ఏ.ఎస్.ఐ , ఏ.లోకేశ్వర రావు, ఏ.ఆర్.హెచ్.సి.లను సత్కరించారు. ఈ సందర్భంగా సి.పి పదవీ విరమణ పొందిన 07 మంది కుటుంబ సభ్యులతో మాట్లాడి , పోలీస్ శాఖలో 40 ఏళ్ళకు పైగా సుధీర్ఘ సర్వీస్ చేయడం ఎంతో గొప్ప విషయమన్నారు, సిబ్బందికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ , వారి కుటుంబ సభ్యులు, పోలీసు ఉన్నతాధికారుల సమక్షంలో సత్కరించి వీడ్కోలు తెలిపారు.






## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై అవగాహన



**నర్సీపట్నం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** న్యాయ సేవా సంస్థ చైర్మన్ సియాజ్ ఖాన్ ఆదేశాలు మేరకు స్థానిక నర్సీపట్నం మహిళా జూనియర్ కాలేజి లో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు గురించి మరియు బాల్యవివాహాల గురించి చిన్నతనంలో గర్భం దాల్చడం గురించి వాటి వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన సదస్సు స్టూడెంట్స్ కి  కె.శివ నారాయణ రాజు, న్యాయ సేవ సంస్థ సభ్యులు, న్యాయ సేవ సంస్థ నర్సీపట్నం. నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సీలు, ఎస్టీలపై అట్రాసిటీలు, అఘాయిత్యాలు, ద్వేషపూరిత నేరాలను నిరోధించడం. చిన్న వయస్సులోనే పెళ్ళి అయిన వారిలోనే గృహహింస అధికమని గణాంకాలు వెల్లడిస్తున్నాయి. నిశితంగా పరిశీలిస్తే అనేక తరాల నుండి ఉన్న పేదరికం అలాగే సమాజంలోని మహిళలను అట్టడుగు స్థాయిలోనే ఉండేలా బాల్యవివాహాలు కారణమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపల్ శోభా మరియు ఉపాధ్యాయురాలు శివ పార్వతి పాల్గొనడం జరిగింది.

# చరిత్రలో నిలిచిపోయే పార్టీ - తెలుగుదేశం పార్టీ

- ఎన్టీ రామారావు ఒక వ్యక్తి కాదు- ఒక శక్తి
- స్త్రీ శక్తి కార్యక్రమంలో హోం మంత్రి అనిత





**నక్కపల్లి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** చరిత్రలో నిలిచిపోయే పార్టీ– తెలుగుదేశం పార్టీ,ఎన్టీ రామారావు  ఒక వ్యక్తి కాదు– ఒక శక్తి అనిరాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. వేంపాడు టోల్ ప్లాజా సమీపంలోని భారతీ కన్వెన్షన్‌లో జరిగిన స్త్రీ శక్తి కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, నేను మహిళా పక్షపాతిని. మహిళలు నా అభిమానులు కాదు – నా అక్కచెల్లెల్లమ్మలు అన్నారు. చాలా పార్టీలు వచ్చాయి, వెళ్లాయి. కానీ చరిత్రలో నిలిచిపోయే పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమే అని చెప్పారు.

ఎన్టీ రామారావు  ఒక వ్యక్తి కాదు – ఒక శక్తి అని, ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిన మహానుభావుడు అన్నారు. మహిళలు రాజకీయాల్లో రాణించేందుకు ఎన్టీఆర్ స్ఫూర్తి ముఖ్యమైనదన్నారు. మహిళలు సంతోషంగా ఉంటే సమాజ వ్యవస్థ బాగుంటుంది. వారు సంపాదిస్తే కుటుంబ అభివృద్ధి వేగవంతమవుతుందన్నారు. ఉచిత బస్సు పథకం మహిళలకు ఎంతో ఉపయోగపడుతోందని చెప్పారు. అన్నా క్యాంటీన్లు ఐదు రూపాయలకే భోజనం అందించేవి అని, కానీ గత ప్రభుత్వ హయాంలో వాటిని తొలగించడం దురదృష్టకరమన్నారు. డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలు వివిధ రంగాల్లో రాణిస్తున్నారని, వారికి సబ్సిడీ రుణాలు అందిస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం ఆస్తులను తాకట్టు పెట్టి ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేసిందని, అయినప్పటికీ ఎన్డీయే ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారిస్తోందని చెప్పారు. ఈగల్ వ్యవస్థ ద్వారా గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపుతున్నామన్నారు. విశాఖ నగరం దేశంలోనే మహిళా రక్షణలో మొదటి స్థానంలో ఉందని చెప్పారు. బొమ్మల పరిశ్రమ రాకకు ప్రయత్నిస్తున్నామని, ఇది స్థాపితమైతే 25 వేల మహిళలకు ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని మంత్రి అనిత తెలిపారు.మంత్రి అనిత వేంపాడు టోల్ ప్లాజా నుండి అడ్డురోడ్డు వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణించి, సామాన్య ప్రజలతో కలిసిపోయారు. అనంతరం అడ్డురోడ్డు జంక్షన్ వద్ద టీ తాగుతూ స్థానికులతో ఆప్యాయంగా ముచ్చటించారు.ఈ కార్యక్రమ%శీ% లో డి ఆర్డిఎ పిడి సత్య దేవి,ఫిషరిస్ డిఎఫ్ఓ విజయ,సిడిపిఓ శ్రీవిద్య,నియోజకవర్గ నాయకులు కొప్పిసెట్టి వెంకటేష్,మండల టిడిపి అధ్యక్షులు గింజల లక్ష్మణరావు,బుజ్జి, తడితరులు పోల్గొన్నారు.

# విద్యార్థులు దోమతెరలను సక్రమంగా వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు మరియు కెజిబివి పాఠశాలల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులందరికీ మలేరియా టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమతెరలను సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ పరిశ్రమల ప్రతినిధులు మరియు జిల్లా అధికారులతో కలిసి విద్యార్థులకు  దోమతెరలు పంపిణీ చేశారు. కలెక్టర్ చొరవతో అత్యంత వెనుకబడిన ప్రాంతాల నుంచి వచ్చి జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు మరియు కెజిబివి పాఠశాలల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులందరికీ మలేరియా టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండడానికి దోమతెరలు వాడాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్దులు కష్టపడి చదివి రాబోయే రోజుల్లో మరింత మందికి సహాయం చేసేలా ఎదగాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రెండవ సంవత్సరం జిల్లాలో అన్ని సంక్షేమ వసతి గృహాలు,  రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలు మరియు కెజిబివి పాఠశాలల్లో ఉంటూ విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులందరికీ 10,429 దోమ తెరలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో కార్పొరేట్ సామజిక బాధ్యత నిధులు (సి ఎస్ ఆర్ )క్రింద వివిధ పరిశ్రమలు  అందజేసిన 10,429 దోమతెరలను జిల్లాలో 50 వెనుక బడిన తరగతి సంక్షేమ వసతి గృహాలకు 2400, 30 సాంఘిక సంక్షేమ వసతి గృహలకు 2122, 5 మహాత్మా జ్యోతి రావు పూలె బి సి సంక్షేమ వసతి గృహలకు 1075, 19 గిరిజన సంక్షేమ వసతి గృహలకు 1220, 8 సాంఘిక సంక్షేమ రెసిండెన్సియల్ పాఠశాలలకు 1712, 20 కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు 1700, 4 ఆశ్రమ పాఠశాలలకు 200, చొప్పున పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వసతి గృహల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక్క విద్యార్థి దోమతెరలను వినియోగించుకొనేలా వసతి గృహ సంక్షేమ అధికారులు మరియు జిల్లా అధికారులు పర్యవేక్షించాలన్నారు. విద్యార్థులకు అందజేసిన దోమతెరలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా వినియోగించుకొనేలా ప్రతి ఒక విద్యార్థి కి అవగాహన కల్పించాలని ఆమె తెలిపారు. వసతి గృహాల్లో పారిశుధ్యంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, దీనికి సహరించిన పలు పరిశ్రమల అధిపతులకు  ధన్యవాదములు తెలియజేసారు. ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన జిల్లా అధికారులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో  జిల్లా ముఖ్య ప్రణాళికా అధికారి జి.రామారావు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి  ప్రసాద్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి రామానందం, వివిధ పరిశ్రమల ప్రతినిధులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, వార్డెన్లు , విద్యార్థులు పాల్గొన్నారు.

# పరవాడలో ఎటిఎం మోసగాళ్ల అరెస్ట్



**పరవాడ , ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్‌బిఐకి చెందిన పిర్టో కంపెనీ ఎటిఎంలను లక్ష్యంగా చేసుకుని నగదు అపహరించిన ఇద్దరు అంతర్రాష్ట్ర నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. వీటిపై సీఐ మల్లికార్జునరావు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. 2025 ఆగస్టు 27న వెన్నెలపాలెం అయ్యబాబు కాంప్లెక్స్, దేశపాత్రునిపాలెం ఎటిఎంలలో నిందితులు ప్రత్యేక పద్ధతిలో నగదు అపహరించారని అన్నారు. నేరం చేసే విధానం గురించి మాట్లాడుతూ

నిందితులు ఎటిఎం సేఫ్ డోర్‌ను డూప్లికేట్ తాళంతో తెరిచి, డిస్పెన్సర్ స్లాట్ వద్ద బ్లాక్ స్టికర్‌ను డబుల్ టేప్‌తో అతికించారు. దీంతో కస్టమర్లు డ్రా చేసిన డబ్బు బయటకు రాకుండా అందులోనే ఇరుక్కుని ఉండిపోయేది. ఈ ప్రక్రియలో వారు తాళం వేసే బదులుగా డోర్‌ను మూసి, పక్కన కనపడకుండా టేప్‌తో అంటించి వదిలిపెడుతారు. కస్టమర్ ట్రాన్సాక్షన్ చేసుకొని డబ్బు రాలేదని భావించి బయటికి వెళ్లిపోయిన వెంటనే, నిందితులు లోపలికి వెళ్లి టేప్ తీసి డోర్‌ను ఓపెన్ చేసి, ఇరుక్కుని ఉన్న డబ్బు తీసుకొని, తిరిగి మళ్లీ అదే డోర్‌కు టేప్ అంటిస్తారు. ఈ విధానాన్ని పునరావృతం చేస్తూ దొంగతనం కొనసాగిస్తుంటారు. ఈ రీతిలో వెన్నెలపాలెం ఎటిఎంలో రూ. 10,000/- మరియు దేశపాత్రునిపాలెం దగ్గిర ఎటిఎంలో రూ. 4,200మొత్తం రూ. 14,200 అపహరించారు. ఈ ఘటనపై కంఠంరెడ్డి సోమునాయుడు ఛానెల్ ఎగ్జిక్యూటివ్, హిటాచి కంపెనీ ఈ నెల 28నా పరవాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కమాండ్ సెంటర్ అలర్ట్ ఆధారంగా సీసీటీవీ ఫుటేజ్, లావాదేవీలను పరిశీలించి ఫిర్యాదు అందజేశారు.  సీఐ మల్లికార్జున రావు  కేసు నమోదు చేసి దర్యాప్తు చేసిన పోలీసులు, శనివారం మధ్యాహ్నం పరవాడ సబ్‌స్టేషన్ జంక్షన్ వద్ద తనిఖీల సమయంలో నిందితులు శివసింగ్ (22) మరియు ప్రదీప్ సింగ్ చౌహాన్ (30), ఇద్దరూ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు వీరిని అరెస్టు చేశారు.

వారి వద్ద నుండి చోరీ సొత్తు రూ. 8,800 నగదు, స్కూటీ, నేరానికి ఉపయోగించిన పరికరాలు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అనకాపల్లి 9వ అడిషనల్. మేట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరుపరచగా, రిమాండ్ మంజూరు కావడంతో అనకాపల్లి సబ్ జైలుకు తరలించారు. నిందితులను పట్టుకొని కేసును ఛేదించిన పరవాడ పోలీసులను ఎస్పీ తుహిన్ సిన్హా  అభినందించారు.




# జేజేఎం అమలు భేష్.. అభినందించిన కేంద్ర బృందం



**విజయనగరం, ఆగస్ట్ 30, మేజర్ న్యూస్ :** ఇంటింటికి తాగు నీటిని అందించేందుకు ఉద్దేశించిన జలజీవన్ మిషన్(జల జీవన్ మిషన్) అమలు జిల్లాలో ప్రశంసనీయంగా ఉందని కేంద్ర బృందం అభినందించింది. బృందం జిల్లా కలెక్టర్ ఛాంబర్లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను, కలెక్టర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను శనివారం కలిసి పథకం అమలుపై చర్చించారు. కేంద్ర జల జీవన్ మిషన్ బృందంలో వాష్ నిపుణులు ప్రకాష్ చంద్ర నాయక్, గోకుల్ సేతురాజ్, కె. టి. నాగరాజ్ లు ఈ నెల 26 నుండి 5 రోజుల పాటు ఎస్. కోట, దొర్లపాలెం, చీపురుపల్లి మండలం రామలింగాపురం, పూర్రేయవలస, గరివిడి మండలం అప్పన్నవలస తదితర గ్రామాల్లో పర్యటించి, కేంద్ర ప్రభుత్వ పథకాలైన జల్ జీవన్ మిషన్, స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ అమలు తీరును పరిశీలించారు. వాటి గురించి లబ్ధిదారులు తో మాట్లాడి వారి స్పందన తెలుసుకున్నారు. ఈ పథకాలు జిల్లాలో చక్కగా అమలవుతున్నాయని అభినందిస్తూ, మరింత పటిష్టంగా అమలు చేయటం కోసం తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ ఇంటికి సురక్షిత త్రాగు నీరు అందించడమే ముఖ్యమంత్రి లక్ష్యమని, పథకాన్ని సంపూర్ణంగా, మరింత పటిష్ఠంగా అమలు చెయ్యాలని కోరారు. బృందంతో బాటు జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, అర్.డబ్ల్యూ. ఎస్.సూపరింటెండింగ్ ఇంజనీర్ ఎస్.కవిత పాల్గొన్నారు.

# తాసిల్దార్ కార్యాలయంలో రభస

• సర్పంచి పై నోరు పారేసుకున్న వీఆర్వో • తాసిల్దార్ దృష్టికి సర్పంచ్ తీసుకువెళ్లిన ఫలితం శూన్యం





**పూసపాటిరేగ, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** పూసపాటిరేగ తాసిల్దార్ కార్యాలయం కేకలు అరుపులు, తోపులాటలతో శనివారం దద్దరిల్లిపోయింది. ఓ ప్రజా ప్రతినిధికి గౌరవంతో పాటు సరైన సమాధానం కూడా చెప్పకపోవడంతో ఆ సర్పంచ్ ఆగ్రహానికి గురవడమే కాకుండా తాసిల్దార్ ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందంటూ ఆ సర్పంచ్ చిన్నబోయాడు. వివరాల్లోకి వెళితే వెంపడం పంచాయతీ సర్పంచ్ పిన్నింటి కుమార్ కొల్లాయి వలస విఆర్వో రామనాయుడు కలిసేందుకు ఆ గ్రామ రెవెన్యూ పరిధిలో అందుబాటులో లేకపోవడంతో తాసిల్దార్ కార్యాలయంలో వీఆర్వోల సమావేశానికి వీఆర్వో వెళ్లిన విషయాన్ని తెలుసుకొని సర్పంచ్ కుమార్ తాసిల్దార్ కార్యాలయం కి శనివారం వెళ్లారు. తాసిల్దారు రమణ అప్పటికి ఇంకా వీఆర్వోల సమావేశం పెట్టకపోవడంతో కార్యాలయం వెనుకన అందరు వీఆర్వోలతో పాటు కొల్లాయి వలస విఆర్వో రామనాయుడు కూడా ఉన్నారు. దీనితో విషయం తెలుసుకున్న సర్పంచ్ కుమార్ కార్యాలయం వెనుక ఉన్న వీఆర్వో రాము నాయుడును కలిసి ఆ గ్రామ రెవెన్యూ పరిధిలో ఉన్న భూమి అడంగల్ కరెక్షన్ నిమిత్తం పత్రాలను సర్పంచు వీఆర్వోకు చూపించారు. దీంతో ఎప్పుడు పడితే అప్పుడు చేసేందుకు వీలు పడదని, నాకు ఎప్పుడు వీలు పడితే అప్పుడే చేస్తానంటూ సర్పంచ్‌పై ఘాటుగానే సమాధానం ఇచ్చిన విఆర్వోపై సర్పంచు ఒకింత అసహనాన్ని వ్యక్తం చేశారు. దీనితో ఇరువురు మధ్య మాట పెరిగి నువ్వెంత అంటే నువ్వెంత అని కేకలు అరుపులతో తాసిల్దార్ కార్యాలయం దద్దరిల్లిపోయింది.

ఏక వచన పదాలతో గౌరవప్రదంగా మాట్లాడాలంటూ సర్పంచ్ వీఆర్వోకు చెప్పినప్పటికీ నువ్వేం చేస్తావ్ అంటూ వీఆర్వో తనదైన శైలిలో సర్పంచుకు కౌంటర్ ఇవ్వడంతో సర్పంచు అసహనానికి గురయ్యారు. దీనితో సర్పంచ్ కుమార్ వెంటనే కార్యాలయం లోపల ఉన్న తాసిల్దార్ రమణను ఆశ్రయించారు. దీనితో జరిగిన విషయాన్ని అంతా సర్పంచ్ తాసిల్దార్ రమణ కు వివరించినప్పటికీ తనకు అవకాశం ఇవ్వాలంటూ తర్వాత వీఆర్వోతో మాట్లాడుతానని సర్పంచ్‌కు సర్ది చెప్పడంతో సర్పంచ్ చిన్నబోయి కార్యాలయం నుంచి వెనుతిరిగారు.

# డిజిటలైజేషన్ దిశగా పంచాయతీలు : కమీషనర్



**చీపురుపల్లి ఆగస్టు 30 మేజర్ న్యూస్ :** భవిష్యత్ లో పంచాయతీరాజ్ శాఖ కార్యకలాపాలు డిజిటలైజేషన్ దిశగా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణ తేజ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంతో పాటు రూ. 20 లక్షల వ్యయంతో నిర్మాణ దశలో ఉన్న డి డి ఓ కార్యాలయ ప్రాంగణాన్ని జెడ్పి సిఈవో, అధికారులతో కలిసి ఆయన శనివారం పరిశీలించారు. అనంతరం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమిత్వ సర్వే ఎంతవరకు వచ్చిందో ఎంపీడీవో సురేష్ తో మాట్లాడి ఆరా తీశారు. రానున్న రోజుల్లో ఎలాంటి తప్పిదాలకు తావివ్వకుండా శతశాతం పారదర్శకతతో డిజిటలైజేషన్ ప్రక్రియ ముందుకు సాగుతుందని, ఇప్పటికే గ్రామ పంచాయతీల కార్యకలాపాలను డిజిటలైజేషన్ వైపు కొనసాగే విధంగా దృష్టి సారించామన్నారు. మండలంలో జరుగుతున్న పంచాయితీ రాజ్ పనులపై కృష్ణ తేజ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డి ఎల్ డి ఓ హేమ సుందర రావు, ఎంపీడీవో సురేష్, మండల పరిషత్ ఏవో ప్రవీణ్, సిబ్బంది కమిషనర్ కు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 211 మందికి ప్రమోషన్లు

– కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎంపీడీవో సంఘం



**బాడంగి, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ప్రమోషన్లపై విజయనగరం జిల్లా ఎంపీడీవో మరియు డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి. శనివారం విజయనగరం జిల్లాను సందర్శించిన పంచాయతీ రాజ్&రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ కృష్ణ తేజ ఐఏఎస్‌ని బొబ్బిలి మండలంలో సంఘ ప్రతినిధులు కలిసారు ఈ సందర్భంగా వారందరూ తరపున ఉమ్మడి విజయనగరం జిల్లా ఎంపీడీవో సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రామకృష్ణ అభినందనలు తెలిపారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా 211 మందికి ప్రమోషన్లు మంజూరైన విషయం తెలిసిందే. వీరిలో 53 మందికి డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ (డీడీవో) హొదా, మిగతా వారికి గెజిటెడ్ కేడర్ ప్రమోషన్లు కల్పించారు. ఈ సందర్భంగా సంఘ ప్రతినిధులు, బాడంగి ఎంపీడీవో ఎస్.రామకృష్ణ మాట్లాడుతూ "ఇంత పెద్ద సంఖ్యలో ప్రమోషన్లు ఇవ్వడం చారిత్రాత్మక నిర్ణయం. మా సహచరులందరి తరపున ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, అలాగే శాఖ కమిషనర్‌కి ప్రత్యేక ధన్యవాదాలు" అని పేర్కొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే స్త్రీ మూర్తికి గౌరవం

– డెంకాడలో స్త్రీ శక్తి పథకం విజయోత్సవ సభ – ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు





**భోగాపురం, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభు త్వంలోనే స్త్రీ మూర్తి కి గౌరవం దక్కేదని, మహిళలు ఎక్కడైతే గౌరవించ దగ్గ బడతారో అప్పుడే సాధికారత సాధ్యమవుతుందని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. శనివారం డెంకాడ మండలం పెదతాడివాడ పిబిఆర్ ఫంక్షన్ హాల్‌లో స్త్రీ శక్తి పథకంతో మహిళా సాధికారత విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు మండలాల నుంచి నాయకులు, పెద్ద సంఖ్యలో మహిళా మణులు కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బంగార్రాజు మాట్లాడుతూ ఆడబిడ్డలను అక్కా చెల్లమ్మలను సామాజికంగా ఆర్థికంగా చేయూతనిచ్చి వారి కాళ్లపై వాళ్లు సొంతంగా వ్యాపారాలను చేసుకుని ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. మహిళా సాధికారత మహిళ స్వావలంబనను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేశారని గుర్తు చేశారు. మహిళలు ఐదు రకాల బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేసే వెసులు బాటు కల్పించడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున, నియోజకవర్గ పరిశీలకులు ఎండి నజీర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మహంతి చిన్నంనాయుడు, విశాఖ నార్త్ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్, పార్లమెంట్ మహిళా అధ్యక్షులు సువ్వాడ వనజాక్షి, పార్లమెంట్ ఉపాధ్యక్షులు అకిరి ప్రసాద రావు, బీజేపీ ఇంచార్జ్ బుర్లె శ్రీధర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మినాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, మహంతి శంకర్రావు, పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్లమెంట్ కార్యదర్శి లంక అప్పలనాయుడు,తెలుగుయువత రాష్ట్ర అధికార ప్రతినిధి పతివాడ విద్యాసాగర్ నాయుడు, టిడిపి నాయకులు మైలపల్లి సింహాచలం, నీలాపు అప్పల రామిరెడ్డి, ఏఎంసి చైర్మన్ గేదెల గాయత్రి, మహిళా నాయకులు చిల్ల పద్మ, బొంతు ఉమ,లంక హైమవతి తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలి



**నెల్లిమర్ల, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని ఇన్చార్జి ఎంపీడీఓ సుదర్శనం అన్నారు. మండలంలోని తంగుడిబిల్లి, రామతీర్థం, సారిపల్లి గ్రామ సచివాలయాలను శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు విధిగా ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సూచించారు. సర్వేలు త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించాలని తెలిపారు.

# ప్రజా సమస్యలపై చింత లేని చంద్రబాబు...

● మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్



**నరసన్నపేట, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** రుషికొండపై కూటమి నేతలు చేస్తున్న ఆరోపణలు అసత్యం, మాయ మాటలు తప్ప మరేమీ కావు. చంద్రబాబు, పవన్, లోకేష్‌లకు ప్రజా సమస్యలపై చింత లేదు.. కెమెరా ఫోకస్ దొరకే చోట డ్రామా చేస్తే చాలు అని మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ తీవ్ర విమర్శలు గుప్పించారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ రోజు ప్రభుత్వ జీవోలో స్పష్టంగా రుషికొండను పర్యాటక రిసార్ట్‌గా పేర్కొన్నారు. అప్పుడు జగన్ ప్యాలెస్ అని ఎందుకు రాయలేదు? కూటమి నేతలు ఎక్కడైనా ఖాళీ గోడలు కనపడితే అక్కడే నాటకాలు ఆడుతున్నారు. రుషికొండ దగ్గర ఫోటో షూట్లతోనే రాజకీయాలు నడిపిస్తే ప్రజలు నమ్ముతారని అనుకోవడం వేషాల రాజకీయాలు తప్ప ఇంకేమీ కాదు అని ఎద్దేవా చేశారు.

స్టీల్ ప్లాంట్ అంశంపై ధర్మాన తీవ్రంగా విరుచుకుపడుతూ.. వేలాది కార్మికులు వీధులపైకి రోడ్డెక్కినా చంద్రబాబు, పవన్ నోరు విప్పలేదు. ఒకవైపు 'విశాఖ ఉక్కు నా ఆత్మ' అని చెబుతారు, మరోవైపు కేంద్రం అమ్మకానికి పెట్టినా ఒక్క అడుగు ముందుకు వేయలేని చేతగాని నేతలే వారన్నారు. మొదటి రోజు నుంచి మాది ఒకే వైఖరి.. ప్రైవేటీకరణకు గట్టి వ్యతిరేకత. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా అదే స్థానం. అసెంబ్లీలో తీర్మానం చేసి నిరూపించాం. జగన్ వల్లే ప్రైవేటీకరణ ఆగిందని కేంద్ర మంత్రే బహిరంగంగా చెప్పారు. ఇవన్నీ చూసిన తర్వాత కూడా చంద్రబాబు, పవన్‌కి నోరు తెరవడానికి సిగ్గు లేదా?" అని మండిపడ్డారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం తలమునకలై ఉంది. కానీ కూటమి నేతలకు మాత్రం ఫోటోలు, పబ్లిసిటీ తప్ప ఇంకేదీ కనబడటం లేదు అని ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు.

## ఉచిత బస్సు ప్రయాణం సరే !

● గ్రామీణ ప్రాంతాల్లో ఆర్టీసీ ఎక్కడ ?
● గ్రామీణ ప్రాంతాల్లో జాడలేని ఆర్టీసీ బస్ సర్వీసులు
● పేద ప్రజలకు అందని ఉచిత బస్సు ప్రయాణం
● అన్ని ఉన్న మహిళా ఉద్యోగినులు లబ్ది



**కొత్తూరు, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో మహిళలకు రాష్ట్రం లో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తామని ఇచ్చిన హామీ ఆగస్టు 15 నుండి రాష్ట్వవ్యాప్తంగా అమలు చేసింది. ఇంతవరకు సంతోషం. మహిళలు, బాలికలు , ట్రాన్స్ జండర్స్ అర్హులని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులలో పేర్కొంది. ఐతే ఉచిత ప్రయాణానికి ఇందులో ఎటువంటి నిభందనలు పేర్కొనలేదు.గత నాలుగు సంవత్సరాల క్రిందట గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ నడిపిన బస్ సర్వీసులు అర్ధరంగా రద్దు చేసింది. అప్పటి నుండి నేటివరకు గ్రామీణ ప్రాంతాలకు బస్ సర్వీసులు ఆర్టీసీ నడిపిన దాఖలాలు లేవు.ఆ తర్వాత వచ్చిన కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు బస్ సర్వీసులు వేయలేదు. ఉదాహరణ కు కొత్తూరు సెక్టార్‌లో ఆదివాసీ గిరిజనులకు బస్ సౌకర్యం కోసం పూతికవలస -హద్దుబంగిల మధ్య రెండు బస్ సర్వీసులు నడిపారు. అదేవిధంగా గొట్టిపల్లి పాలకొండ, కడుము శ్రీకాకుళం, ఆర్ కె పురం నుండి పాలకొండ, శ్రీకాకుళం లకు గ్రామీణ సర్వీసులు నడిచేవి. ఈ సర్వీసులు రద్దు చేయడం తో గ్రామీణ ప్రజానీకం మండల, జిల్లా కేంద్రాలకు వెళ్లాలంటే ఆటోలే గత్యంతరం. ఆటో ఎక్కి దిగితే నలపై రూపాయలు చెల్లించాల్సిందే. గ్రామీణ ప్రాంతాలకు బస్ సర్వీసులే లేకపోతే ఉచిత ప్రయాణం ఎలా చేస్తామని గ్రామీణ ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు.గ్రామీణ బస్ సర్వీసులు నడిపితే తమ అవసరాల కోసం మండల కేంద్రానికి ఉచిత ప్రయాణానికి వీలు కలుగుతుందని గ్రామీణ మహిళలు వాపోతున్నారు. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులలో మహిళలు,బాలికలు, ట్రాన్స్ జండర్స్ అని స్పష్టం పేర్కొనడం తో ప్రభుత్వ, మరియు ప్రైవేట్ సంస్థల లో ఉద్యోగం చేస్తున్న మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పతరువుగా మారిందన్న విమర్శలు బాహటంగా విన్పిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల మహిళలు కంటె, ఉద్యోగం చేస్తున్న ప్రతీ మహిళకు సంవత్సరానికి సుమారు యాభై వేల నుండి లక్ష రూపాయలు వరకు లబ్ది చేకూరుతుందన్న విమర్శలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల మహిళలకు ఈ పథకం వర్తించే విధంగా ప్రజాప్రతినిధులు, అధికార్లు దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## జగనన్న కాలనీలో జరిగిన అవకతవకలపై ధర్యాప్తు జరిపించండి

ప్రజా ధర్బార్‌లో మంత్రి అచ్చెన్నాయుడుకు వినతి పత్రం అందజేత



**కోటబొమ్మాళి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** మండలంలో గల శ్రీ జగన్నాథ పురం గ్రామ కొండపై జగనన్న కాలనీ పేరుతో గత ప్రభుత్వం అన్హ్వరులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేశారని వాటిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించి నిజమైన అర్హులకు ఇల్లు పట్టాలు మంజూరు చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు శనివారం నిమ్మాడ మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో అదే గ్రామానికి చెందిన సాసుమహంతి ఆనందరావు పిర్యాదు చేశారు. వెంటనే మంత్రి స్పందించి టెక్కలి ఆర్‌డీవోకు పోన్‌చేసి వీటిపైవిచారణ జరపాలని ఆదేశించారు. అలాగే జిల్లా నలుమూలలనుంచి పలు సమస్యలు పై వచ్చిన వారు ప్రజాధర్బార్‌లో తమ సమస్యలు వివరించారు. అంతకు మందు నిమ్మాడ గ్రామంలో వినాయక మండలం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మంత్రి పాల్గొని కొద్దిసమయం వడ్డించి పంతి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అద్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, దేశం నేతలు బోయిన రమేష్, వెలమల కామేశ్వరావు, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## కుటీర పరిశ్రమల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చేయూత

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**సారవకోట, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం బుడితి గ్రామం గురు శిష్య హస్త శిల్ప శిక్షణా కార్యక్రమం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శనివారం ప్రారంభించారు బుడితి గ్రామంలో ఉన్న కంచు ఇత్తడి తో తయారు చేసిన వస్తువుల గురించి కళాకారుల గురించి వివరించారు ఈ కళాకారులు ఎక్కడ వస్తువులు దేశవ్యాప్తంగా ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెంది మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారన్నారు ఇక్కడ 30 మంది వరకు కొత్తగా శిల్పకారులు ప్రయోజన దారులకు రెండు నెలలు పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు ఈ శిక్షణ రాష్ట్ర అవార్డు గ్రహీత అడ్డాల రామకృష్ణ పర్యవేక్షణలో జరుగుతుంది లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్స్ ఎంపోరియం విశాఖపట్నం వారి ఆధ్వర్యంలో శిక్షణలో ఇస్తూ మరిన్ని కొత్త శిల్పకారులు ఈ కలను నేర్చుకొని ఆధునిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ఈ కళ నిలిచి ఉండేలా గుర్తు ఉండేలా చేయడం కళాకారుల యొక్క కనీస బాధ్యతగా తీసుకోవాలన్నారు శిక్షణ కాలంలో స్టైఫండ్ కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు ఈ కళాకారుల కోసం భారత ప్రభుత్వం జాలు శాఖ అనుమతి మంజూరు చేసిందన్నారు ఈ కార్యక్రమానికి లేపాక్షి హ్యాండీక్రాఫ్ట్స్ ఎంపోరియం మేనేజర్ ఏ కార్తిక్ విశాఖపట్నం సిబ్బంది పాల్గొన్నారు అనంతరం బుడితి గ్రామంలో నూతనంగా సుమారు రెండు కోట్ల రూపాయలతో నిర్మింపబడిన ప్రభుత్వ బాలికల వసతి గృహం కేజీబీవీ టైప్ 4 భవనాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి చేతుల మీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ కూర్మినాయుడు రాష్ట్ర టిడిపి బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ సీనియర్ నాయకులు పొన్నాన సీతారాం నాయుడుసర్పంచ్ పొన్నాన శంకర్రావు ఎంపీటీసీ మెండమురళీకృష్ణ సారవకోట పిఏసిఎస్ అధ్యక్షులు సురవరపు తిరుపతిరావు టిడిపి పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ టిడిపి నాయకులు గొల్లంగి మోహన్ రావు కొల్లం అప్పారావు నిక్కుజనార్ధన రావు పోరా ధనుంజయ నాయుడు జనసేన నాయకులు తంగి చలపతిరావు మండల విద్యాశాఖ అధికారి ఎంవి రమణ ఇంజ నీర్ డిడబ్ల్యు ఐ డి సి రాజేంద్ర రెడ్డి హెచ్‌ఎం గూట్ల రాము వసతి గృహం హెచ్ డబ్ల్యు ఓ పీ లత కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## బ్రెయిన్ స్ట్రోక్‌తో పలాస ఎమ్మెల్యే గన్ మేన్ శంకరరావు మృతి



**పలాస, ఆగష్టు 30, మేజర్‌న్యూస్:** పలాస ఎమ్మెల్యే గౌతు శిరిష గన్ మెన్ తలగాపు శంకరరావు (38) శుక్రవారం రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ తో మృతి చెందారు.శనివారం అధికార లాంఛనాలు, అశృనయనయనాల మధ్య అతని స్వగ్రామం పలాస మండలం విరబద్ర పురం లో కాశీబుగ్గ డిఎస్పి పి.వెంకట అప్పారావు ఆధ్వర్యంలో జరిపారు.అంత్యక్రియల్లో ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వద్ద బాబురావు,టిడిపి నాయకులు పీరికట్ల విఠల్ రావు,బూర్లె కృష్ణంరాజు, విజయ్, హర్ష ,శాసుమాన చంద్రమౌళి,కార్యకర్తలు, కార్యాలయ సిబ్బంది,పోలీసులు పాల్గొన్నారు.కాగా ఎమ్మెల్యే గౌతు శిరిష శంకరరావు ను కాపాడేందుకు అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ శంకర్ ని కాపాడలేకపోయాం అని దిగ్భ్రాంతి చెందారు.అయన కుటుంబానికి ఫోన్ లో మాట్లాడుతూ ప్రగాఢ సానుభూతి తెలిపారు.శంకరరావు కు భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు.రైతు కుటుంబంలో పుట్టిన శంకరరావు ఏకైక సంతానం.

### పోలీస్ అసోసియేషన్ ఆర్థిక సహాయం

శ్రీకాకుళం జిల్లా ఆర్మ్డ్ రిజర్వ్ విభాగంలో ఉంటూ పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కు గన్ మాన్ గా పనిచేస్తున్న తలగాపు శంకరరావు కుటుంబానికి కాశీబుగ్గ డి.ఎస్.పి పి వెంకట అప్పారావు ఆధ్వర్యంలో పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ కృష్ణారావు ట్రెజరర్ కె.ఆర్ భుజంగరావు మృతిని భార్య తలగాపు శిరీషకు లక్ష రూపాయల చెక్కును ఆర్థిక సహాయంగా అసోసియేషన్ తరఫున అందజేశారు.



# బేర్‌మన్న బార్లు

- నామమాత్రంగానే లాటరీ ప్రక్రియ
- జిల్లాలో 131 బార్లకు గాను 67 బార్లకే దరఖాస్తులు రాక
- ఒక్కో బార్‌కు ఒక్కరే పోటీ
- ఓపెన్‌లో 57, గీత కులాలకు 10 బార్లు కేటాయింపు

మేజర్ న్యూస్, సిటీ బ్యూరో

బార్ల లాటరీ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. వీఎంఆర్‌డీఏ ఛిల్డ్రన్స్ ఎరీనాలో శనివారం ఉదయం జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ చేతుల మీదుగా లాటరీ తీసి బార్లను కేటాయించారు. జీవీఎంసీ పరిధిలో ఓపెన్ కేటగిరీకి 121, కల్లు గీత కులాలకు 10 బార్లు మొత్తంగా 131 బార్లకు దరఖాస్తులు ఆహ్వానించారు. ముందు ఈ నెల 26వ తేదీ వరకు గడువు ఇవ్వగా కేవలం 44 బార్లకే దరఖాస్తులు వచ్చాయి. దీంతో ఈ నెల 29 వరకు గడువును పొడిగించారు. దీంతో ఆ సంఖ్య 57కు పెరిగింది. మొత్తంగా 263 దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో బార్‌కు కనీసం నాలుగు దరఖాస్తులు వస్తేనే లాటరీ తీసేందుకు అవకాశం ఉంటుందని ప్రభుత్వం మెలిక పెట్టింది. దీంతో ఒక్కో బార్‌కు ఒక్కొక్కరు నాలుగు దరఖాస్తులు చొప్పున సమర్పించారు. దీని ప్రకారం ఒక్కొక్కరు నాలుగు దరఖాస్తులకు అప్లికేషన్ ఫీజుతో కలిపి రూ.20.40 లక్షలు చెల్లించారు. ఫలితంగా లాటరీ ప్రక్రియ నామమాత్రంగా మారిపోయింది. నిబంధనల ప్రకారం లాటరీ తీసినప్పటికీ.. ఒక్కో బార్‌కు ఒక్కరే ఉండడంతో పోటీ లేకుండా పోయింది. వారికే ఆ బార్ దక్కింది. అలాగే కల్లు గీత కులాలకు కేటాయించిన 10 బార్లకు దరఖాస్తులు రాగా వాటికి కూడా లాటరీ తీసి కేటాయించారు.

**ప్రభుత్వ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు**

నూతన బార్ పాలసీకి అనుగుణంగా లాటరీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించామని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ మీడియాకు చెప్పారు. జీవీఎంసీ పరిధిలో రిజర్వ్‌లో పది, ఓపెన్ కేటగిరీలో 121 కలిపి మొత్తం 131 బార్లు ఉండగా ఆశావహుల నుంచి 263 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వీటిలో గీత కులాలకు పది, ఓపెన్ కేటగిరీలో 57 కలిసి మొత్తం 67 బార్లకు లాటరీ ప్రక్రియ ముగిసిందన్నారు. సంబంధిత నివేదికలను ప్రభుత్వానికి సమర్పిస్తామని, దరఖాస్తులు రాక మిగిలిపోయిన బార్ల విషయంలో ప్రభుత్వ ఆదేశాలకు మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ రామచంద్రమూర్తి, సూపరింటెండెంట్ ఆర్ ప్రసాద్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాజశేఖర్, సీఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# హాప్ ఆన్ - హాప్ ఆఫ్ బ్యాడ్జిను ముఖ్యమంత్రికి అతికించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం ఆగస్టు 30 మేజర్ న్యూస్ : గురువారం విశాఖనగరం ఆర్కే బీచ్ లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాప్ ఆన్ - హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ ఎలక్ట్రికల్ బస్సులు ప్రారంభించిన కార్యక్రమంలో హాప్ ఆన్ - హాప్ ఆఫ్ బ్యాడ్జిను రాష్ట్ర ముఖ్యమంత్రి జీవీఎంసీ కమిషనర్ కేతన్ అతికిం చారు. బస్సులు ప్రారంభోత్సవం అనంతరం కమిషనర్ బస్సులో పయణించారని తెలియజేయడ మైనది.

# ప్రశాంత్‌కు పవన్ కల్యాణ్ అభినందన



విశాఖపట్నం, ఆగస్టు 30 మేజర్ న్యూస్ : దుబాయ్, అబుదాబిలలో సెప్టెంబర్ 9 నుంచి ప్రారం భమయ్యే ఆసియా కప్ 20 - 20 క్రికెట్ పోటీలకు టీమిండియా మేనేజర్‌గా నియమితులైన పి.వి.ఆర్. ప్రశాంత్ ను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందించారు. భీమవరం ఎమ్మెల్యే (జనసేన), పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కుమారుడైన ప్రశాంత్ విశాఖ పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ ను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. తెలుగు వ్యక్తికి ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం పట్ల పవన్ కల్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్ లో ప్రశాంత్ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) ఉపాధ్యక్షుడిగా పని చేసిన ప్రశాంత్ భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అల్లుడు. గతంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి క్రికెట్ కు ప్రాతినిధ్యం వహించారు.

# జీవీఎంసీలో 18 మంది ఉద్యోగుల పదవీ విరమణ

**జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి**

విశాఖపట్నం, ఆగస్టు 30 మేజర్ న్యూస్ : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థలో ఎంతో బాధ్యతగా సుదీర్ఘకాలం ఉద్యోగ విధులు నిర్వహించి నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ప్రతి ఒక్కరి శేష జీవితం ఆనంద దాయకంగా ఉండాలని కోరుకున్నట్లు జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి పేర్కొన్నారు. శనివారం ఆయన మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో వివిధ హోదాలలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులను జీవీఎంసీ డిపిఒ ఎల్.సురేష్ తో కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ కాలంలో తన కుటుంబము కంటే అధిక కాలాన్ని సంస్థ కొరకు పని చేశారని పేర్కొన్నారు. నేడు ఉద్యోగ విరమణ పొందుతున్న ఒక పర్యవేక్షక ఇంజనీరు 0 8, పర్మినెంట్ ఉద్యోగుల తో పాటు 09 మంది పొరుగు సేవల సిబ్బంది తో కలిపి మొత్తం 18 మంది ఉద్యోగ విరమణ పొందారని, వారిలో పర్యవేక్షక ఇంజనీరు కె.వి.ఎన్.రవి, సీనియర్ అసిస్టెంట్ వై.మూర్తి, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ వెంకటేశ్వర్లు, ఆఫీస్ సబార్డినేట్ విద్యాధర బెహరా, మజ్దూర్లు, పి.హెచ్ వర్కర్లు,7 గురు పొరుగు సేవల పీ.హెచ్ వర్కర్లు, బాల్యం టీచర్ వి.రాజేశ్వరి, వాచ్మెన్ ఏ అప్పారావు వాచ్మెన్ ఏ. అప్పారావు లు ఉద్యోగ విరమణ నేడు పొందారన్నారు. వారందరి శేష జీవితాలు ఆనందదాయకంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనర్ చేతుల మీదగా పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు సంబంధించిన ప్రావిడెంట్ ఫండ్ సుమారు రూ.49,12,242/- రూపాయలను అందించి పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జివిఎంసి జెమ్స్ యూనియన్ నాయకులు, జివిఎంసి ఉద్యోగులతో పాటు మాజీ ఉద్యోగులు, పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకుని నవరాత్రుల్లో మహా అన్నదానం

**కార్పొరేటర్ కెల్లా సునీత సత్యనారాయణ**



ఆరిలోవ, ఆగస్టు 30, మేజర్ న్యూస్: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా జీవీఎంసీ 13వ వార్డులో గల పాండురంగపురం,వెర్నిదుర్గ నగర్ లో స్థానిక సంఘ సభ్యులు ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ పాల్గొని వారి చేతుల మీదుగా అన్నదాన ప్రసాదాన్ని వడ్డించారు. శివారు గ్రామాల్లో నుంచి భక్తులు పాల్గొని అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమం లో టిడిపి పార్టీ నాయకులు పి ఐ బాలరాజు, వడిసెల శ్రీను, మాధవ్ సాహు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత



ఆనందపురం ఆగస్టు 30 మేజర్ న్యూస్ : ఆనందపురం మండలం పాలవలస పంచాయతీ గుడిలోవ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కోరాడ అప్పలరాజు కుమారుడు ఆనంద్ కి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 51200 రూపాయలు చెక్కు ద్వారా భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే మాజీ మంత్రివర్యులు చేతుల మీద అందజేయడం జరిగింది పందలపాక గ్రామానికి చెందిన కొలగాని ఆదమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నరు ఈమెకు 120.000 తర్లవాడ గ్రామానికి చెందిన ముగడ లక్ష్మికి 29000 రూపాయలు చెక్కు ద్వారా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేతుల మీదుగా అందించారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి ప్రెసిడెంట్ అప్పారావు సర్పంచ్. బి ఆర్ బి నాయుడు మద్ది శేఖర్ కోరాడ రమేష్ పాలవలస నారాయణరావు. ఆనంద్. మజ్జి రవి.తదితరులు పాల్గొన్నారు

# ఎంపీపీ చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

పద్మనాభం,ఆగస్టు 30,మేజర్ న్యూస్ : పద్మనాభం మండలం మద్ది పంచాయతీ పరిధిలో శనివారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక ఎంపీపీ కంటుబోతు రాంబాబు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మన భవిష్యత్తు అంతా టెక్నాలజీ డిజిటలైజేషన్, ఏఐతో ముడిపడి ఉండటం వల్ల భవిష్యత్తుకు అనుగుణంగా ఈ స్మార్ట్ రేషన్ కార్డులు తయారు చేయడమైందని ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుడు ఈ స్మార్ట్ రేషన్ కార్డులను తప్పనిసరిగా తీసుకోవాలని తెలియజేశారు. రేషన్ డిపోల వారీగా ఈ స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ కార్డు లబ్ధిదారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పర్యాటకం.. అభివృద్ధి పథం



- రూ.13.5 కోట్లతో ఆధునికీకరించిన హరిత హెూటల్ (యాత్రినివాస్) ను ప్రారంభించిన మంత్రి దుర్గేష్
- ఆర్కే బీచ్ దగ్గర టూరిజం సీఆర్వో కౌంటర్ ను ప్రారంభించిన మంత్రి దుర్గేష్
- రాష్ట్రవ్యాప్తంగా దాదాపు రూ.12,000 కోట్ల పర్యాటక పెట్టుబడులతో పర్యాటకాభివృద్ధికి శ్రీకారం..
- పలు పర్యాటక ప్రాంతాలను కలుపుతూ రాష్ట్రంలో టూరిజం హబ్‌లు, సర్క్యూట్‌లు ఏర్పాటుకు నాంది

**విశాఖపట్నం, ఆగస్టు 30, రీజనల్ బ్యూరో:** ఏడాది కాలంలో పర్యాటక రంగంలో దాదాపు 12,000 కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చామని, తద్వారా రాష్ట్రవ్యాప్తంగా అనేక కట్టడాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శనివారం విశాఖపట్నం ఎంవీపీ కాలనీలోని అప్పుఘర్ వద్ద ఆధునికీకరణ పనులు పూర్తి చేసుకొని పర్యాటకుల సౌకర్యార్థం సిద్ధమైన హరిత హెూటల్(యాత్రినివాస్) ను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. యాత్రి నివాస్ లో జరిగిన పనులను, ఏసీ సూట్, ఏసీ డీలక్స్, ఏసీ ఎగ్జిక్యూటివ్ రూమ్‌లు, మీటింగ్ హాల్ ను, బార్ అండ్ రెస్టారెంట్ ను పరిశీలించారు. పర్యాటక శాఖ అధికారులు, సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి దుర్గేష్ మాట్లాడారు. అంతకుముందు ఆర్కే బీచ్ దగ్గర టూరిజం సీఆర్ వో కౌంటర్ ను మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. తద్వారా పర్యాటకులు ఆర్కే బీచ్ నుండి తొట్లకొండ వరకు ప్రయాణించే హాప్ ఆన్ హాప్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సుల టికెట్లు బుకింగ్ చేసుకోవచ్చన్నారు. అనంతరం సెప్టెంబర్ 5-7 వరకు జరగనున్న వైజాగ్ ఫుడ్ ఫెస్టివల్ - 2025 బ్రోచర్ ను మంత్రి దుర్గేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఏపీటీడీసీ పరిధిలోని హెూటళ్లు, రిసార్ట్స్ లలో సరైన వసతి సౌకర్యాలు ఉండేలా మరింత ఆధునికీకరించి ప్రజలకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అంతేగాక కొన్ని పర్యాటక ప్రాంతాలను కలుపుతూ టూరిజం హబ్, టూరిజం సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో పబ్లిక్ ప్రైవేట్ పార్ట నర్ షిప్ విధానంలో పర్యాటకాభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పటికే చాలా మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు ముందుకు వస్తున్నారని ఈ క్రమంలో అనేక సంస్థలకు ఆహ్వానం పలికామన్నారు. తద్వారా పర్యాటకులు రెండు మూడు రోజులు పర్యాటక ప్రాంతాల్లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**సకల సౌకర్యాలతో యాత్రినివాస్ సిద్ధం**

పర్యాటకుల తాకిడి పెరుగుతున్న నేపథ్యంలో వారి సౌకర్యార్థం అత్యాధునిక సౌకర్యాలతో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ(ఏపీటీడీసీ) ఆధ్వర్యంలో విశాఖ నగర సమీపాన విశాలమైన ప్రాంతంలో 41 రూమ్స్ తో పాటు బార్ అండ్ రెస్టారెంట్, మీటింగ్ హాల్ తో ఉన్న హరిత హెూటల్ (యాత్రి నివాస్) ను రూ.13.5 కోట్లతో ఆధునికీకరించామన్నారు. యాత్రినివాస్ ను హరిత రిసార్ట్స్ గా ఆధునికీకరించడం ద్వారా పర్యాటకులను మరింత ఆకర్షించవచ్చని భావిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఆధునికీకరించిన యాత్రినివాస్ ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు మంత్రి కందుల దుర్గేష్. బీచ్ రోడ్డులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా వీటిని నిర్మించామన్నారు. ఇవి ప్రజలకు ఉపయుక్తంగా ఉంటుందని భావిస్తున్నామన్నారు. యాత్రి నివాస్ పై గత ప్రభుత్వం దృష్టి పెట్టలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఆధునికీకరించిందన్నారు. తద్వారా యాత్రికులను ఆకట్టుకుంటున్నామన్నారు. 5 స్టార్ హెూటల్ మాదిరి కట్టే పరిస్థితిలో ప్రభుత్వం దగ్గర డబ్బు లేనందున పీపీపీ విధానంలో ఇన్వెస్టర్లను ఆహ్వానించామన్నారు. ల్యాండ్ పార్సల్ ఇస్తే భారీ హెూటల్లు నిర్మిస్తామని పలువురు ముందుకొస్తున్నారన్నారు.

**వేగవంతంగా సాగుతున్న టైడా, జంగిల్ బెల్స్ ఆధునికీకరణ పనులు**

టైడా, జంగిల్ బెల్స్ ను ప్రత్యక్షంగా సందర్శించిన అనంతరం గత ప్రభుత్వం సరైన దృష్టి పెట్టని కారణంగా అక్కడ చెక్కతో చేసిన నిర్మాణాలు పడిపోతుండటం గమనించామన్నారు. గడిచిన ఐదేళ్లలో ఆ ప్రాంతం నాశనమైందన్నారు. ప్రస్తుతం టైడా జంగిల్స్ బెల్స్ ను అటవీ, పర్యాటక శాఖలు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయన్నారు. టైడాలో అటవీ శాఖ తమకు కూడా రెవెన్యూలో భాగం ఉండాలన్న ప్రతిపాదనతో ఆధునికీకరణ అంశం ఆలస్యమైందన్నారు.

ఈ క్రమంలో సీఎం చంద్రబాబునాయుడు అటవీ, పర్యాటక, దేవాదాయ, జలవనరుల శాఖలతో కూడిన సబ్ కమిటీని ఏర్పాటు చేశారన్నారు. ఈ నేపథ్యంలో ఆయా శాఖలతో వచ్చే సమస్యలను సత్వరమే పరిష్కరించుకొని ముందుకు వెళ్తున్నామన్నారు. ఇప్పటికే టైడా విషయమై అటవీ శాఖ మంత్రిగా ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో చర్చించామని, తమకు రెవెన్యూ అవసరం లేదని పర్యాటక శాఖను అభివృద్ధి చేయమని సూచించారని స్పష్టం చేశారు. ఈ క్రమంలో టైడా ఆధునికీకరణ పనులు వేగవంతం చేశామన్నారు.గతంలో ఈ తరహా సమన్వయం లేకపోవడం వల్ల 23 కాటేజీలు కాస్త 10కి పడిపోయాయన్నారు. నిర్మాణాల ప్రక్రియకు కొంత సమయం పడుతుండటంతో ఈలోపు మిగతా సమస్యలు పరిష్కరించుకున్నామన్నారు.ప్రజల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని సాంకేతిక అంశాలతో పాటు పర్యాటకుల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. మీడియా ప్రతినిధుల ప్రశ్నకు సమాధానంగా పర్యాటక పునరుద్ధరణ ప్రాజెక్టులకై కోస్టల్ రెగ్యులేషన్ జోన్ (సీఆర్ జెడ్) అనుమతులకు ప్రయత్నం చేస్తున్నామన్నారు. త్వరలోనే కేంద్ర ప్రభుత్వంతో ఈ అంశంపై మాట్లాడుతామన్నారు.కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్, నగర మేయర్ పీలా శ్రీనివాస్ రావు, కార్పొరేటర్లు, టూరిజం శాఖ సీఈ వెంకటరమణ, ఎస్ ఈ ఈశ్వరయ్య, రీజినల్ డైరెక్టర్ జీవీబీ జగదీష్, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయమాధవి, పర్యాటక శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఆర్ఐటిలో ఘనంగా పట్టభద్రుల వేడుక



ఆనందపురం, ఆగస్టు 30 మేజర్ న్యూస్ : ఆనందపురం మండలం శొంఠ్యం నడింపల్లిసత్యనారాయణ రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ( ఎన్ఎస్ఆర్ఐటి) లో పట్టభద్రుల వేడుక 2025 ఆగస్టు 30న అధ్యక్షుడు శ్రీ నడింపల్లి సత్యనారాయణ రాజు సాన్నిధ్యంలో ఘనంగా జరిగింది.ఈ వేడుకకు ప్రముఖ అతిథులు హాజరయ్యారు. జెఎన్‌టీయూ-జివి, విజయనగరం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి. జయ సుమ, ముఖ్య అతిథిగా విద్యా విధానాలు, పరిశ్రమ-విద్యాసంస్థల అనుసంధానం, నూతన సాంకేతికతలలో స్కిల్స్ పెంపు అవసరాన్ని వివరించారు. విద్యార్థుల విజయానికి కమ్యూనికేషన్, కలాబరేషన్, క్రియేటివిటీ మరియు క్రిటికల్ థింకింగ్ (4 సి ఎస్ ) ఎంతో కీలకమని తెలిపారు. అదేవిధంగా క్వాంటం కంప్యూటింగ్ పై ప్రభుత్వ కార్యక్రమాలు, అమరావతి క్వాంటం ల్యాబ్ ఎక్స్‌పో మరియు భవిష్యత్తు అవకాశాలను వివరించారు.గౌరవ అతిథి, హెచ్‌సీఎల్ గువి పీపుల్ స్ట్రాటజీ హెచ్ఆర్ హెడ్ కంచన్ ఖేడ్కర్, ఈ రోజుల్లో ఉద్యోగాల కోసం ఎదుర్కోవాల్సిన సవాళ్లను వివరిస్తూ, విద్యార్థులను సమయపాలన, క్రమశిక్షణతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. స్వామి వివేకానంద గారి స్ఫూర్తిని తీసుకొని లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు.మరో గౌరవ అతిథి, జామియా మిల్లియా ఇస్లామియా, న్యూ ఢిల్లీలోని సిఎస్ఇ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ మహమ్మద్ అంజాద్ , కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ తాజా ధోరణులు, ఐటీ రంగంలో ఉన్న ఉద్యోగావకా శాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.అర్హత కలిగిన విద్యార్థులకు పట్టభద్రుల సర్టిఫికెట్లు అతిథుల సాన్నిధ్యంలో ప్రదానం చేయబడ్డాయి. వారి ప్రేరణాత్మక ప్రసంగాలు విద్యార్థులను భవిష్యత్ ప్రయాణంలో ధైర్యంగా ముందుకు నడిపించాయి.ఈ కార్యక్రమానికి డాక్టర్ ఎన్. ప్రసాద రాజు , కార్యదర్శి, శ్రీ ఎన్. కనక రాజు , ఖజానాదారు, డాక్టర్ ఎస్. శంభు ప్రసాద్ , ప్రిన్సిపాల్, డాక్టర్ పి. ఎస్. రాజు , చీఫ్ మేనేజ్‌మెంట్ ఆఫీసర్, అన్ని అకాడెమిక్ హెడ్స్ హాజరై విద్యార్థులకు ఆశీస్సులు అందించారు.ఎన్ఎస్ఆర్ఐటీ లో జరిగిన పట్టభద్రుల వేడుక 2025 విద్యార్థులకు మధురస్మృతులను మిగిల్చి, వారి భవిష్యత్ ప్రయాణానికి ఒక కొత్త ఆరంభాన్ని సూచించింది.

## బాక్సింగ్‌లో బంగారు పతకం సాధించిన దీపికను అభినందించిన రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా



గాజువాక, ఆగస్టు 30 మేజర్ న్యూస్ : తిరుపతిలో జరిగిన రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీలు అమరావతి ఛాంపియన్ 2025 లో బంగారు పతకం సాధించిన 87వ వార్డు ప్రాంతానికి చెందిన కణితి కనక దీపికను రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డు కార్పొరేటర్ బొండా జగన్నాథం ఆధ్వర్యంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు,గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండ్రి వెంకట రామారావు, తల్లి భవాని,కణితి ఈశ్వరరావు, గణేష్,ఆనంద్, శంకరరావు,అప్పారావు, సూరిబాబు, కొండమ్మ,రావణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫౌండేషన్ లిటరసీ, న్యూమరసీ చాలా ముఖ్యం

**డైట్ ప్రిన్సిపల్ ఎల్. సుధాకర్**

తగరపువలస ఆగస్టు 30మేజర్ న్యూస్ : ఈరోజు చిట్టివలస బాలుర ఉన్నత పాఠశాల నందు జరిగిన పాఠశాల సముదాయ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన భీమునిపట్నం డైట్ ప్రిన్సిపల్ ఎల్. సుధాకర్ మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధిని తీసుకురావాలంటే ప్రతి ఉపాధ్యాయుడు ఫౌండేషన్ లిటరసీ మరియు న్యూమరసీ పై శిక్షణ పొందాలని తద్వారా పిల్లలకు చదవడం, రాయడం మరియు గణితంలో ప్రాథమిక నైపుణ్యాల అభివృద్ధి లో మరింతగా మెరుగులు దిద్దవచ్చని తెలియజేశారు. ఇది పిల్లల భవిష్యత్ విద్యా విజయానికి మరియు మొత్తం జీవిత ఫలితాలకు కీలకమైన మైలురాయి గా ఉపాధ్యాయులకు తెలియజేశారు. తర్వాత ఒక్కొక్క ఉపాధ్యాయుడు తో సంభాషించి ప్రస్తుత విద్యా విధానంలో పరీక్షల సంస్కరణ పై చర్చించారు. మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా ప్రతి ఉపాధ్యాయుడు డిజిటల్ తరగతి బోధనకు అలవాటు పడాలని విద్యార్థులకు చక్కని భోధనా నైపుణ్యాన్ని అందించాలని తెలిపారు. విద్యార్థులలో ఆశించిన అభ్యసన ఫలితాలు తీసుకురావాలని ఉపాధ్యాయులను కోరారు. పాఠశాల సముదాయం ఎలా జరుగుతుందో పరిశీలించి పదవ తరగతి పాఠ్యాంశ బ్లూ ప్రింట్ పై ఉపాధ్యాయులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయుడు డి. ఆదినారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవీఎంసీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై.స్వామి, దాకమర్రి ప్రధానోపాధ్యాయురాలు వి.వి. హిమబిందు, చిట్టివలస బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు టి.శివ జ్యోతి సిఆర్పి టి. త్రినాథ్ వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు స్కూల్ అసిస్టెంట్లు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ

గాజువాక,ఆగస్టు 30 మేజర్ న్యూస్ : గరుడాద్రి కొండపై వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతి శనివారం నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ సంతోషి కుమారి నేతృత్వంలో ఆలయ సేవకులు వారి ఆర్థిక సహాయంతో అన్న ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శ్రీనివాస ఆచార్యులు స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి అభిషేకములు నిర్వహించారు. పులి జ్యోతి వారి బృందం విష్ణు సహస్రనామాలు పారాయణం జరిపించారు.ఇటీవల కురిసిన వర్షాలకు ఆలయ రిటైనింగ్ వాల్, వంటశాల, స్వామి వారి దేవ ధూప నైవేద్యాలశాల, భోజనశాలకూలిపోవడం జరిగినది. పునర్నిర్మాణము కొరకు విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించవలసిందిగా కోరడమైనది .ఈకార్యక్రమంలో పైడితల్లి, భవాని కాంతమ్మ, రమ , కల, కుమారి, పద్మ,సావిత్రమ్మ, లక్ష్మమ్మ,చాముండేశ్వరి, అనిత, సంతోష్ ఆలయ కమిటీ సభ్యులు ఆలయ పోషకులు ఆలయానికి ఆర్థికంగా సహాయం చేసిన భక్తులందరూ పాల్గొన్నారు








## యాసిడ్ ట్యాంకర్ బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు..

**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 30 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండలం, పి.ఆమిటి జంక్షన్ సమీపంలో సింగారం పేట దగ్గర వైజాగ్ నుండి మునుగోడు ఏసిడ్‌తో వెళ్తున్న ట్యాంకర్ ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును తప్పించబోయి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో స్వల్పగాయాలతో డ్రైవర్ బయటపడ్డాడు. గాయపడిన యాసిడ్ ట్యాంకర్ డ్రైవర్ను భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స అందించారు. బోల్తా పడిన వాహనం ట్యాంకర్ నుండి యాసిడ్ లీక్ అవ్వడంతో భయాందోళన చెందుతున్న స్థానికులు.

## స్వమిత్వ ద్వారా ప్రజల ఆస్తులకు శాశ్వత హక్కులు

### రాయిందొరవలసలో సర్వేను పరిశీలించిన ఎంపీడీవో పైడితల్లి
### పంచాయతీ కార్యదర్శికి సూచనలు,సలహాలు అందజేత





**గరుగుబిల్లి, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజల ఆస్తులకు స్వమిత్వ ద్వారా శాశ్వత హక్కులు కల్పించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి అన్నారు మండల పరిధిలోని రాయిందొరవలస గ్రామ సచివాల యం పరిధిలో సుమిత్వ ద్వారా ప్రజల ఆస్తులను గుర్తించేందుకు జరుగుతున్న సర్వే కార్యక్రమమును శనివారం ఎంపీడీవో పైడితల్లి పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ఎప్పటి నుంచో ఇల్లు ఉన్నప్పటికీ అధిక శాతం మేరకు ఆ ఇల్లుకు సంబం ధించిన ఎటువంటి దస్తావేజులు లేవన్నారు. ఈమేరకు ప్రస్తుతం స్వమిత్వ ద్వారా గ్రామ సచి వాలయం అధికారులు ఇల్లును పరిశీలించిన అనంతరం ప్రభుత్వ మార్గ దర్శకాలకు అనుగుణంగా ఇంటి హక్కులకు సంబంధించిన దస్తావేజులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈనేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇంటి పన్నులు చెల్లించాలని పేర్కొన్నారు. ఈపరిశీలనలో మండల గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వంగపండు అఖిల్‌నాయుడు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్

## – "స్త్రీ శక్తి" విజయోత్సవ సభలో పాల్గొన్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి





**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 30 (మేజర్ న్యూస్) :** సూపర్ సిక్స్ పథకం సూపర్ హిట్ అని ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. శనివారం సూపర్ సిక్స్ సూపర్ హిట్, స్త్రీ శక్తి విజయోత్సవ సభలో ఎమ్మెల్యే జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా గుమ్మలక్ష్మీపురం నుండి కురుపాం నియోజకవర్గ కేంద్రం వరకు బస్సులో మహిళలతో కలిసి ప్రయాణం చేశారు. అనంతరం కురుపాం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఉన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుండి ధూళికేశ్వర ఆలయం సమీపంలో ఉన్న సభా ప్రాంగణం వరకు మహిళలతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. విజయోత్సవ సభలో ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ... సూపర్ సిక్స్ లో భాగంగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం దశలవారీగా చేసుకుంటూ వస్తుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహించామని, రాష్ట్రవ్యాప్తంగా 16 వేలు పైచిలుకు పోస్టులను తీశామని, ఉపాధ్యాయ అభ్యర్థులు ఆనందం తెలుపుతున్నారని, స్త్రీ శక్తి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, తల్లికి వందనం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థి తల్లికి ఏడాదికి 15 వేలు ఇస్తున్నామని, ప్రతి ఇంటికి ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నామని, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు ఏటా 20 వేలు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మహిళ ముఖంలో ఆనందం వెల్లివిరిస్తుందని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ పదవుల్లో ఉన్న మహిళలకు ఎమ్మెల్యే చిరు సన్మానం చేశారు. మహిళలందరూ కలిసి ఎమ్మెల్యే కు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఐదు మండలాల కూటమి నాయకులు, నాయకురాలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## మూడు ర్యాంకులతో మెరిసిన ముత్యం



**బలిజిపేట ఆగస్టు 30 మేజర్ న్యూస్ :** మండలం గొల్ల వీధికి చెందిన లొడగాన సంతోష్ కుమార్ ఇదివరకు వెలువడిన డీఎస్సీ ఫలితాల్లో మూడు ఉపాధ్యాయ ఉద్యోగాల్లో ఎంపిక జిల్లాకు మండలానికి మంచి పేరు తీసుకువచ్చి ముత్యముగా మారాడు, వరుసగా వివిధ విభాగాల్లో మూడు ర్యాంకులు సాధించాడు. అవనిగడ్డలో ఉపాధ్యాయ శిక్షణ పొంది ఉన్నత స్థాయిలో స్కూల్ అసిస్టెంట్ 43వ ర్యాంకు పిజిటిలో 17 వ ర్యాంకు టీజీటీలో 57వ ర్యాంకు సాధించారు. అయితే ఒక ఉద్యోగం సాధించడానికి ఎంతో కాంపిటేషన్ ఎన్నో శిక్షణ తరగతులు పొందవలసి ఉంది అయితే తన మేధాశక్తితో మూడు ఉద్యోగాలకు ఎంపికై తన సత్తా చాటి చెప్పి యువతకు ఆదర్శంగా సంతోష్ కుమార్ నిలిచాడు ఈయన్ని తోటి ఉపాధ్యాయులు తల్లిదండ్రులు గ్రామస్తులు అభినందించారు.

## కుటుంబ అభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర

### – కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఉమా జ్యోతి



**పాచిపెంట, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** కుటుంబం ఆర్థికంగా గాని సామాజికంగా గాని అభివృద్ధి చెందాలంటే మహిళలదే కీలక పాత్ర అని కృషి విజ్ఞాన కేంద్రం రస్తా కుంట భాయి గృహ విజ్ఞాన విభాగం శాస్త్రవేత్త ఉమా జ్యోతి అన్నారు. మండల కేంద్రంలో స్థానిక వ్యవసాయ కార్యాలయంలో గిరిజన మహిళలుకు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కొరకు పలు సూచనలు అందించారు. పది మంది గిరిజన మహిళలు వచ్చినట్లయితే వారికి చిరుధాన్యాలు వాటి ఉత్పత్తులు విలువల పెంపు అలాగే అటవీ ఉత్పత్తులకు విలువల జోడింపు వంటి పలు అంశాలపై ఉచితంగా శిక్షణ ఇస్తామని అన్నారు. గ్రామైక్య లేదా మండల సమక్షల ద్వారా కృషి విజ్ఞాన కేంద్రానికి దరఖాస్తులు పెట్టుకోవచ్చని తెలిపారు. చింతపండు బ్లాక్ ల తయారీ, తేనెటీగల పెంపకం, చిరు ధాన్యాలతో కురుకురే బిస్కెట్లు తయారీ వంటి వాటిపై కూడా పూర్తిస్థాయిలో శిక్షణ ఇస్తామని తెలిపారు. కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని మహిళలు ఆర్థికంగా ఎదగవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి తిరుపతిరావు, శతాభి సర్పంచ్ రామయ్య పాల్గొన్నారు.




## అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళ అరెస్ట్



గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 30 (మేజర్ న్యూస్) : కురుపాం, ప్రోహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో అక్రమంగా మద్యం అమ్మకాలను నిరోధించే కార్యక్రమంలో భాగంగా గుమ్మలక్ష్మీపురం మండలం, టిక్కబాయి గ్రామంలో శనివారం దాడులు చేసి ఒక మహిళను అదుపులోకి తీసుకొని ఆమె వద్దనుండి 8 మద్యం సీసాలు సీజ్ చేసి ఆమెపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ..గ్రామాలలో ఎవరైనా గాని అక్రమంగా ఒడిస్సా మద్యం లేదా డిపిఎల్ మద్యం అమ్మకాలు చేసినా, గ్రామాలలో గొలుసు దుకాణాల నిర్వహణకు వేలం పాటలు నిర్వహిస్తున్నా అటువంటి వారిపై కూడా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎక్కడైనా వాటిని నిర్వహిస్తున్నట్లయితే ఎక్సైజ్ డిపార్ట్మెంట్ కి సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు.

## విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలి



**గరుగుబిల్లి, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన అందించాలని పార్వతీపురం మన్యం జిల్లా సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త రెడ్డి తేజేశ్వరరావు వెల్లడించారు. మండల పరిధిలోని నాగూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాఠశాలల సముదాయం సమావేశమును శనివారం నిర్వహిం చారు. ఈసందర్భంగా నాగూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాల ల సముదాయం సమావేశమును పరిశీలించిన జిల్లా సమగ్ర శిక్ష అదనపు పదక సమన్వయకర్త తేజేశ్వరరావు ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలను అందజేశారు.

అనంతరం ఏపీసి తేజేశ్వరరావు మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందని పేర్కొన్నారు. సబ్జెక్టులు వారీగా సిలబస్ ను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈసమావేశంలో రావివలస జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వంగిపురపు శ్రీనివాసరావు,మఠ్రాపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాడంగి గ్రంథాలయానికి 3 కంప్యూటర్ టేబుల్స్ వితరణ



**బాడంగి, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** బాడంగి గ్రంథాలయానికి విలువైన విరాళం అందింది. విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థలో 2018-2023 కాలంలో కార్యదర్శిగా సేవలందించిన లలిత మేడమ్ జ్ఞాపకార్థం, ఆమె భర్త ఎస్.విజయకుమార్ రూ.6,000ల విలువైన మూడు కంప్యూటర్ టేబుళ్లను శనివారం బాడంగి గ్రంథాలయానికి విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి ఆర్.దుర్గాప్రసాద్, లలిత మేడమ్ విద్యా, గ్రంథాలయ సేవలను స్మరించుకుంటూ, విజయకుమార్ దాతృత్వాన్ని అభినందించారు.

## పిడుగు పాటుకు మహిళ మృతి

**లక్కవరపు కోట, ఆగష్టు30, మేజర్ న్యూస్ :** మండలం లోని గేదెల వాని పాలెం పంచాయతీ శివారు వేచలపు వానిపాలెం గ్రామంలో శనివారం ఉరుములు తో కురిసిన వర్షం సందర్భంగా గ్రామంకి దగ్గర లోని తమ పొలంలో పని చేసుకుంటున్న నెక్కల ఈశ్వరమ్మ (36)పై పిడుగు పడగా కొన ఊపిరి తో వున్నా ఆమె ని ఎస్ కోట ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ రాత్రి 7గంటలకు మృతి చెంది నట్లు ఎల్ కోట తహసీల్దార్ కార్యాలయం ఆర్ఐ సన్యాసి రావు తెలిపారు సంఘటన జరిగిన చోటకి వెళ్లి వివరాలు సేకరించమని ఈయన భర్త పేరు నెక్కల రాంబాబుగా ఆయన పేర్కొన్నారు.

## ఫ్రీబస్సు పథకం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లు

### – భారీ ఎత్తున తహసిల్దార్ కార్యాలయంవరకు ర్యాలి, దర్నా







**రామభద్రపురం, ఆగష్టు 30 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పించిన ఫ్రీబస్సు సౌకర్యం వలన ఆటో డ్రైవర్లకు కిరాయి లేక తీవ్రంగా నష్ట పోతున్నారని, ఆటో డ్రైవర్లను ప్రభత్వం ఆదుకోవాలని సీఐటీయు నాయకుడు బలసా శ్రీను డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి తహసీల్దార్ కార్యాలయంవరకు భారీ ఎత్తున ర్యాలి నిర్వహిం చారు. ఆటో డ్రైవర్లు కరోనా వలన ఆర్థికంగా దెబ్బతిని దినదినగండంగా జీవనం సాగిస్తున్నారని, మళ్లీ కూటమి ప్రభుత్వం ఫ్రీబస్సు పథకం వలన మరింత నష్టానికి గురవుతున్నామని ఆం దోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ లైసెన్సు కలిగిన ప్రతీ ఆటో డ్రైవర్కు సంవత్సరానికి రూ.25వేల ఆర్థిక సాయం అందించాలని, వెల్ఫేర్బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీవో చలానాలు తగ్గించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో తీసుకువచ్చిన జీవో నెంబరు 21ను రద్దుచేస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన కూటమి ప్రభుత్వ హామీ నెరవేర్చాలని కోరారు. రవాణారంగం ద్వారా పన్నుల రూపంలో ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్న ప్పటికీ ఆటో డ్రైవర్లకు సంక్షేమ చట్టం అమలు చేయకపోవడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా సెప్టెంబరు 19న ఆటో డ్రైవర్లు ఛలో విజయవాడ కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. అనంతరం తహసిల్దార్ అజారఫీ జాన్కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు లోకేష్, వెంకటేష్, రామకృష్ణ, సోములు, మురళీ, రాజు, శ్రీను, అప్పారావు, లెంక మురళి తదితరలు పాల్గొన్నారు.

## రంగారాయపురం గ్రామంలో బ్లాక్ మ్యాజిక్ కలకలం

### – భయాందోళనలో గ్రామస్తులు



**లక్కవరపుకోట, ఆగస్టు30, మేజర్ న్యూస్ :** మండలంలోని రంగారా పురం గ్రామంలోఎవరో బ్లాక్ మేజిక్ (చేతబడి) చేసారు దీనికి సంబందించిన దృశ్యాలు చూసి గ్రామస్తులు భయందోళనకు గురి అవుతున్నారు. గ్రామం లోని కుమ్మరి వీధిలోగల సబ్బి శెట్టి వెంకటరావు బత్తుల శ్రీనివాస్ లకు చెందిన కిరాణా దుకాణాలు మధ్య రోడ్డు పైన శుక్రవారం రాత్రి ఎవరో చేత బడికి సంబందించిన ముగ్గులు వేశారు ఇదే విదంగా 10 రోజులు క్రితం ఇదే గ్రామం లో ఇదే వీధిలో పొట్నూరు సతీష్ అనే వ్యక్తి ప్రధాన ద్వారం ముందు నిమ్మ కాయలు పసుపు కుంకుమలు పెట్టగా ఆ ఇంటి వారు చాలా భయందోళనకు గురి అయ్యారు వాటి ప్రభావం పడకుండా ఉండేందుకు ఎవరెవరినో కలిసి అధిక మొత్తం లో డబ్బులు ఖర్చు చేసి శాంతి దోస నివారణ పూజలు చేయించు కున్నారు ఆ సంగటన మర్చి పోక ముందే ఇప్పుడు సినిమా లో ఎలా ముగ్గులు వేసి మధ్యలో కోసం బొమ్మను పెడతారో అచ్చం ఆలాగే ఎర్రని కుంకుమ తో ముగ్గు మనిషి బొమ్మ వేశారు ఇది ఎవరి కోసం వేసారో తెలియక ఆ వీధిలో వాళ్ళు భయం తో వోణికి పోతున్నారు ఇలా ఎవరూ చేస్తున్నారు ఎందుకు చేస్తున్నారు అంత దైర్యముగా వీధి మధ్య లోఅర్ధరాత్రి ముగ్గులు వేసి ప్రజలను భయపెట్టే ప్రయత్నం చేసే అవసరం ఎవరికీ వచ్చింది అనేది పెద్ద ప్రశ్న ఈ సంఘటన తర్వాత రాత్రి వేల బయటకు వెళ్లేందుకు ప్రజలు భయ పడుతున్నారు ఈ విషయం ఎల్.కోట ఎస్ఐ నవీన్ పడాల్ వద్ద ప్రసవించగా అయన ఇలా స్పందించారు చేత బడులు అనేవి మూడ నమ్మకం అని వాటి వలన ఎదో జరిగిపోతుంది అని ఎవరూ భయ పడవద్దు అన్నారు మన భయాన్ని సొమ్ము చేసుకునే ఉద్దేశ్యం తో ఇలాంటి పనులు చేస్తారు అని ఇలాంటి మాయలు మంత్రాల వలన ఏమీ జరగదని అన్నారు రాత్రి పూట గస్తీ ఏర్పాటు చేసి ఇలాంటి పనులు చేసే వారి ఆట కట్టిస్తాను అన్నారు.

## జిల్లా ఉత్తమ క్రీడా పాఠశాలగా బాడంగి జడ్పీ హైస్కూల్



**బాడంగి, ఆగస్టు 30 (మేజర్ న్యూస్) :** జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం ఉత్తమ క్రీడా పాఠశాల అవార్డులను జిల్లా విద్యాశాఖ ప్రదానం చేస్తుంది. 2025 సంవత్సరానికి బాడంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విశేష ప్రతిభను కనబరిచి జిల్లాలో ద్వితీయ ఉత్తమ క్రీడా పాఠశాలగా ఎంపికైంది. ఈ పాఠశాల విద్యార్థులు 3 జాతీయస్థాయి పతకాలు, 29 రాష్ట్రస్థాయి పతకాలు సాధించడం ద్వారా క్రీడా రంగంలో సత్తా చాటారు. ఈ విజయాలను గుర్తించి జిల్లా విద్యాశాఖ అధికారి యు. మాణిక్యం నాయుడు, సమగ్ర శిక్షా అదనపు సంచాలకులు డా. ఎ. రామారావు, డిప్యూటీ డీఈఓ కె. మోహనరావు చేతుల మీదుగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి. సత్యన్నారాయణ, ఫిజికల్ డైరెక్టర్ గొర్లి బంగారు నాయుడు అవార్డును స్వీకరించారు. ఈ విజయానికి కోచ్‌గా విద్యార్థులను తీర్చిదిద్దడంలో విశేష కృషి చేసిన పీడీ గొర్లి బంగారు నాయుడిని గ్రామ ప్రజలు, నాయకులు, పాఠశాల సిబ్బంది, అధికారులు హృదయపూర్వకంగా అభినందించారు.

## సైబర్ సెక్యూరిటీపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్



**నెల్లిమర్ల, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సైబర్ సెక్యూరిటీ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా శనివారం నొవార్టీస్ హెల్త్ కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కి చెందిన అసోసియేట్ డైరెక్టర్ సంతోష్ బాబు బట్టార్ వివరించారు. సైబర్ సెక్యూరిటీ వల్ల కలిగే ప్రయోజనాలు, డేటాను కాపాడుకోవడం ఎలా? సైబర్ సెక్యూరిటీని ఎందుకు ఎంచుకోవాలి తదితర అంశాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ ఎం.పి. శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నత విద్యతో భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలి

### – విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం, ఆగష్టు 30, మేజర్ న్యూస్ :** గత విద్యా సంవత్సరంలో పదో తరగతి, ఇంటర్మీడియట్, బి.టెక్ నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి, మంచి మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించిన పోలీసు ఉద్యోగుల పిల్లలను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ శనివారం పోలీసు కార్యాలయంలో అభినందించి, ప్రశంసా పత్రాలను, మెరిట్ స్కాలర్ షిప్‌లను అందజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ – ఉన్నత విద్యతో మంచి భవిష్యత్తు సాధ్యమవుతుందని, అందుకు తగిన విధంగా విద్యార్థులు శ్రద్ధ, క్రమశిక్షణతో తమ చదువులను కొనసాగించి, మంచి ఫలితాలను సాధించాలన్నారు. చదువుని ఎప్పుడూ నిర్లక్ష్యం చేయవద్దని, ఉపాధ్యాయుల సహకారంతో ఎప్పటికప్పుడు తమ సందేహాలను నివృత్తి చేసుకొనేందుకు ప్రయత్నించాలన్నారు. మంచి లక్ష్యాన్ని నిర్ధేశించుకొని, ఉన్నత స్థానానికి చేరుకొనేందుకు కృషి చేయాలని, తల్లిదండ్రులకు, పోలీసుశాఖకు, జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని సూచించారు. స్కాలర్షిప్స్ పొందిన విద్యార్థులు ప్రస్తుతం ఏమి చదువుతున్నది, ఎక్కడ చదువుతున్నది, ఎలా చదువుతున్నది వంటి విషయాలను జిల్లా ఎస్పీ విద్యార్థులను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం, చదువులో ఉన్నతంగా రాణించేందుకు విద్యార్థులకు జిల్లా ఎస్పీ కొన్ని సూచనలు చేసారు. చదువులో ప్రతిభ కనబర్చిన, ఉన్నతంగా రాణించిన పోలీసు ఉద్యోగుల పిల్లలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో వారు సాధించిన మార్కులు ఆధారంగా రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం 87 మంది విద్యార్థులకు రూ.16,54,000/లను స్కాలర్ షిప్స్ మంజూరు చేసిందన్నారు. ఒక్కొక్క విద్యార్థికి వారు సాధించిన మార్కులు ఆధారంగా రూ.10 వేలు నుండి రూ.30వేలు వరకు మంజూరు చేసిన స్కాలర్ షిప్స్ ను ప్రధానం చేసినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. వీటికి అదనంగా ఐఐటి, నీట్, జె.ఈ.ఈ. అడ్వాన్సు పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు సాధించిన ర్యాంకులు ఆధారంగా మరో 11 మంది విద్యార్థులకు మెరిటోరియస్ స్కాలర్షిప్స్‌గా రూ.6,95,000 లను చీఫ్ ఆఫీసు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, వెల్ఫేర్ ఆర్ఐ ఎన్.గోపాల నాయుడు, పోలీసు ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కీర్తిని పెంచేలా అమ్మవారి పండగ నిర్వహించాలి

## రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్





**విజయనగరం, ఆగష్టు 30, మేజర్, న్యూస్ :** అక్టోబర్ నెల 6,7 తేదీలలో జరగబోయే శ్రీ శ్రీ పైడితల్లి అమ్మ వారి ఉత్సవాలు భక్తుల్లో మధురానుభూతిని కలిగించేలా నిర్వహించాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఆహ్లాదకర వాతావరణం లో వేడుకలు జరగాలని, గత ఏడాది కంటే మిన్నగా నిర్వహించాలన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరం లో శనివారం మంత్రి , జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్‌తో కలసి పైడి తల్లి అమ్మవారి ఉత్సవాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ఏడాది అధికారులు, పోలీస్‌లు , ప్రజల సహకారం తో ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించుకున్నామని, ఈ ఏడాది అంతకన్నా గొప్పగా నిర్వహించాలని తెలిపారు. ఉత్సవాలకు వారం రోజుల ముందు నుండే నగరమంతా విద్యుత్ కాంతులతో అలంకరించాలని, తాగు నీటి సరఫరా, పారిశుధ్యం, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. సిరిమాను ఊరేగింపు 3 గంటలకే మొదలు పెట్టాలని, 5 గంటలకు ముగించేయాలని అన్నారు. ఉత్సవాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం గావించాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. పండగ వాతావరణం ఉట్టి పడేలా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ మాట్లాడుతూ శాఖల వారీగా చేయాల్సిన పనులు వివరించారు . సాధారణ దర్శనాలకు ఇబ్బంది కలగకుండా వి.ఐ.పి దర్శనాలను ఏర్పాటు చేయాలనీ దేవాలయ అధికారులకు ఆదేశించారు. ప్రసాదాల నాణ్యంగా ఉండాలని, గత ఏడాది కంటే 2 శాతం అధికంగా ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, మెడికల్ క్యాంపు ,108 వాహనం కూడా ఏర్పాటు చేయాలనీ తెలిపారు. సి సి కెమెరాలను ఏర్పాటు చేయాలనీ, మూడు రోజుల ముందు నుండే పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని, తాగు నీటి సరఫరా చేయాలనీ ఆయా అధికారులకు ఆదేశించారు. రథం ఫిట్నెస్ ను అటవీ అధికారులు తనిఖీ చేయాలనీ, ఆర్.డి.ఓ అటవీ అధికారులు సమన్వయం తో పని చేయాలనీ ఆదేశించారు. ఒకే దగ్గర ప్రజలు గుమి గూడి ఉండకుండా ముఖ్య కూడళ్ళ లో ఎల్.ఈ.డి స్క్రీన్లు ఏర్పాటు చేయాలనీ ఐ అండ్ పి ఆర్ అధికారులకు ఆదేశించారు. భక్తులు వచ్చే రూట్లలో బస్సు ల సంఖ్య పెంచాలని, ఆర్.టి.సి అధికారులకు, బారికాడింగ్ పటిష్టంగా ఉండేలా చూడాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. తెప్పోత్సవం దగ్గర గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేయాలనీ మత్స్య శాఖ అధికారులకు ఆదేశించారు.

విజయనగరం ఉత్సవాల పై సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యం లో జిల్లా స్థాయి కమిటీ ని వేసి ఉత్సవాలను ఏ విధంగా నిర్వహించాలో తదుపరి నిర్ణయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఉత్సవాల కోసం ప్రభుత్వం 50 లక్షలు కేటాయించిందని, నిధులు విడుదల కోసం డి.ఓ లేఖ రాయడం జరిగిందని తెలిపారు. విజయనగరం శాసన సభ్యులు అదితి విజయలక్ష్మి మాట్లాడుతూ సమన్వయం తో పని చేసి పండగ ను విజయవంతం చేయాలనీ కోరారు. వి వి ఐ పి లకు తప్ప గర్భ గుడిలోనికి మిగిలిన వారిని అనుమతించరాదని తెలిపారు. జిల్లా ఎస్.పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ అమ్మవారి ఉత్సవాలకోసం 2 వేల మంది పోలీస్ లను నియమించడం జరుగుతుందని, ముఖ్య కూడళ్ళలో సి సి కెమెరాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం లో జే.సి సేతు మాధవన్, డి.ఆర్.ఓ శ్రీనివాస మూర్తి, డిసిఎంఎస్ చైర్మన్ గొంప కృష్ణ, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శిరీష, ప్రధాన పూజారి బంటుపల్లి వెంకట రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పైడితల్లి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించారు.

# యువత మత్తు పదార్థాలకు దూరం కావాలి

## - విద్యార్థుల అవగాహన సదస్సులో ఎస్సై దుర్గాప్రసాద్ వెల్లడి





**పూసపాటిరేగ, ఆగష్టు 30, మేజర్ న్యూస్ :** మొత్తు పదార్థాలు సేవించడం వల్ల యువత జీవితాలే నాశన మవుతాయని ఎస్సై దుర్గాప్రసాద్ అన్నారు. మండల కేంద్రమైన పూసపాటి రేగ ప్రభుత్వ జూనియర్ కళా శాలలో మత్తు పదార్థాలు వాటి అనర్థాలపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై దుర్గాప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు పట్టుదలతో చదవాలని, కానీ విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసైతే వారి జీవితాలే నాశనం అవుతాయని ఈ సందర్భంగా విద్యార్థులకు విష నిర్దేశం చేశారు . మత్తు పదార్థాలు సేవించడం, ర్యాగింగ్ వంటి కార్యకలాపాలకు పాల్పడటం వంటి పనులను విద్యార్థులు నిర్వహిస్తే చట్టపరకారంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై హెచ్చరించారు. ఇటువంటి అనర్థాలకు పాల్పడడం వలన విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినడమే కాకుండా కనీసం ఉన్నత చదువులు చదవ డానికి గాని, ఉద్యోగాల నిర్వహణకు గాని అనర్హులుగా మిగిలిపోతారని ఈ సందర్భంగా విద్యార్థులకు ఎస్సై అవగాహన కల్పించారు.

# మూల్యాంకన పుస్తకాలలో మూల్యాంకనం అన్ని పాఠశాలలో నిర్వహించాలి



**రామభద్రపురం, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రామభద్రపురం క్లస్టర్ టీచర్స్ సమావేశం క్లస్టర్ ప్రధానోపాధ్యాయులుగా స్థానిక రామభద్రపురం జడ్పీహెచ్ఎస్ స్కూల్ హెచ్ఎం వి గోపాల్ నాయుడు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి-1ఏ తిరుమల ప్రసాద్ మాట్లాడుతూ" ఒక కొత్త శకానికి ఈ సంవత్సరం విద్యాశాఖ నాంది పలికిందని మూల్యాంకన పుస్తకాలలో విద్యార్థుల ఎఫ్ ఏ వన్-1 మూల్యాంకనం చేసి ఆన్లైన్లో మార్కులను గ్రేడ్లను అప్లోడ్ చేయాలని ఇది ఎంతో చక్కని విధానమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు-ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాఠశాల విద్యా కమిషనర్ గౌరవ విజయరామరాజు ప్రారంభ ఉపన్యాసంతో ప్రారంభమై, విషయాల వారి నమూనా పాఠ్యాంశం, పదవ తరగతి బ్లూ ప్రింట్, మూల్యాంకన పుస్తక నిర్వహణ వంటి అంశాలలో ఎస్ సిఈ ఆర్ టి వారు ఇచ్చిన యూట్యూబ్ సమాచారం ద్వారా ఉపాధ్యాయులు అనేక విషయాలను శిక్షణ రూపంలో తెలుసుకున్నారు. తదుపరి సమావేశపు ప్రణాళికతో ఈ కార్యక్రమం ముగిసింది. దాదాపు అన్ని పాఠశాలలు తమ పరిధిలోని మూల్యాంకదాన్ని ఆన్లైన్ చేశాయని క్లస్టర్ హెచ్ఎం గోపాల్ నాయుడు సభకు తెలిపారు. వారి వెంట సీనియర్ ఉపాధ్యాయులు శర్మ, ఆర్ ప్రభాకర్ రావు, దమయంతి, కే దాలినాయుడు మొదలైన వారు ఉన్నారు.

# తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో గౌరీ నాయుడుకి ఘన సన్మానం

## గిడుగు రామ్మూర్తి పంతులు162వ జయంతి సందర్భంగా ప్రత్యేక ప్రసంగం



**లక్క వరపు, కోట ఆగష్టు 30, మేజర్ న్యూస్ :** నూట అరవై ఐదు ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన మిసెస్. ఏ.వి.ఎన్ కళాశాల, భాషా శాస్త్ర విభాగాలు సంయుక్త నిర్వహణలో ఆగస్టు 29వ తారీకున విశాఖపట్నం అంకితం వెంకట నరసింగరావు ఆడిటోరియంలో గిడుగు రామ్మూర్తి పంతులు 162వ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నిర్వహించిన తెలుగు బాషా దినోత్సవం వేడుకలకు యువ సాహితీవేత, రాచకొండ నరసింహా శర్మ సాహితీ సంస్థ వైస్ ప్రెసిడెంట్, సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కన్వీనర్, ఏపీ స్టేట్ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ లీడర్, గ్రంథాలయ సేవా సంస్థ కన్వీనర్ కితన్నపేట గ్రామానికి చెందిన యువ సాహితీవేత్త డాక్టర్ కిలారి గౌరీ నాయుడు అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో "వ్యవహారిక భాషా ఉద్యమానికి గిడుగు రామ్మూర్తి పంతులు కృషి"అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రత్యేక ప్రసంగం చేశారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా ప్రముఖ వైద్యుడు, కవి, రచయిత, అనువాదకుడు, రాచకొండ నరసింహ శర్మ సాహితీ సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ రాచకొండ నరసింహ శర్మ నూట రెండవ వ జన్మదినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సాహిత్య సదస్సులో నరసింహ శర్మ జీవితం-సాహిత్య దృక్పథం అనే అంశంపై మిసెస్ ఏ.వి.ఎన్ కళాశాల విద్యార్థులను, కార్యక్రమానికి విచ్చేసిన సాహిత్య అభిమానులను ఉద్దేశించిఅతిథి ఉపన్యాసం చేశారు. సాహిత్య, సంగీత, సాంస్కృతిక కళారంగాలలో గౌరీ నాయుడు చేస్తున్న కృషిని ఏ.వీ.ఎన్ కళాశాల అధ్యాపకురాలు గాయత్రి పరిచయం చేశారు. ముగింపు సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ సింహాద్రి నాయుడు, ఈ కార్యక్రమం ముఖ్య అతిథి అమెరికా నుంచి విచ్చేసిన రాచకొండ సుధాకర్, ప్రముఖ న్యాయవాదు ఉమా కుమార్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ కృష్ణకుమారి, సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల ప్రొఫెసర్ పీ.కే జయలక్ష్మి , తెలుగు శాఖ అధ్యక్షులు వెంకటరత్నం తదితరులు గౌరీ నాయుడుని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆవంత్స సోమ సుందర్ లిటరరీ ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు, అభ్యుదయ రచయితల సంఘం కార్యవర్గ సభ్యులు గౌరీ నాయుడుకి అభినందన తెలిపారు. తెలుగు భాషా దినోత్సవం వేడుకలకు నన్ను అతిథిగా ఆహ్వానించి మిసెస్ ఏ.వి. ఎన్ .కళాశాల ప్రాచార్యులకు, అధ్యాపకులకు , కార్యక్రమ నిర్వాహకులకు గౌరీ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి : ఆర్జెడి



**చీపురుపల్లి ఆగస్టు 30 మేజర్ న్యూస్ :** విద్యార్థి దశనుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఉద్దేశించుకోవాలని ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రాంతీయ సంచాలకులు మజ్జి ఆదినారాయణ సూచించారు. స్థానిక జీవిఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. విద్యార్థులు బట్టీ పెట్టి చదవకుండా శ్రద్ధగా, ఏకాగ్రత్తతో చదవడం ద్వారా పాఠ్యంశాలపై పట్టు వస్తుందన్నారు. విద్యార్థుల సామర్థ్యలను పరిశీలించారు. అనంతరం అధ్యాపకులతో విద్యా ప్రణాళిక ల పై సమీక్షించారు. అతనితో పాటు ప్రిన్సిపల్ డి.సూర్య ప్రభ ఉన్నారు.

# ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు



## – ఆటో డ్రైవర్లకు సీఐ నారాయణరావు హెచ్చరిక

**రామభద్రపురం, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** మండలంలోని ఆటో డ్రైవర్లు ట్రాఫిక్కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని బొబ్బిలి రూరల్ సీఐ కే.నారాయణరావు హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్లో శనివారం ఆటో డ్రైవర్లతో సమావేశం ఏర్పాటు చేశారు. రోడ్డు పక్కన ఇష్టారాజ్యంగా వానాలు నిలిపివేస్తే జరిమానా విధిస్తామని అన్నారు. అలాగే ప్రతీ ఆటో డ్రైవర్ విధిగా బ్యాడ్జీలు పెట్టుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపడం వలన ఎన్నో కుటుంబాలు నాశనం అవుతాయని తెలిపారు. అలాగే అపరిచిత వ్యక్తులు, చెడు వ్యసనాలు కలిగిన వ్యక్తుల వివరాలు ఆటో డ్రైవర్లు అందించాలని కోరారు. అలాగే ఆటో డ్రైవర్లు అంతా సామాజిక స్పృహతో సమాజాభివృద్ధిలో కీలకపాత్ర వహించాలని సూచించారు. ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు ఆటో డ్రైవర్లు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతీ ఒక్కరూ లైసెన్సులు, ఆటోల సీబుక్లలు, ఇన్సురెన్స్లు విధిగా చేసుకోవాలన్నారు. వృద్ధులకు, చిన్న పిల్లలకు సహాయం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు కూడా పాల్గొన్నారు.

# ఆరికతోట పాఠశాలకు స్పోర్ట్స్ ఎక్సెన్స్ అవార్డు




**రామభద్రపురం, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆరికతోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్పోర్ట్స్ ఎక్సెన్స్ అవార్డులో జిల్లాలో 4వ స్థానం లభించింది. జాతీయ, రాష స్థాయిలో ఎక్కువమంది క్రీడాకారులను పంపించిన పాఠశాలకు ఈ అవార్డును ఎంపిక చేస్తారు. ఇందులో భాగంగా శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి యు.మాణిక్యాల నాయుడు, ఉప విద్యా శాఖాధికారి కే. మోహనరావు ఆధ్వర్యంలో పీడీ బొత్స రత్నకిశోర్కు అవార్డు అందించారు. ఈ అవార్డు ఎంపికైపై పాఠశాల హెచ్ఎం కృష్ణవేణి, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# విశాఖలో లోకేష్ని కలిసిన కర్రోతు

## – జిల్లా అధ్యక్ష పదవి రేసులో కర్రోతు సత్యనారాయణ



**భోగాపురం, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** జిల్లా తెలుగుదేశం పార్టీలో నూతన అధ్యక్ష పదవికి తీవ్ర పోటీ నెలకొంది. ఇప్పటికే ఈ పదవికి జిల్లావ్యాప్తంగా సుమారు 8 మందికి పైగా బరిలో నిలువగా అందరి దృష్టి మరో వ్యక్తి వైపు చూస్తుంది. భోగాపురం మండలంలో సుమారు 16 పర్యాయాలుగా ఏకగ్రీవంగా పార్టీ మండల అధ్యక్షుడిగా ఎన్నికై, రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులకు సైతం సుపరిచితునిగా పరిచయం ఉన్న కర్రోతు సత్యనారాయణ పేరు అందరికీ తెలిసిందే. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవికి మంచి నాయకత్వాన్ని అందిస్తారనే ఆలోచనలో హై కమాండ్ దృష్టిలో కర్రోతు పేరు ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. రాజకీయ అనుభవంతో పాటు పార్టీని ముందుకు తీసుకెళ్లగలిగే సమర్థవంతమైన నాయకత్వం సత్యనారాయణలో ఉందనే చెప్పొచ్చు. ఈ క్రమంలోనే శనివారం విశాఖపట్నం విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్ ను నేరుగా కలిసిన కర్రోతు సత్యనారాయణ తన బయోడేటాను అందజేశారు. మూడున్నర దశాబ్దాలుగా పార్టీలో తనదైన ముద్ర వేసుకొని, పార్టీ కోసమై అహర్నిశలు పనిచేస్తూ భోగాపురంలో తెలుగుదేశం పార్టీని ఒక బ్రాండ్ గా మార్చిన ఘనత కర్రోతుకే దక్కుతుందని మరోసారి చెప్పొచ్చు. ఈ పదవి ఇస్తే మరింతగా కార్యకర్తలను సంఘటితం చేసి జిల్లాలో టీడీపీని బలోపేతం చేస్తానని లోకేష్కు హామీ ఇచ్చారు. జిల్లా రాజకీయ చరిత్రను మరోసారి పూర్తిస్థాయిలో పరిశీలించి అధ్యక్ష పదవికి సమర్థవంతమైన నాయకత్వాన్ని ఎంపిక చేసి త్వరలోనే అధ్యక్షుని పేరును ప్రకటించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ మార్పు నేపథ్యంలో కార్యకర్తలలో ఉత్కంఠ నెలకొంది. ఎవరు కొత్త జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపడతారన్న అంశంపై టీడీపీ శ్రేణుల్లో చర్చలు జోరుగా సాగుతున్నాయి.

## లడ్డు ప్రసాదం దక్కించుకున్న

# సర్పంచ్ కుటుంబ సభ్యులు

### సర్పంచ్ దివ్యలక్ష్మి ఆధ్వర్యంలో లడ్డు ప్రసాదం వేలం

### లడ్డు ప్రసాదం దక్కించుకున్న సర్పంచ్ దివ్యలక్ష్మి,శ్రీనివాసరావులు

### లడ్డుప్రసాదాలను అందజేసిన గణేష్ యూత్ సభ్యులు





**గరుగుబిల్లి, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉల్లిభద్ర గ్రామంలో నిర్వహిం చిన వినాయక చవితి మహోత్సవాలలో భాగముగా శనివారం లడ్డు ప్రసాదముకు నిర్వ హించిన వేలంపాటలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి,శెట్టి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు దక్కించుకున్నారు. గ్రామంలోని రామాలయం వీధిలో గణేష్ యూత్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అయితే గణనాదుడిని ప్రతిష్టించే సమయంలో లడ్డు ప్రసాదమును భక్తులు సమర్పించారు. ఈమేరకు శనివారం లడ్డు ప్రసాదముకు నిర్వహించిన వేలం పాటలో గ్రామ పంచాయతీ సర్పంచ్ శెట్టి దివ్యలక్ష్మి, శెట్టి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు 23,456 రూపాయలకు లడ్డు ప్రసాదమును దక్కించు కున్నారు. వేలం పాటలో అత్యధికంగా పాటను పాడి లడ్డు ప్రసాదమును కైవసం చేసుకున్న సర్పంచ్ దివ్యలక్ష్మి, శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను గణేష్ యూత్ కమిటీ సభ్యులు ముడిలి శంకర్రావు తదితరులు అభినందించారు. రామాలయం వీధిలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. ఈకార్యక్రమంలో గణేష్ యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 108 ప్రసాదాలతో వినాయకునికు

## అష్టోత్తర శతా మేక మహా నైవేద్య పూజ కార్యక్రమం



**పాలకొండ, మన్యం జిల్లా, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండ డివిజన్ కేంద్రంలోని నీలమ్మ కాలనీలోని వినాయకునికు 108 ప్రసాదాలతో నేడు కాలనీలోని సుమారు 300 మంది మహిళలతో పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 125 ప్రసాదాలు,21000 గరికపూసలు, లక్ష అనేక కుంకమార్చన కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వేద పండితులు కూర్మనాద శర్మ మరియు అంజనేయశర్మ ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ మహిళా భక్తునుకు వినాయక ప్రతిమలు యిచ్చి పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు అష్ట అశ్వర్యాలతో పాటు వారి కుటుంభం సుఖ శాంతులతో తులతూగుతుందని వేద పండితులు తెలియపర్చారు.

# కడుపు నొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య



**నెల్లిమర్ల, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** మండలంలో జోగిరాజు పేటలో కడుపు నొప్పి తాళలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఎస్ం బి గణేష్ అందించిన వివరాల ప్రకారం... జోగిరాజుపేటకు చెందిన లెంక లావణ్య(25) గత కొంత కాలంగా కడుపు నొప్పితో బాధ పడుతుంది. శుక్రవారం చీమల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడంతో హుటాహుటీన నెల్లిమర్ల మిమ్స్ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు. శనివారం పరిస్థితి విషమించి మృతి చెందారు. మృతురాలు తండ్రి కిల్లాన ఆదినారాయణ ఫిర్యాదు మేరకు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై గణేష్ తెలిపారు.

# స్త్రీ శక్తి సభకు తరలివెళ్లిన మహిళా సంఘాల సభ్యులు

- వెలుగు ఆధ్వర్యంలో తరలి వెళ్ళిన మహిళా సంఘాల సభ్యులు - వెలుగు ఏపిఎం అప్పలనాయుడు, తిరుపతిరావు,రామినాయుడు, లక్ష్మణరావు,చంద్రమోహన్, - ర్యాలీలో పాల్గొన్న వివోఏలు మహిళా సంఘాల సభ్యులు





**గరుగుబిల్లి, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** కురుపాం నియోజకవర్గం కేంద్రంలో శనివారం కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ సభకు మండలం నుంచి మండల వెలుగు ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలులో భాగముగా ఇటీవల ప్రారంభించిన స్త్రీ శక్తి పథకం విజయ వంతం కావడంతో కురుపాం నియో జకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో విజయోత్సవ సభను శనివారము కురుపాం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించారు.

విజయోత్సవ సభ సందర్భంగా తొలుత కురుపాం మండల కేంద్రంలో మహి ళా సంఘాల సభ్యులు మరియు మహిళలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వ హించడంతో పాటు సమావేశంను నిర్వహించారు.ఈమేరకు మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పల నాయుడు ,సీసీలు చందాన తిరు పతిరావు,బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియ దాసు, కొప్పర రమేష్, ఉడమల శాంతికుమారి (శాంతి) తదితరుల ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ కార్యక్ర మంలో వివోఏలు ఇజ్జురోతు గౌరీ, వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, పిల్లి విజయ, కైంకర్యం కిరణ్మయి, బంటు రాజేశ్వరి, మండల కళ్యాణి,యేగిరెడ్డి భవాని, చదురు వరలక్ష్మి, అల్లు ఉషారాణి, ఓలేటి పావని, గంట యశోధ, భేత సరస్వతి, గొట్టాపు సుజాత, గంట శ్రీదేవి, చింత ఉషారాణి, బలగ మంగమ్మ,గులిపల్లి అనూరాధ,గంట క్రాంతికుమారి, పెనుగంటి తులసి, వెలగాడ శ్రీదేవి,గుంట కల్పన, నెల్లి లీలాకుమారి,ఎన్ తనూజ, అల్లు యశోద, బోను విజయలక్ష్మి, బడే సుధారాణి,మంత్రబుడ్డి సుజాత, బొబ్బిలి సుశీల, డోళ్ళు మానస, బలగ పద్మ, దాసరి సీతారాం, జామి సువర్ణ, ధనలక్ష్మి, గుల్ల రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## మరుపెంటలో ఘనంగా నిమజ్జనం కార్యక్రమం

ఎంపీపీ ఉరిటి రామారావు, సర్పంచ్ నిర్మల ఆధ్వర్యంలో కార్యక్రమం

ఘనంగా నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలు

రామినాయుడు,సూర్యనారాయణ, ధనుంజయరావు, తదితరులు



**గరుగుబిల్లి, ఆగస్టు 30, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మరు పెంట గ్రామంలో నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాలలో భాగ ముగా పవిత్ర నాగవలి నదిలో గణనాధుని నిమజ్జనం కార్యక్రమ ముని ఘనంగా నిర్వహించారు. ఈమేరకు మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు,మరుపెంట గ్రామపంచాయతీ సర్పంచ్ ఉరిటి నిర్మల తదితరుల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ఘనంగా వినాయక చవితి ఉత్సవాలను నిర్వ హించారు.మూడు రోజులపాటు నిర్వహించిన త్రిరాత్రి మహెూత్సవా లలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. వినాయ క నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఆయా వీధులలో మేళ తాళాలతో తిరువీధి మహెూత్సవము ఘనంగా జరిగింది.తిరువీధి మహెూ త్సవం సందర్భంగా ఘణనాథునికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూడు రోజులు పాటు నిర్వహించిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగం గా పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.మండల పరిషత్ అధ్య క్షులు ఉరిటి రామారావు,సర్పంచ్ ఉరిటి నిర్మల,గంట రామినాయుడు, ఏగిరెడ్డి సూర్యనారాయణ,గొట్టాపు శంకర్రావు,గులిపల్లి రామారావు,దొగ్గ ధనుంజయరావు,గొట్టాపు ప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో గ్రామం సమీపంలోని పవిత్ర నాగావళి నదిలో ఘనంగా నిమజ్జనం కార్యక్రమంను నిర్వహించారు.

## డాక్టర్ జగన్ మోహన్‌కు ఘనంగా సన్మానం



**పార్వతిపురం ఆగస్టు 30 మేజర్ న్యూస్ :** పార్వతీపురం ఆర్టీసి కాంప్లెక్స్ వెనుక గల గణేష్ నగర్ లో, గణేష్ నగర్ డెవలప్ మెంటల్ సొసైటీ వారు పార్వతీపురం మన్యం జిల్లా ఆర్.బి.ఎస్.కె. ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి. జగన్మోహనరావు ఉత్తమ సేవలు అందించినందుకు గాను శుక్రవారం రాత్రి "వినాయకచవితి" వేడుకలు సందర్భంగా ప్రశంసా పత్రం బహూకరించి, పూలగుచ్చం, దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. గణేష్ నగర్, టీచర్స్ కోలనీ వాసులుగా మరింత ఉత్తమ సేవలను అందించాలని కోరుతూ డా. జగన్మోహన్ రావును అభినందించారు. కార్యక్రమంలో గణేష్ నగర్ డెవలప్ మెంటల్ సొసైటీ సభ్యులు,గణేష్ నగర్ టీచర్స్ కోలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జిజే కాలేజ్ ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్‌గా సూరిబాబు



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 30 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎఫ్ఏసి ప్రిన్సిపాల్‌గా ఈ. సూరిబాబు ను ఉన్నతాధికారులు నియమించారు. ఈయన కురుపామ్ కళాశాలలో ఒకేషనల్ కామర్స్ జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయనను ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఉన్నతాధికారులు గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎఫ్ఏసి గా పంపించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు పద్మ, రామ్ కుమార్, మహేష్ లతో పాటు కురుపం అధ్యాపక సిబ్బంది సత్కరించారు.

## సిద్ధి వినాయకుని అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 30 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు యూనియన్ బ్యాంకు వద్ద ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక ఉత్స వాలు ఘనంగా జరుగుతు న్నాయి. ఈ మేరకు ఉత్సవ కమిటీ శనివారం మహా అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి విఘ్నేశ్వరుని దర్శించుకుని భక్తులకు స్వయాన అన్న ప్రసాదం వడ్డించి స్థానికులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు.

# పిఏసిఎస్ అధ్యక్షులు కోట గౌరికి ఘన సన్మానం

సన్మానించిన ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి

స్త్రీశక్తి సభలో పాల్గొన్న పిఏసిఎస్ అధ్యక్షులు కోట గౌరి



గరుగుబిల్లి, ఆగస్టు 30,మేజర్ న్యూస్:మండల పరిధిలోని రావి వలస ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు కోట గౌరిని శని వారం కురుపాం మండల కేంద్రంలో జరిగిన స్త్రీ శక్తి విజయోత్సవ సభలో ఘనంగా సన్మానించారు.

కురుపాం నియోజకవర్గ కేంద్రంలో శనివారం కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన స్త్రీ శక్తి విజయోత్సవ సభలో రావివలస ప్రాథమిక వ్యవ సాయ పరపతి సంఘం అధ్యక్షులు కోట గౌరి పాల్గొన్నారు.ఈ సంద ర్భంగా కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పిఏసిఎస్ అధ్యక్షులు కోట గౌరీకి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలులో భాగంగా ఇటీవల ప్రారం భించిన స్త్రీ శక్తి పథకం విజయ వం తం కావడంతో కురుపాం మండల కేంద్రంలో భారీ విజయోత్సవ సభను నిర్వహించారు.

# అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ స్పీకర్

**ఆమదాలవలస, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మున్సిపాలిటీ 18వ వార్డ్ కొత్తవీధిలో శనివారం వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శనివారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ స్పీకర్, వైకాపా రాష్ట్ర రాజకీయ వ్యవహారల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం, ఆయన తనయుడు వైసీపీ యువనేత తమ్మినేని చిరంజీవి నాగ్ హాజరయ్యారు. వినాయక చవితి ఉత్సవాలు మతాలకు, కులాలకు అతీతంగా సమాజాన్ని ఒక తాటిపైకి తెచ్చే పర్వదినం అని తమ్మినేని అన్నారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న అన్నదానం అనేది యజ్ఞసమానమైనదని పేర్కొన్నారు. ఆకలితో ఉన్నవారికి ఆహారం పెట్టడం కన్నా గొప్ప పుణ్యం మరొకటి లేదని అన్నారు. పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. పట్టణంలో ప్రతి కుటుంబ అభివృద్ధి విఘ్నరహితంగా కొనసాగాలని, అందుకు వినాయకుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు విఘ్నేశ్వరుని కరుణ కటాక్షాలు ప్రతి కుటుంబంపై కురవాలని, అందరూ కలసి ఆనందమయ జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో పట్టణ ప్రజలు విశేషంగా



పాల్గొని వినాయకుడి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర బూత్ వింగ్ సెక్రటరీ అల్లంశెట్టి ఉమామహేశ్వరరావు, మామిడి రమేష్, బురల్లి సీతారాం, బాడాన రమణ, బురల్లి హరిలాల్ కన్య, విభూది మహేష్, విభూతి ప్రసాద్, చెల్లుబోయిన సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ద్వారా విజ్ఞానం :జిల్లా జడ్జి కె.కిషోర్ బాబు

**పలాస, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** విద్యా ద్వారా నే విజ్ఞానం చేకూరుతుందని,తద్వారా మన భవిష్యత్తు కు పునాదులు వేసుకోగలమని, కనుక ప్రతి ఒక్కరూ చదువుకోవాలని సోంపేట కోర్టు ఆరవ అదనపు జిల్లా జడ్జి కె.కిషోర్ బాబు పేర్కొన్నారు.శనివారం మందస మండలం లోని పాతకోట,బుడంభో గ్రామాల్లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ న్యాయవిజ్ఞాన సదస్సు లో బాల్య వివాహాలు వాటి వలన కలుగు దుష్పరిణామాలు గూర్చి వివరించారు.అదేవిదంగా కులవివక్షత,అంటరానితనం అటువంటివి ఏమైనా ఉంటే పోలీసులను ఆశ్రయించడం ద్వారా న్యాయం జరుగుతుందన్నారు.ప్రజలకు న్యాయం చేసేందుకు కోర్టులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమం లో సి.ఐ.ఎం.తిరుపతి రావు,న్యాయవాదులు వై.కృష్ణ మోహన్,ఎం.సి హెచ్.



శ్రీనివాస రావు,జగదీష్ పండా,ఎస్ ఐ.కె.కృష్ణ ప్రసాద్,ఎం.ఈ.ఓ లక్షణరావు, ఎం.ఎల్.ఎస్.ఎస్.సిబ్బంది సుజాత,పీటర్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధికి కృషి చేయండి: పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్..



**నరసన్నపేట, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట వైఎస్సార్సీపి పార్టీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఇటీవల రాష్ట్ర కార్యవర్గంలోకి తీసుకున్న పలువురిని మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ అభినందించారు. ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమింపబడిన పొన్నాడ రుశీశ్వరరావు, రాష్ట్ర విద్యార్థి విభాగ సంయుక్త కార్యదర్శిగా నియమింపబడిన ముద్దాడ గోవిందరావును అభినందించారు. పార్టీ కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొని పార్టీ ఆదేశాలను పాటిస్తూ వైయస్సార్సీపి పార్టీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని కృష్ణ దాస్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, ఇతర వైసీపీ నాయకులు పాల్గొన్నారు..

# మంగమ్మ పై ఎంక్వయిరీ ఏమైంది?

**వజ్రపుకొత్తూరు/ సంతబొమ్మాళి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** ఇష్ట రాజ్యాంగం బయోమెట్రిక్ , విధులు నిర్వహించిన గోవిందపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుకేటర్ మంగమ్మ పై గతంలో పలు పత్రికలలో వరుసగా కథనాలు రావడంతో డి ఎం అండ్ హెచ్ ఓ కథనాలకు స్పందించి మంగమ్మపై ఎంక్వయిరీ టీం కు వేసిన విషయం విధితమే. హెచ్ఈ మంగమ్మ పై ఎంక్వైరీ కి వచ్చిన డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ మేరీ కేథరిన్, డిఐఓ డాక్టర్ రామదాసు లు విచారణ చేసిన అనంతరం నివేదికను ఉన్నత అధికారులకు అందించినప్పటికీ నేటికీ మంగము పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో , మంగమ్మ క్రింది స్థాయి సిబ్బంది నుండి ఉన్నత అధికారుల వరకు ప్రతిరోజు పిహెచ్సిలో వాగ్వాదానికి దిగుతుంది. నాపై ఎన్ని ఫిర్యాదులు చేసుకున్న నన్నెవరూ ఏమి చేయలేరని బహిరంగంగానే విమర్శిస్తుంది. అక్కడితో ఆగకుండా జిల్లా అధికారులు కార్యాలయానికి వెళ్లి నాపై ఎటువంటి చర్యలు తీసుకున్న ఊరుకునేది లేదని బెదిరిస్తున్నట్లు తెలుస్తోంది. గోవిందపురం పిహెచ్సిలో సిబ్బంది మొత్తం మంగమ్మ వ్యవహార శైలిని తట్టుకోలేక మూకుమ్మడిగా జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. మంగమ్మ పనిచేసిన ప్రతి పీహెచ్ఈ లో ఇదే వ్యవహార శైలి ఉన్నప్పటికీ జిల్లా ఉన్నత స్థాయి అధికారులు సరైన చర్యలు చేపట్టక పోవడమే ఆమె పనితీరుకు అద్దం పడుతుంది. మందస పిహెచ్సిలో మంగమ్మకు వేతనం అందిస్తున్నప్పటికీ గోవిందపురంలో ఆమె విధులు నిర్వహించడంతో ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తుందని సిబ్బంది నుండి విమర్శలు ఉండనే ఉన్నాయి. విధులు నిర్వహించడం కన్నా యూట్యూబ్ ఇన్స్టాగ్రామ్ లో రీల్ చేయడమే ఆమె ప్రత్యేకతని తెలుస్తోంది. మంగమ్మ సిబ్బందిపై ప్రతిరోజూ వాగ్వాదంతో విరుచుకు పడడంతో ఎవరైనా సిబ్బంది ప్రశ్నిస్తే మహిళా సిబ్బంది తన బట్టలు చించేసారని వాళ్లపై వజ్రపు కొత్తూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. అంగన్వాడి కేంద్రాలకు వెళ్లి చిన్నారులు పౌష్టికాహారం కాజేసినా, ప్రతిరోజు ఆసుపత్రిలో గందరగోళం సృష్టించినా, ఇష్టారాజ్యంగా బయోమెట్రిక్ వేసినా , మెమోలు జారీ చేసిన ఐ డోంట్ కేర్ అంటున్న హెచ్ ఈ మంగమ్మ. ఇప్పటికైనా జిల్లా అధికారులు హెల్త్ ఎడ్యుకేటర్ మంగమ్మ పై చర్యలు తీసుకోకపోతే స్థానిక నాయకులు మేధావులు రంగప్రవేశం చేయనున్నట్లు తెలుస్తోంది.



# 17వ లైన్‌లో అన్నదాన కార్యక్రమం



**టెక్కలి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ కాలనీ 17వ లైన్ లో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వరసిద్ధి వినాయకుడి మహెూత్సవాల్లో భాగంగా కాలనీకి చెందిన రైజింగ్ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో దాతల సహాయంతో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో సుమారు 1000 మందికి అన్నదానం చేశారు. టెక్కలిలోని ఎన్టీఆర్ కాలనీతో పాటు పలు వీధులు నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, పలువురు స్థానికులు పాల్గొన్నారు.

# ఆరు చోట్ల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు..



**నరసన్నపేట, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలో ఉర్లాం, బాడాం, బొరిగివలస, నరసన్నపేట బోర్డు, మడపాం, సత్యవరం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను శనివారం నిర్వహించారు. ఈ సమావేశాలను మండల విద్యాశాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు పర్యవేక్షించారు. ఉపాధ్యాయులకు అవసరమైన శిక్షణ స్కూల్ కాంప్లెక్స్ నిర్వహణ ద్వారా అందుతుందని, ఉపాధ్యాయులందరూ వినియోగించుకోవాలని సూచించారు. మండలంలోని ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

# జిల్లా అధికారి ఆకస్మిక తనిఖీ



**అనంతగిరి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం, చిలకలగెడ్డ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో జరిగిన క్లస్టర్ సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్ఎస్ఎ ఏపీసి డాక్టర్ స్వామి నాయుడు ఆకస్మికంగా పర్యవేక్షించి క్లస్టర్ ఉపాధ్యాయులతో. ముఖాముఖి చర్చను పెట్టి క్లస్టర్ శిక్షణం ఏ విధంగా ఉంది? పాఠశాల స్థాయిలో దీనిని ఏ విధంగా అమలు చేస్తారు? అనే అంశాలపై పలు ప్రశ్నలు సంధించారు. ఉపాధ్యాయుల ప్రతిస్పందనను అభినందిస్తూ పాఠశాల స్థాయిలో అమలు చేయాలని సూచన చేశారు. క్లస్టర్ సమావేశాన్ని ఉద్దేశించి ఏపీసి డాక్టర్ స్వామి నాయుడు మాట్లాడుతూ జ్ఞానధార, ఎఫ్ ఎల్ ఎన్, తరల్ మొదలగు శిక్షణల ఆవశ్యకతను తెలియజేస్తూ ఉపాధ్యాయులు పాఠశాల స్థాయిలో ఏ విధంగా అమలు చేయాలో తెలియజేశారు.కనీస సామర్థ్యాలు సాధించడంలో ఉపాధ్యాయుల కృతనిత్యంతో, అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు సుబ్బారి సైమన్ మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోగల పాఠశాలల రివ్యూ ని నిర్వహించి. సకాలంలో అనగా అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం బోధన పాఠ్యాంశాలను పూర్తిచేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో క్లస్టర్ సిఆర్పి భీమవరపు గణేష్, క్లస్టర్ పరిధి ఉపాధ్యాయులు శెట్టి రాంబాబు, నరాజి మల్లేశ్వరరావు, పంచాడి శేఖర్, గుప్తా, పరశురాం పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంథాలయం వార్షికోత్సవ వేడుకలు



**మునగపాక, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** మండలంలోవాడ్రాపల్లి గ్రామం లో పెంతకంశెట్టి జోగి నాయుడు మాస్టర్ గ్రంథాలయం 14వ వార్షికోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించి శుక్రవారం సాయంత్రం గ్రంథాలయం నిర్మాణ కర్త స్వర్గీయ పెతకంశెట్టి బాబూరావు జయంతి ఉత్సవాలు భాగంగా కేక్ కట్ చేసి ఘన నివాళులర్పించి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిమ్స్ ఐకాన్ ఎండి డాక్టర్ పి సతీష్ కుమార్ పాల్గొని అలాగే ప్రవాస వాడ్రాపల్లి కార్మిక వర్తక సంక్షేమ సేవా సంఘం వారు ఆధ్వర్యంలో ఈ సంవత్సరం సంబంధించి టెన్త్, ఇంటర్, డిగ్రీ, పాలిసెట్, సంబంధించిన ఉత్తమ విద్యార్థిని విద్యార్థులకు శ్రీ పారిపల్లెమ్మ జ్ఞాపిక సీల్డ్ కండువా తో ఘనంగా సత్కరించడం జరిగినది. వాడ్రాపల్లి హైస్కూలు లో 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సంపాదించిన మొదట స్థానంలో కాంగ్రేగుల నాగ గౌరీ ప్రసన్న, రెండవ స్థానం బి .కవిత నీ నగదు బహుమతితో సత్కరించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంను ఉద్దేశించి డాక్టర్ పి సతీష్ మాట్లాడుతూ నేను పుట్టిన మా గ్రామం లో ఇలాంటి కార్యక్రమాలు చేయడం నాకు చాలా ఆనందంగా ఉందని గ్రామానికి రుణపడి ఉంటానని అదృష్టంగా భావిస్తూ గ్రామానికి అన్ని విధాలుగా సహాయపడతానని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని కోరుకుంటున్నాను. ఈ యొక్క కార్యక్రమానికి సభాధ్యక్షులుగా పెతకంశెట్టి రామ జోగి నాయుడు నిర్వహించి ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కాంగ్రేగుల నూకరాజు, %జుచీ% డాక్టర్ సాయి రామకృష్ణ ,బోడ్డేడ సత్యనారాయణ, కొయిలాడ దశావతారం ,మళ్ల వరహా నర్సింగరావు, మళ్ల రాజేష్, మొల్లేటి రామ అప్పల నాయుడు,మళ్ల కన్నం నాయుడు, మళ్ల శేషు,మళ్ల జోగినాయుడు, గ్రంథాలయం,ప్రవాస వాడ్రాపల్లి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## దివ్యాంగ క్రీడాకారులకు సన్మానం



**రావికమతం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన దివ్యాంగుల స్పెషల్ ఒలింపిక్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులను జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సత్కరించారు. అనకాపల్లి వివి రమణ రైతు భారతి కేంద్రంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన నారా లోకేష్ యువకిరణాలు -25 కార్యక్రమంలో భాగంగా మండలానికి చెందిన దివ్యాంగ క్రీడాకారులను సన్మానించారు. చత్తీస్ ఘడ్ రాష్ట్రం బిలాస్పూర్ లో గత నెలలో దివ్యాంగుల కోసం నిర్వహించిన స్పెషల్ ఒలింపిక్ పోటీలలో బోసి బాల్ గేమ్ పోటీలలో మండలానికి చెందిన అప్పికొండలు గణేష్, నక్కరాజు బాల సరస్వతి లు విజేతలు గా నిలిచిన విషయం తెలిసిందే. మన రాష్ట్రం తో పాటు అనకాపల్లి జిల్లాకు పేరు తెచ్చిన వీరిని నారా లోకేష్ యువ కిరణాలు 25 పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానించారు. అలాగే వీరికి కోచ్ గా వ్యవహరించిన బొద్దు మహాలక్ష్మి నాయుడు ను అభినందించారు.

## మేడివాడలో విద్యుత్ సరఫరా లైన్లు అస్తవ్యస్తం



**రావికమతం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** మేడివాడ విద్యుత్ సరఫరా లైన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని ఈపీడీసీఎల్ మాడుగుల సబ్ డివిజన్ ఏడి దృష్టికి గ్రామస్థులు తీసుకెళ్లారు. శనివారం పంచాయతీ కార్యాలయంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ సమస్యలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సూపర్ సర్పంచ్ వజ్రపు వెంకట నరసింహామూర్తి మాట్లాడుతూ గ్రామంలో 20 విద్యుత్ స్తంభాలు కూలిపోయే స్థితికి చేరుకున్నాయని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే తోకల వారి వీధిలో ఇంటి పైకప్పుకు తాకుతూ విద్యుత్తు లైన్లు ఉన్నాయని , వ్యవసాయ విద్యుత్తు నీటి పంపుల కోసం ఏర్పాటుచేసిన మూడు ట్రాన్సార్మర్లు కాలిపోయాయని చెప్పారు. బాదనపాడు శివారు గ్రామానికి విద్యుత్ సరఫరా తరచు నిలిచిపోతున్నాయని అధికారులకు వివరించారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశం లో మండల విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసరావు, చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్లె సాంబశివ తదితరులు పాల్గొన్నారు.

## భారీ అన్న సమారాధన

### ప్రారంభించిన వైఎస్ఆర్సిపి నాయకుడు గండి రవి



**సబ్బవరం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:**సబ్బవరం మండలం మొగలిపురం గ్రామంలో సూర్యనారాయణస్వామి వారి ఆలయం దగ్గర ఏర్పాటు చేసిన వినాయక మండపం దగ్గర భారీ అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న పెందుర్తి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి రవికుమార్ ప్రారంభించారు ఈ అన్నసమారాధనలో భారీగా భక్తులు పాల్గొని స్వామి వారి ప్రసాదమును స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గురి బంగారయ్య , వైస్సార్సీపీ నాయకులు యడ్ల నాయుడు, సింగంపల్లి విశ్వనాధం , గండి ముత్యాలనాయుడు , బత్తిన వెంకట్ , గండి రవికుమార్ యువసైన్యం పాల్గొన్నారు.

## టారిఫ్ భారం ప్రభుత్వమే భరించాలి



**అచ్యుతాపురం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** అమెరికా విధించిన అదనపు టారిఫ్ భారం ప్రభుత్వమే భరించి పరిశ్రమల మనుగడ, కార్మికుల ఉపాధికి ఇబ్బందుల్లేకుండా చూడాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ రాము డిమాండ్ చేశారు. పరిశ్రమల ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపే అమెరికా టారిఫ్ పెంపు నిర్ణయాల్ని వెనక్కు తీసుకొనేలా మోడీ ప్రభుత్వం ఒత్తిడి చేయకపోవడం విచారకరం. టారిఫ్ పెంపుతో 22వేల మందికి ఉపాధి కల్పిస్తున్న బ్రాండెక్స్ వస్త్ర పరిశ్రమ దెబ్బతినే ప్రమాదముంది. ఉత్పత్తి తగ్గించినా, నిలిపివేసినా మహిళల ఉపాధి పోతుంది. టారిఫ్ భారంతో పరిశ్రమలు దెబ్బతినకుండా ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి. ఆర్థిక తోడ్పాటు అందించాలి.

## వాలీబాల్, కబడ్డీ కోర్టులు నిర్మాణానికి స్థలాల కేటాయింపు



**రావికమతం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో కమ్యూనిటీ వాలీబాల్, కబడ్డీ కోర్టు ల నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని శనివారం గుర్తించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాసిల్దార్ అంబేద్కర్, ఎండిఓ సీతారామస్వామి, మండల సర్వేయర్ శ్రీనివాసరావు లు మండల పరిషత్ చెందిన సర్వేనెంబర్ 103 లో రెండు స్థలాలను గుర్తించారు. ప్రస్తుతం మీసేవ కార్యాలయం పక్కన ఉన్న స్థలం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పక్కన ఉన్న మరొక స్థలం అనువుగా ఉన్నాయని గుర్తించారు. ఈ నివేదికను విశాఖ సీఈవో కు అనకాపల్లి జిల్లా కలెక్టర్ పంపుతామని ఎండిఓ సీతారామస్వామి తెలిపారు.

## నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి రిపేర్లకు 47 లక్షల నిధులు

### - ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మహర్దశ 72.50 లక్షల నిధులు మంజూరు

### - ఆసుపత్రులను అభివృద్ధి చేయడమే ధ్యేయం :స్పీకర్ అయ్యన్న



**నర్సీపట్నం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** ప్రజలకు నాణ్యమైన వైద్య సదుపాయాల అందించడం కోసం నిధులు సమకూర్చామని గత ప్రభుత్వంలో ఆసుపత్రులను నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రజలకు వైద్య సేవలు సరిగా అందడం లేదని మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం నియోజకవర్గంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ముఖ్యంగా ఏరియా హాస్పిటల్ నర్సీపట్నంలో రూ.47 లక్షల వ్యయంతో రిపేర్లు మరియు మెయింటినెన్స్ పనులు చేపట్టనున్నట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. శనివారం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన వివరాలు వెల్లడించారు. నందమూరి తారక రామారావు ఇచ్చిన ఈ ఆసుపత్రి ఇప్పటివరకు ఎంతోమందికి సేవలందించిందని స్పీకర్ గారు పేర్కొన్నారు. తుని నుండి ఏజెన్సీ ప్రాంత వాసుల వరకు ఈ హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. గత ఐదు సంవత్సరాల కాలంలో హాస్పిటల్ అభివృద్ధి కుంటుపడిందని, అయితే గత ఏడాది నుండి అభివృద్ధి దిశగా కృషి జరుగుతోందని అన్నారు. గత నెలలో జరిగిన హాస్పిటల్ సమీక్ష సమావేశంలో కొన్ని అవసరాలు గుర్తించడంతో, ప్రభుత్వం మరియు జిల్లా కలెక్టర్ స్పందించి ఈ ఆసుపత్రికి రూ.47 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ నిధులతో డ్రైన్ రిపేర్లు, సానిటరీ మరియు వాటర్ సప్లై లైన్ల మరమ్మత్తులు, ఆపరేషన్ థియేటర్‌లో ఆక్సిజన్ పైప్‌లైన్ వర్క్, ఓ పి డి బ్లాక్‌కు మినీ సెప్టిక్ ట్యాంక్, ఇంటర్నల్ ఎలక్ట్రికల్ రిపేర్లు మరియు ఇతర చిన్న చిన్న పనులు చేపడతారని వెల్లడించారు. ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తైందని, త్వరలో పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. అలాగే నియోజకవర్గంలో వైద్య సదుపాయాల బలోపేతం కోసం రూరల్ ప్రాంతాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రూ.72.50 లక్షల నిధులు మంజూరైనట్లు స్పీకర్ తెలిపారు. వేములపూడి (?5.50 లక్షలు), గునుపూడి (?2.50 లక్షలు), చీడిగుమ్మల (?8.00 లక్షలు), నాతవరం (?5.50 లక్షలు), గోలుగొండ (?5.00 లక్షలు), కృష్ణ దేవి పేట (?5.00 లక్షలు), నర్సీపట్నం మున్సిపాలిటీ బొంతువీధి (?3.00 లక్షలు), పెద్దబొడ్డేపల్లి (?11.00 లక్షలు), బలిఘట్టం (?27.00 లక్షలు) కేంద్రాలకు ఈ నిధులు కేటాయించినట్లు వివరించారు.

# పిఏసిఎస్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం

**సారవకోట, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం బుడితి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిఏసిఎస్ అధ్యక్షులుగా పొన్నాన బాలకృష్ణ నాయుడు కమిటీ మెంబర్లుగా మెండ సూరన్నాయుడు బోర ధనుంజయ నాయుడు శనివారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి సమక్షంలో ప్రమాణ స్వీకారం జరిగింది ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అభివృద్ధి కోసమే పిఏసిఎస్ సంఘాలు ఏర్పాటు అయ్యాయని కూటమిప్రభుత్వం రైతులకు అవసరమైన పెట్టుబడి రుణాలు అందిస్తాయని రష్యా, ఉక్రెయిన్ దేశాలు మధ్య జరిగిన యుద్ధాలు వలన యూరియా సరఫరా జరగలేదని రైతులు అర్థం చేసుకోవాలని కోరారు తగిన మోతాదుకు మించి ఎరువులు వాడుతున్నారని దానివలన భూమి సారవంతం పోయి విషమయం అవుతుండడంతో మనిషి జీవన కాలం తగ్గిపోతుందన్నారు బుడితి పీఏసీఎస్ శాఖ అభివృద్ధిలో జిల్లాలో కాకుండా రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉండేది అన్నారు పూర్వం పరిస్థితి గుర్తింపు మళ్లీ తీసుకు రావాలని కోరారు త్రిసభ్యకమిటీ కి ఈబాధ్యతలు అప్పజెప్పినందుకు త్రికరణ శుద్ధిగా రైతులు పట్ల సేవలు సకాలంలో అందిస్తారని త్రిసభ్య కమిటీ వారు తెలియజేశారు గత కొన్ని దశాబ్ద కాలము నుండి కొన్నాన బాలకృష్ణ నాయుడు చైర్మన్గా ఉండడం వల్లనే నీతివంతంగా సేవలు అందించడం వలన ఈ శాఖకు పేరు గుర్తింపు వచ్చిందన్నారు రైతులు బ్రతుకు తిరుగు కోసమే పిఏసిఎస్ ఏర్పడింద నీ చీడిపూడి సర్పంచ్ నిక్కు వెంకట కృష్ణారావు అన్నారు ఈ



కార్యక్రమంలో ఎంపీపీ కూర్మినాయుడు టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ సీనియర్ నాయకులు పొన్నన సీతారాం నాయుడు సర్పంచ్ పొన్నాన శంకర్రావు ఎంపీటీసీ ఎం మురళీకృష్ణ సారవకోట పిఏసిఎస్ చైర్మన్ సురవరపు తిరుపతిరావు మాజీ సర్పంచ్ పొన్నాన రామకృష్ణ లక్ష్మీపురం మాజీ సర్పంచ్ పొదిలాపు వేణుగోపాల్ అవలంగి సర్పంచ్ కింజరాపు ధర్మారావు టిడిపి నాయకులు గొల్లంగి మోహన్ రావు నిక్కుజనార్దన్ రావు కొల్లంఅప్పారావు జనసేన నాయకులు తంగి చలపతిరావు పిఏసిఎస్ సీఈవో పి చినబాబు రైతులు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఐదు లక్షలతో డంపింగ్ యార్డ్ పనులు...



**నరసన్నపేట, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ డంపింగ్ యార్డ్ లోని చెత్త సంపద కేంద్రం ఫ్లోరింగ్, అంతర్గత సీసీ రోడ్డు పనులను సర్పంచ్ బూరెల్లి శంకర్, ఉపసర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, శనివారం ప్రారంభించారు. ఈ పనుల నిర్వహణకు 15వ ఆర్థిక సంఘం విధులు నుండి 5 లక్షల రూపాయల కేటాయించినట్లు సర్పంచ్ శంకర్ తెలియజేశారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ, చెత్త నుండి సంపద సృష్టిపై గ్రామపంచాయతీ చర్యలు చేపట్టిందని, వీటి నిర్వహణకు అవసరమైన నిధులతో కార్యాచరణ రూపొందిస్తామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ ఈవో పల్లి ద్రాక్షాయని, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన



**రణస్థలం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** శక్తి టీం , జె ఆర్ పురం పోలీస్ వారు మరియు మహిళా పోలీస్ లు శనివారం కోట పాలెం , కొచ్చర్ల గ్రామంలో గల పాఠశాలలో , మరియు గ్రామాల్లో మహిళలు మరియు చిన్నపిల్లలు పై జరుగుతున్న నేరాల గురించి, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ గురించి, సైబర్ నేరాల గురించి, అవగాహన కార్యక్రమం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

### ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్



**ఆమదాలవలస, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మున్సిపాలిటీలో గల 2,12,13,14,15,16,17 వార్డులలో సిసి రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణం కోసం 71 లక్షల రూపాయల నిధులతో నిర్మించనున్న పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణ పరిధిలోని ప్రాంతాల్లో రహదారులు, కాలువలు నిర్మాణాలతోనే సంపూర్ణ ఆరోగ్యాలతో పాటు పర్యావరణ పరిరక్షణకు పాటుపడిన వారవుతారని సూచించారు. పట్టణంలో గత ప్రభుత్వం ఇటువంటి అభివృద్ధి పనులకు నిధులు కేటాయించలేదని దాంతో పాటు పట్టణంలో రహదారులు శిథిలావస్థకు చేరుకున్నాయని తెలిపారు. మున్సిపాలిటీ వార్డుల్లో పారిశుధ్యం మెరుగుకు తగిన ప్రాధాన్యత కల్పిస్తున్నామని, అందులో భాగంగానే అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, జిల్లా టిడిపి కార్యాలయ ప్రతినిధి మొదలవలస రమేష్, రాష్ట్ర కళింగ కార్పోరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ఆనకట్ట చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టిడిపి నాయకులు తమ్మినేని విద్యాసాగర్, కూన ఆంజనేయులు, సంపతిరావు మురళి, కూన రాము, కూన విజయ్, బోయిన సునీత, ఎన్ని శ్రీదేవి, రాజ్యలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ తమ్మినేని రవి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజాసావే పరమావధిగా నిలిచిన: సర్పంచ్ భాను



**రణస్థలం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం గ్రామంలో కొద్ది రోజుల క్రితం రహదారి ప్రమాదంలో చనిపోయిన నేతల ఆదినారాయణ కుటుంబాన్ని ఆదుకున్న ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ప్రజాసావే పరమావధిగా భావించి ఒక నిరుపేద కుటుంబానికి పెద్దదిక్కై కుటుంబ పోషణ కోసం పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన నేతల ఆదినారాయణ రోడ్డు ప్రమాదానికి గురై చనిపోవడం జరిగింది. ఆ కుటుంబం పెద్ద దిక్కు కోల్పోవడంతో ఏ దిక్కు తోచనీ స్థితిలో అన్ని తానై నిలబడి కుటుంబ సభ్యులకు నివాసయోగ్యంగా డాబా ఇంటిని నిర్మించడం జరిగింది. ఆపద్బాంధవుడు వలె కష్టం లొ ఉన్నవాళ్ళను నేనున్నాను అని వారి కంటతడిని తుడుస్తున్నందుకు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాసేవే పరమావధిక భావించి తనమైన శైలిలో ముందుకు వెళుతున్నందుకు చాలా ఆనందంగా ఉందని వార్డ్ నెంబర్ అప్పారావు సీతారాం మరియు ప్రేమ్ యువత యూత్ మరియు పెద్దలు, రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండలం రణస్థలం గ్రామంలో కొద్ది రోజుల క్రితం రహదారి ప్రమాదంలో చనిపోయిన నేతల ఆదినారాయణ కుటుంబాన్ని ఆదుకున్న ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘ అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు. ఒక నిరుపేద కుటుంబానికి పెద్దదిక్కై కుటుంబ పోషణ కోసం పంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేసిన నేతల ఆదినారాయణ రోడ్డు ప్రమాదానికి గురై చనిపోవడం జరిగింది. ఆ కుటుంబం పెద్ద దిక్కు కోల్పోవడంతో ఏ దిక్కు తోచనీ స్థితిలో అన్ని తానై నిలబడి కుటుంబ సభ్యులకు నివాసయోగ్యంగా డాబా ఇంటిని నిర్మించడం జరిగింది. ఆపద్బాంధవుడు వలె కష్టం లొ ఉన్నవాళ్ళను నేనున్నాను అని వారి కంటతడిని తుడుస్తున్నందుకు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్...



**నరసన్నపేట, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పెద్ద పేట వీధి సిసి రోడ్డు పనులను సర్పంచ్ బురల్లి శంకర్ శనివారం ప్రారంభించారు. ఈ పనుల నిర్వహణకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి 6 లక్షల రూపాయల కేటాయించినట్లు ఆయన తెలియజేశారు. పట్టణ పరిధిలో అవసరమైనచోట్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నామని, ప్రజా అవసరాల దృష్ట్యా పనులను చేపడుతున్నామని, పనులు నాణ్యత, నిర్వహణలో రాజీ లేకుండా చేపడుతున్నామని అన్నారు. మేజర్ పంచాయతీ పరిధిలో పెద్ద రోడ్డుల నిర్మాణాలకు అధిక మొత్తంలో నిధులు అవసరమని, నిధులు ఉన్నంత మేరకు అత్యవసర రహదారుల నిర్మాణాలకు ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, పొట్నూరు కృష్ణ ప్రసాద్, ఇతర ప్రజాప్రతినిధులు వీధివాసులు పాల్గొన్నారు.

## గణ నాధుడు పూజల్లో పాల్గొన్న భక్తులు



**సారవకోట, ఆగస్టు 30, మేజర్ న్యూస్:** అవలంగి గ్రామంలో ఉన్న శ్రీ విజయ గణపతి గుడి వద్ద వినాయకచవితి నవరాత్రులు శుభసందర్భంలో భాగంగా శనివారం దంపతులుచే హెూమం ప్రత్యేక పూజా కార్యక్రమాలు పురోహితులు ప్రసాద్ శర్మ సోదరులు శాస్త్రక్తంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బుడితి చీడిపూడి అవలింగి గ్రామాల నుండి దంపతులు పలువురు భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# విశాఖ జనసేన మీటింగ్‌కు మునగపాక జనసైనికులు



**మునగపాక, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** విశాఖపట్నంలో జరిగే సేనతో సేనాని శనివారం జరిగే బహిరంగ సభకు స్థానిక శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో మునగపాక మండలం నుండి అధిక సంఖ్యలో జన సైనికులు బయలుదేరినారు, జనసేన రాష్ట్ర అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గత మూడు రోజుల నుండి ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశమై, వివిధ అంశాలపై చర్చించి, జన సైనికులు నుండి కూడా పార్టీకి ఉపయోగపడే భవిష్యత్ కార్యాచరణ తదితర అంశాలు అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలో మండల జనసేన నాయకులు టెక్కలి పరశురాం ,కాళ్ళ చంద్రమోహన్, పాలిపిని రాము, ఎల్లపు భాస్కర్, మొల్లేటి ఆనంద్, ఆడారి గోవింద్, బొడ్డేడ అప్పలనాయుడు, ఆడారి శ్రీకాంత్, పల్లి నర్సింగరావు, ఎల్లపు సంతోష్, కోయిలాడ గంగాధర్, వీర మహిళ సరోజినీ, అధిక సంఖ్యలో జన సైనికులు పాల్గొన్నారు.

# పెన్షన్ నిలిపివేయడంతో వికలాంగుడి ఆవేదన

**నా పెన్షన్ నాకు ఇప్పించండి మహాప్రభు అంటూ**

**గవర్నమెంట్ కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్న ఓ వికలాంగులుడు**



**అచ్చుతాపురం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** మండలంలోని చీమలాపల్లి గ్రామానికి చెందిన సియ్యద్రి వాసు పుట్టుకతోనే వికలాంగుడిగా జన్మించాడు. తండ్రి మరణంతో కుటుంబ బాధ్యతలు ఎక్కువయ్యాయి. చేతులారా ఏ పనీ చేసుకోలేని పరిస్థితి. తల్లిపై ఆధారపడి మాత్రమే జీవితాన్ని కొనసాగించాల్సి వచ్చింది. ఆ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం 2005లో వికలాంగుల పెన్షన్ మంజూరు చేసింది. విశాఖపట్నంలోని కేజీహెచ్ ఆసుపత్రి ప్రభుత్వ వైద్యులు 67 శాతం వికలాంగుడని ధృవీకరించిన సర్టిఫికెట్ ఇచ్చారు. ఆ ఆధారంతో గత 20 సంవత్సరాలుగా ప్రతీ నెలా ఆ పెన్షన్‌తోనే వాసు జీవనాన్ని కొనసాగిస్తున్నారు. కానీ తాజాగా ప్రభుత్వం ఎటువంటి మెడికల్ పరీక్షలు చేయకుండానే 37 శాతం వికలాంగత్వం మాత్రమే ఉందని చూపిస్తూ పెన్షన్ నిలిపివేసింది. వాసు కన్నీటి పర్యంతమవుతూ, పెంచిన పెన్షన్ ఒకే ఆశ్రయం. దానితోనే మందులు కొనుగోలు చేసి, జీవనం కొనసాగిస్తున్నాను. ఇప్పుడు అది తీసేసారు. ఇక నేను ఎలా బ్రతుకుతాను?" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థులు కూడా ఆయనకు అండగా నిలిచి, ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించి వాసు పెన్షన్‌ను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ



**అచ్చుతాపురం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** మండలంలోని తిమ్మరాజుపేట గ్రామంలో ఉన్న మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులందరికీ ఉచితంగా స్టీల్ వాటర్ బాటిళ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ శరగడం భాగ్యలక్ష్మి, శివ బాపు నాయుడు స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థుల చేతికి బాటిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా శివ బాపు నాయుడు మాట్లాడుతూ, "ప్లాస్టిక్ బాటిళ్లు పర్యావరణానికి హానికరం మాత్రమే కాకుండా ఆరోగ్యానికీ ముప్పు. స్టీల్ బాటిళ్ల వాడకం విద్యార్థుల ఆరోగ్య రక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతుంది. చిన్నప్పటి నుంచే ఈ మంచి అలవాటు పెంచుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారిశెట్టి వెంకటప్పారావు, అంగన్వాడీ కార్యకర్త భారతి, ఆయా రూప, ఆలేటి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రిను కలిసిన ప్రగడ నాగేశ్వరరావు



**అచ్చుతాపురం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులును నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు.

# వైసీపీ నాయకుడు ధనిశెట్టి బుజ్జిని పరామర్శించిన కంబాల, చిక్కాల



**పాయకరావుపేట, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట వైస్ ఎంపీపీ ధనిశెట్టి మాధవి భర్త వైకాపా నాయకుడు ధనిశెట్టి తిరుమలేశ్వరరావు(బుజ్జి) ఇటీవలే కాలుకి శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. మాజీ ఎమ్మెల్యే,వైసిపి పాయకరావుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోగులు,వైసీపీ రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు,వైసిపి జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా శనివారం ధనిశెట్టి బుజ్జిని పరామర్శించి యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. వీరితోపాటు వైకాపా మండల అధ్యక్షుడు గెడ్డమూరి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ జగతా శ్రీను,పట్టణ అధ్యక్షుడు ధని శెట్టి బాబి,పన్నీరు పాపారావు,వంగలపూడి రామారావు తదితరులు బుజ్జిని పరామర్శించారు.

# పభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల అవగాహన సదస్సు



**సబ్బవరం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మాదకద్రవ్యాల అవగాహన వారంలో భాగంగా, దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం యొక్క న్యాయ సేవ కేంద్రం సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వాడకం వల్ల కలిగే హానికరమైన ప్రభావాలు మరియు దాని చుట్టూ ఉన్న చట్టపరమైన పరిణామాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడానికి ఒక అవగాహన ప్రచారాన్ని నిర్వహించింది. ప్రొఫెసర్లు ఎన్. భాగ్య లక్ష్మి, రిఫత్ ఖాన్ మరియు సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల యొక్క ప్రధానాధికారి అయిన డా. శంకర్ గారు సమావేశంలో ప్రసంగించారు. మాదకద్రవ్యాల వైద్య మరియు మానసిక ప్రభావంపై వారి అంతర్దృష్టులను, అలాగే భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం, స్వాధీనం మరియు వాటికి సంబంధించిన చట్టపరమైన చట్రాన్ని పంచుకున్నారు. ప్రొఫెసర ఎన్. భాగ్యలక్ష్మి ప్రసంగంలొ ఆవిడ, సరళమైన మరియు సంబంధిత ఉదాహరణల ద్వారా, నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ (ఎన్ డి పి ఎస్) చట్టం, 1985 యొక్క నిబంధనలను వివరించారు. మరియు ఇటువంటి నేరాల తీవ్రతను విద్యార్థులకు స్పష్టంగా వివరించారు . ఈ కార్యక్రమంలో డి. ఎస్. ఎన్.ఎల్యూ మరియు సబ్బవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. వారు ఈ అంశంపై చర్చలు మరియు ప్రశ్నలను లేవనెత్తారు. మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క ప్రమాదాల గురించి, అవి యువ మనస్సులకు తలబెట్టె హానిని గూర్చి వివరించటం, అలాగే వారి చట్టపరమైన బాధ్యతల గురించి వారికి అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ సంభాషణ జరిగింది. ఈ కార్యక్రమంలో , ముఖ్యంగా యువతలో మాదకద్రవ్య దుర్వినియోగం వంటి తీవ్రమైన సామాజిక సమస్యలను పరిష్కరించడంలో, సమాజ నిబద్ధత మరియు చట్టపరమైన అవగాహన పట్ల డి. ఎస్. ఎన్.ఎల్యూ యొక్క నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. డి. ఎస్. ఎన్. ఎల్యూ ఉప కులపతి డా. డి.సూర్యప్రకాశ రావు మార్గదర్శకత్వంలో మరియు అధ్యాయపక సంధాత రిఫత్ ఖాన్ మరియు ఎన్. భాగ్యలక్ష్మి ఆధ్వర్యవంలో డీ. ఎస్. ఎన్. ఎల్యూ న్యాయ సేవ కేంద్రం ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది.

## రెవెన్యూ సిబ్బందితో తహసిల్దార్ సమీక్ష...



**నరసన్నపేట, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** నరసన్నపేట తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ టి. సత్యనారాయణ శనివారం గ్రామ రెవెన్యూ అధికారులు రెవెన్యూ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. నీటి తీరువా వసూళ్లపై దృష్టి సారించాలని, విద్యార్థులకు ఇతరులకు అవసరమైన ధృవ పత్రాలు మంజూరు ప్రక్రియ వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు. భూముల రీ సర్వే వేగవంతం చేయాలన్నారు. గ్రీవెన్స్ ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. రెవెన్యూ కార్యాలయంలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, వీఆర్వోలకు సూచించారు. సమావేశంలో మండల డిప్యూటీ తాసిల్దారులు, రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## వేలం పాటలో రూ. 8వేలుకు లడ్డును కైవసం చేసుకున్న ధర్మరాజు



**కోటబొమ్మాళి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి కొత్తపేట బీఎన్ఎం పెట్రోల్ బంకు ఎదురుగా ఉన్న వాణిజ్య సముదాయం ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శుక్రవారం రాత్రి జరిగిన లడ్డు వేలం పాటలో సకలాభక్తులు ధర్మరాజు రూ. 8001కు కైవసం దక్కించుకున్నాడు. అలాగే వినాయకుని మెడలో వేసిన నోట్ల దండను జామి కేశవ రూ. 6001కు కైవసం చేసుకున్నాడు. అలాగే రాత్రికి 300 మందికి అల్పాహారం ఏర్పాడు చేశారు. వినాయక లడ్డు ప్రసాధాన్ని కాలని వాసులకు పాట దారులు ధర్మారాజు పంచిపెట్టాడు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం



**కోటబొమ్మాళి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు స్థానిక ఎస్సీ హాస్టల్‌లో న్యాయవిజ్ఞాన సదస్సును కోటబొమ్మాళి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు లఖినేని శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన కల్పించారు. పిల్లలకు వారి యొక్క విధులు రైట్ టు ఎడ్యుకేషన్, చైల్డ్ లేబర్, చైల్డ్ మ్యారేజ్, పిల్లలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ మొదలగు చట్టాల కోసం తెలియజేశారు. అలాగే చట్టం ముందు అందరూ సమానులేనని, అంటరానితనం నిర్మూలన కోసం ప్రభుత్వం చాలా కృషి చేస్తుందన్నారు. ఈ సమావేశాలులో సీనియర్ న్యాయవాది పల్లి వాసుదేవరావు, జి విజయలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ కె శ్రీదేవి హాస్టల్ వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## బలపం – కోరుకొండ ప్రధాన రహదారిల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

### సర్పంచ్ రమేష్ నాయుడు విజ్ఞప్తి



**చింతపల్లి, ఆగస్టు 30, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం లోని లోతుగెడ్డ వంతెన నుండి బలపం – కోరుకొండ వరకు అధ్వాన్నంగా తయారైన ప్రధాన రహదారిని అభివృద్ధి



పరచాలని బలపం పంచాయతీ సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆంధ్ర – ఒడిస్సా సరిహద్దు ప్రాంతమైన బలపం పంచాయితీ తర తరాలుగా అభివృద్ధికి ఆమడ దూరాన ఉందన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని భావించిన తరుణంలో లోతుగెడ్డ వంతె న నుండి మూల గరువు వరకు ఉన్న తారు రోడ్డును పోలీస్ అధికారులు పుణ్యమా అని బలపం – కోరు కొండ గ్రామం వరకు తారు రోడ్డుగా నిర్మించడం జరిగిం దన్నారు. ఎంతో చక్కగా ఉందను కున్న ఈ రహదారిని సెల్ టవర్లు నిర్మాణం, సచివాలయాలకు నెట్ సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో వాటి వైర్ల ఏర్పాటు నిమిత్తం తవ్వ కాలు చేపట్టడంతో రహదారి పాడైందన్నారు. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడిన ఈ రహదారిలో ఆర్టీసీ సర్వీస్ తో పాటు, ఐచర్ వ్యాన్లు, ద్విచక్ర వాహనాలు తిరుగుతూ వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మధ్య కాలంలో అల్పపీడన ప్రభావాలతో కురుస్తున్న వర్షాల కారణంగా గుంతలలో వర్షపు నీరు నిండు కోవడం, వాహనాల రాకపోకలతో చిత్తడిగా మారిన రహదారి వలన ప్రమాదాలు చోటు చేసుకోవడం జరుగుతుందన్నారు. ఈ రహదారి నిర్మాణం చేపట్టడం వలన మండలం లోని బలపం పంచాయితీ ఒక్కటే కాకుండా తమ్మంగుల, కుడుము సారి తదితర పంచాయతీలు, జీకే వీధి, జి, మాడుగుల మండలాలకు చెందిన కొన్ని పంచాయతీల ప్రజలకు, ఒడిస్సా రాష్ట్రానికి చెందిన పలు గ్రామాలకు రహదారి సౌకర్యం సులభం అవుతుందన్నారు. ఇప్పటి కైనా కూటమి ప్రభుత్వానికి చెందిన పాలకులు, సంబంధిత ఉన్నతాధికా రులు ఈ ప్రధాన రహదారి నిర్మాణానికై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు.

## మండల విద్యా శాఖాధికారి–2గా గోవిందరావు

**కోటబొమ్మాళి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** మండల విద్యాశాఖాధికారి–2 గా పూర్తి అదనపు బాధ్యతలతో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డబ్బీరు గోవిందరావును నియమిస్తూ ప్రాంతీయ సంయుక్త విద్యా సంచాలకులు (ఆర్జేడీ), జిల్లా విద్యాశాఖ అధికారుల నుంచి శనివారం ఉత్తర్వులు వచ్చాయి. ఇంతవరకూ ఈ బాధ్యతలు నిర్వహించిన ఎల్.వి.ప్రతాప్ ఇటీవల ఉద్యోగ



పదవీ విరమణ పొందిన నేపథ్యంలో ఎంఈఓ– 2 స్థానం ఖాళీ ఏర్పడింది. దీంతో ఈ స్థానంలో గోవిందరావు నియమించారు. ఈ సందర్భంగా గోవిందరావుకు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ఉపాధ్యాయులు శు భాకాంక్షలు తెలిపారు.

## రామయ్య పాలెంగా పేరు మార్చాలని వినతి



**మెళియాపుట్టి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** తమ గ్రామం పేరు మార్చాలని కోరుతూ పద్ద పంచాయతీ సానిపాలెం గ్రామస్థులు కోరారు. ఈ మేరకు శనివారం ఎంపీడీవో పి. నరసింహ ప్రసాద్ కు కలిసి కలిసి వినతిపత్రం అందజేశారు. తమ గ్రామం పూర్వం నుంచి సానిపాలెం గ్రామంగా పిలుస్తున్నారని, దీన్ని చెప్పుకోవడానికి ఇబ్బందిగా ఉందని, అందువల్ల రామయ్యపాలెం గ్రామంగా పేరు మార్పు చేయాలని వారు కోరారు. ప్రభుత్వం సరిహద్దులు మార్పునకు మంత్రివర్గ ఉప సంఘంతోపాటు కమిటీలు వేసిందని, ఇదే సమయంలో మా గ్రామం పేరు రామయ్య పాలెం గా మార్పు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## జాతీయ చైతన్యం నింపిన గణపతి ఉత్సవాలు



**మెళియాపుట్టి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** గణపతి ఉత్సవాల సందర్భంగా మెళియాపుట్టి మండలంలోని కోసమాల, పెద్ద పద్మాపురం,జాడుపల్లి, మెళియాపుట్టి గ్రామాల్లో విఘ్నేశ్వర మండపాల వద్ద ఛత్రపతి శివాజీ ,బాలగంగాధర్ తిలక్ చిత్రపటాలు ను పాతపట్నం బీజెపి ఇన్చార్జ్ సలాన శరత్ కుమార్ శనివారం భక్తులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ...

భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అపారమైన పాత్ర పోషించిన లోకమాన్య బాల గంగాధర తిలక్ ప్రజల్లో జాతీయ చైతన్యం నింపడానికి గణపతి ఉత్సవాలను సామూహిక వేడుకలుగా మార్చారన్నారు.

ఆ కాలంలో బ్రిటిష్ పాలకులు ప్రజలు పెద్ద సంఖ్యలో కూడకుండా కఠిన నిబంధనలు పెట్టారు. కానీ తిలక్ వినాయక చవితి పండుగను ప్రజా ఉత్సవంగా జరుపుకోవాలని ఆలోచించి, దేవుడి పూజతో పాటు స్వదేశీ, స్వాభిమాన, స్వాతంత్ర్య స్ఫూర్తిని ప్రతి ఇంటికీ, ప్రతి హృదయానికి చేర్చారు.

గణపతి ఉత్సవం కేవలం ఆధ్యాత్మిక పండుగ మాత్రమే కాకుండా, జాతి ఐక్యతకు, స్వాతంత్ర్య పోరాటానికి ఒక సంకేతంగా మారాయని అందువల్ల గణపతి నవరాత్రులు మనకు భక్తిని, జ్ఞానాన్ని మాత్రమే కాకుండా, దేశభక్తిని, ఐక్యతను, ధైర్యాన్ని గుర్తు చేస్తాయని అన్నారు. అలాగే ఛత్రపతి శివాజీ హిందవ ధర్మాన్ని కాపాడిన మహా వీరుడు, స్వాతంత్ర్య దీప్తిని వెలిగించిన యోధుడు అని అన్నారు. ఆ మహా నాయకులను స్మరించుకోవాలని కోరారు. ఆయనతో పాటు బీజేపి నాయకులు ఉన్నారు.

# వాడి వేడిగా నర్సీపట్నం మున్సిపల్ సాధారణ సమావేశం

**- పారిశుధ్యం పై దృష్టి పెట్టి.. జ్వరాలు పై తక్షణమే చర్యలు చేపట్టాలి**

**- ఒకటిన్నర సంవత్సరం కాలం అభివృద్ధిపై చర్చకు మేము సిద్ధం... టైము డేటు చెప్పాలి...**

**- చింతకాయల పద్మావతి డిమాండ్....**






**నర్సీపట్నం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం మున్సిపల్ సాధారణ సమావేశం ఇన్చార్జి చైర్మన్ గా వ్యవహరించిన కోనేటి రామకృష్ణ అధ్యక్షతన శనివారం జరిగింది. ఎజెండా కాపీ వినిపించిన అనంతరం టిడిపి వైసిపి కౌన్సిలర్ల మధ్య వాడివేడిగా చర్చ జరిగింది. పురపాలక సంఘం పరిధిలో జ్వరాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే పారిశుధ్య పనులు చేసి జ్వరాలు అదుపు చేయాలని ప్రతి వార్డులోనూ చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ పద్మావతి కమిషనర్ కు తెలిపారు. పురపాలక సంఘానికి సమకూర్చిన ఆరు కోట్ల నిధులతో ఏ వర్కులు చేస్తారని తెలపాలని కౌన్సిలర్ బుల్లి దొర లేవనెత్తిన ప్రశ్నకు చింతకాయల రాజేష్ బాబు. దనిమీ రెడ్డి మధు చింతకాయల పద్మావతి సమాధానమిచ్చారు. పురపాలక సంఘంలో అభివృద్ధి పనులకు నిధులు వెచ్చిస్తామని తెలిపారు. ఆర్ అండ్ బి రోడ్లకు సంబంధించి ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ చూసుకుంటుందని గతంలో అవగాహన లేకుండా ఆర్ అండ్ బి రోడ్డు నిర్మించి తప్పు చేశారని రోడ్డు నాణ్యతగా లేదని అధికారులకు కాంట్రాక్టర్కు ఫైన్ కూడా వేశారని గుర్తు చేశారు. కౌన్సిలర్ చింతకాయలు రాజేష్ బాబు మాట్లాడుతూ ఆర్ అండ్ బి రోడ్లు కూడా అభివృద్ధి చేస్తామని తెలిపారు. సమావేశం అనంతరం టీడీపీ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి గారు మీడియాతో మాట్లాడారు. నర్సీపట్నం మునిసిపాలిటీ డ్రైన్లు, అభివృద్ధి అంశంపై చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని, వైసీపీ సభ్యులు కూడా సిద్ధమైతే చెప్పాలని ఆమె చాలెంజ్ విసిరారు. ఒకటిన్నర సంవత్సర కాలంలో మేము ఏమి అభివృద్ధి చేశామో, అదే ఒకటిన్నర సంవత్సర కాలంలో మీరు ఏమి అభివృద్ధి చేశారో చర్చకు రావాలని తేదీ, సమయం చెబితే మేము సిద్ధమని సవాలు విసిరారు. వైసీపీ హయాంలో చేపట్టిన నర్సీపట్నం ప్రధాన రహదారి పనులు అస్తవ్యస్తంగా జరిగాయని అప్పుడే చెప్పామని, దాంతో వర్షపు నీరు రోడ్లపైకి ప్రవహించే పరిస్థితి ఏర్పడిందని పద్మావతి గారు తెలిపారు. ఇటీవల మరమ్మతులు చేసినా సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. వీఎంఆర్డీఏ నిధులు స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారి సహకారంతో రూ.6 కోట్లు మంజూరైనట్లు, ఆ సహకారంతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. వైసీపీ హయాంలో రూ.16 కోట్లతో మెయిన్ రోడ్డు విస్తరణ పనులు కు పది పైసలు కూడా నిధులు రాలేదని ఆమె విమర్శించారు. మున్సిపల్ నిధులు రూ.60 లక్షల మున్సిపల్ నిధులు వాడినా రోడ్డు నాణ్యత లేదని పనులు సక్రమంగా జరగలేదని పేర్కొన్నారు. త్వరలోనే ప్రధాన రహదారి పనులు కూడా మేమే చేస్తామని ఆమె అన్నారు. ఈ అంశంపై ఇటీవల విచారణ జరిపి ఫైన్ కూడా వేసిన సంగతి వైసీపీ సభ్యులకు తెలిసిందేనని అన్నారు. "మాది హంగామా చేసే ప్రభుత్వం కాదు. భవిష్యత్తులో మెయిన్ రోడ్డు పనులు సైతం చేపడతాం" అని స్పష్టం చేశారు. మున్సిపాలిటీ ప్రజలు జ్వరాల బారిన పడుతున్న నేపథ్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతుంటే ఓర్వలేని వైసీపీ సభ్యులు పనికిరాని ప్రశ్నలు వేస్తున్నారని పద్మావతి ఆరోపించారు.

"గతంలో పనికిరాని పనులకు లక్షల్లో వృథాగా ఖర్చు చేసి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారు. వైసీపీ హయాంలోనూ, టీడీపీ హయాంలోనూ జరిగిన అభివృద్ధి పనులపై చర్చించేందుకు మేము సిద్ధమే. ఏదైనా సమస్య ఉంటే పూర్తిస్థాయిలో సమావేశంలో చర్చించండి" అని ఆమె సవాలు విసిరారు. ఇటీవల మంజూరైన నిధులకు గాను స్పీకర్ కు ధన్యవాదాలు తెలుపుతున్నానని పద్మావతి పేర్కొన్నారు. కౌన్సిలర్ దబ్బిరి శ్రీకాంత్ మాట్లాడుతూ %-% కోట్ల రూపాయల అభివృద్ధి పనులతో ఈరోజు ఎజెండా రూపొందించిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారికి, మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర గారికి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలోని మొదటి 15 నెలలు, ఈ ప్రభుత్వంలోని 15 నెలల సమాచారం ఆర్టీ యాక్ట్ ద్వారా తీసుకుంటానని తెలిపారు. గత ప్రభుత్వంలో కరెంటు స్తంభాలు అడిగితే ఒక స్తంభం ఇవ్వలేకపోయారని, ఈరోజు మాత్రం రూ.25 లక్షల రూపాయల కరెంటు స్తంభాల కోసం ఎజెండాలో పెట్టడం జరిగిందని చెప్పారు. గత ప్రభుత్వంలో వేసిన డ్రైనేజీలు సరిగా లేక రోడ్లపై కాలువలు పారుతున్నాయని విమర్శించారు. వీఎంఆర్డీఏ నిధులు తీసుకొచ్చిన ఘనత గౌరవ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సురేంద్ర డీఈ కామేశ్వరరావు. ఆర్ ఐ రవి సానిటరీ ఇన్స్పెక్టర్ చిట్టిబాబ టీడీపీ. వైసిపి కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పధకాలను సద్వినియోగం చేసుకోవాలి

## సీనియర్ న్యాయవాది కామేశ్వరరావు పట్నాయక్




**పలాస, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం గిరి పుత్రులకు అందజేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ న్యాయవాది బలివాడ.కామేశ్వరరావు పట్నాయక్ అన్నారు. పలాస లో పోస్ట్ మెట్రిక్ ట్రైబల్ బాయ్స్ హాస్టల్ నందు శనివారం పలాస జూనియర్ సివిల్ జడ్జి, అధ్యక్షులు, మండల న్యాయ సేవా సంఘం పలాస సూచనలపై న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కామేశ్వరరావు పట్నాయక్,కొమర దేవరాజు మాట్లాడుతూ విద్యార్థులందరూ గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యను అభ్యసించి,అదేవిధంగా వైద్య సదుపాయాలను పొంది అభివృద్ధి చెందాలని,విద్య ద్వారా మాత్రమే ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చెప్పారు.అదేవిధంగా బాల్యవివాహాలు ఎక్కడా జరగకుండా చూడాలని, అటువంటి బాల్య వివాహ ప్రయత్నం జరిగితే వెంటనే ఉచిత న్యాయ సేవలు టోల్ ఫ్రీ నెంబర్ కి గాని లేదా బాలల సంరక్షణ సమితికి గాని తెలియజేయాలని అన్నారు. డిగ్రీ ,ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు కూడా వారి వారి గ్రామాలలో వారి తల్లిదండ్రులకు,వారితో పాటు ఉన్న అక్కచెల్లెళ్లకు కూడా ఈ బాల్య వివాహాలు నిషేధం చట్టంపై,తదనంతరం కలిగే దుష్ప్రభావాలు పై అవగాహన కల్పించాలని కోరారు.యువత ముందుకు వచ్చి ఇటువంటి అనర్థాలు జరగకుండా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయులు కె.వి.రమణకు ఘన సత్కారం



**నర్సీపట్నం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(తురకబడి) ప్రధానోపాధ్యాయులు కె.వి.రమణ ఉద్యోగ విరమణ సందర్భంగా ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ శ్రీనివాసులునాయుడు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ నీతి నిజాయితీలతో అంకితభావంతో ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది అందరి మన్నంలో పొందారని ప్రసంశించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి జి నాథ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ వరహాల నాయుడు, జీవి రమేష్, జిల్లా అసోసియేటివ్ ప్రెసిడెంట్ కె.వి రమణ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ కాకుళం రిమ్స్ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన గోడత తబిత నిహాల్



**పాయకరావుపేట, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** పాయకరావుపేట పట్టణానికి చెందిన గోడత తబిత నిహాల్ నీట్ పరీక్షల్లో 4623 ర్యాంకు సాధించి శ్రీకాకుళం రిమ్స్ వైద్య కళాశాలలోఎంబిబిఎస్ మెడిసిన్ సీటు సాధించింది.ఈ ఏడాది నీట్ రాసిన విద్యార్థుల్లో పాయకరావుపేట నుంచి తబిత నిహాల్ మాత్రమే అర్హత పొంది రిమ్స్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్ సీటు సాధించి సత్తా చాటింది.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, బంధువులు,స్నేహితులు,శ్రేయోభిలాషులు తబిత నిహాల్ ను ప్రత్యేకంగా అభినందించారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి




**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** దీర్ఘకాలంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు భీమరశెట్టి వెంకటేశ్ పేర్కొన్నారు. శనివారం పూల్ బాగ్ రోడ్లో ప్రెస్ క్లబ్ తాత్కాలిక భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రధానంగా ఉద్యోగ భద్రత, అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కావడం లేదన్నారు. ప్రభుత్వాలు మారుతున్న ఫలితం లేకుండా పోతుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్న జర్నలిస్టులు సమస్యల కూపంలో చిక్కుకు పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం పలు సమావేశాల నిర్వహణ కోసం తాత్కాలిక భవనాన్ని ఏర్పాటు చేసిన సీనియర్ జర్నలిస్టు బోని గణేష్ ను ఆయన అభినందించారు. ప్రెస్ క్లబ్ తాత్కాలిక భవనం ప్రారంభోత్సవం సందర్భంగా కేక్ ను కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మాటూరి అజయ్, బి.కొండలరావు, శేఖర్, అనకాపల్లి ప్రెస్ క్లబ్ (ఎఫ్) ప్రతినిధులు సిహెచ్ శశికుమార్,పి.నాగ శ్రీనివాసరావు, పెంటకోట సురేష్, కాండ్రేగుల సతీష్, కోరిబిల్లి గణేష్, మొల్లేటి గంగాధర్, వై.నాగు, నాగం నానాజీ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి, కె హరిబాబు



**శ్రీకాకుళం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు రానున్న జాతీయ లోక్ అదాలత్ (సెప్టెంబర్ 13వ తేదీన) లో బ్యాంకులకు, చిట్ ఫండ్ కంపెనీలకు మరియు ఇన్సూరెన్స్ కంపెనీలకు సంబంధించిన కేసులను రాజీ చేసుకోవడానికి ఇది సులువైన మార్గమని తెలిపి వారి యొక్క కేసులను జాతీయ లోక్ అదాలత్ ఎక్కువగా చేయాలని కోరారు. కార్యక్రమంలో భాగంగా బ్యాంకింగ్ అధికారులు, చిట్ ఫండ్, ఇన్సూరెన్స్ కంపెనీలు మరియు వారి యొక్క స్టాండింగ్ కౌన్సిల్స్ పాల్గొన్నారు.

## వయోజన విద్యా శాఖలో 4 సూపర్వైజర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**శ్రీకాకుళం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** జిల్లా వయోజన విద్యా శాఖలో ఖాళీగా ఉన్న నాలుగు సూపర్వైజర్ పోస్టులను డిప్యుటేషన్ ప్రాతిపదికన ఏడాది పాటు భర్తీ చేయనున్నట్టు జిల్లా ఎంపిక కమిటీ ప్రకటించింది. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు 45 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండి, కనీసం పది సంవత్సరాల సేవ పూర్తి చేసి ఉండాలి. సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రేడ్–2 భాషా పండితులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎంఎలో, ఎంఆర్‌పి, ఎస్ఆర్‌జి, డి ఆర్‌జి వంటి అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది. ఆసక్తిగల వారు తమ జీవనవృత్తాంతం (బయోడేటా), సంబంధిత డీడీవో (ఎంఈఓ/హెచ్ఎం) నుంచి అనుమతి పత్రం, సేవ ధ్రువపత్రం, విద్యార్హతలు, ప్రత్యేక అనుభవ పత్రాలను జతచేసి ఆగస్టు 30 నుండి సెప్టెంబరు 5 సాయంత్రం ఐదు గంటలలోపు జిల్లా వయోజన విద్యా శాఖ సంచాలకుల కార్యాలయానికి అందజేయాలని కోరారు. మరిన్ని వివరాల కోసం జిల్లా ఉప సంచాలకులు, వయోజన విద్యా శాఖ కార్యాలయాన్ని లేదా 9100979875, 9491813525, 9703059777 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

## ప్రణాళిక బద్ధంగా పంచాయితీల అభివృద్ధి



**మెలియాపుట్టి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** ప్రణాళిక బద్ధంగా గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకుంటే ప్రజల మన్ననలను పొందవచ్చని ఎంపీడీవో పి .నరసింహ ప్రసాద్ అన్నారు. శనివారం మెలియాపుట్టి ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు ,పంచాయతీ కార్యదర్శులకు పంచాయతీల పురోగతి సూచిక ఎలా రూపొందించుకోవాలి అన్న విషయం పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025- 26 ఆర్థిక సంవత్సరంకు ముం దస్తు అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ శిక్షణలో పంచాయితీల పురోగతి కొరకు తొమ్మిది అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో పంచాయితీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు రూపకల్పన పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో డిప్యూటీ ఎంపీడీవో. టి. తారకేశ్వరి, ఎంపీపీ ప్రతినిధి. బైపోతు ఉదయ్ కుమార్, ఎం ఈ ఓ. ఎస్. దేవేంద్రరావు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ,తదితరులు పాల్గొన్నారు.

# దోమలపై మహా యుద్ధం

### ఐదు లక్షల గాంబూసియా చేపలు సిద్ధం



**శ్రీకాకుళం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** జిల్లా వ్యాప్తంగా దోమల నిర్మూలనకు ఐదు లక్షల గాంబూసియా చేప పిల్లలను విడిచిపెట్టే మహా కార్యక్రమం ప్రారంభించామని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. శనివారం అరసవల్లి దేవస్థానం ఇంద్రపుష్కరినిలో 750 చేప పిల్లలను వదిలిన కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాకాలంలో పెరిగే దోమల బెడదను అరికట్టడంలో గాంబూసియా చేపలు అసలు అస్త్రం అని స్పష్టం చేశారు. దోమల లార్వా ఆక్సిజన్ కోసం నీటి మీదకు వచ్చిన క్షణంలో గాంబూసియా చేపలు వాటిని పూర్తిగా తినేస్తాయి. కుంటలు, చెరువులు, చిన్నపాటి నీటి నిల్వల్లో ఎక్కడైనా ఇవి జీవించగలవు. చిన్న సైజులో ఉన్నా వీటి వేగమే దోమలకు ముప్పు అని వివరించారు. జిల్లా వ్యాప్తంగా 5 లక్షల చేప పిల్లలు విడిచిపెట్టే ప్రణాళికను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులకు పిలుపునిచ్చారు. మలేరియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాధుల నివారణకు గాంబూసియా జీవ వైద్యమవుతుందని ఇది పర్యావరణానికి హాని లేకుండా, సులభంగా దోమల పెరుగుదలను అడ్డుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. అనిత, జిల్లా మలేరియా అధికారి పి.వి. సత్యనారాయణ, అరసవల్లి దేవస్థానం ఈఓ ప్రసాదరావు, మెడికల్ ఆఫీసర్ డా. సాయి దివ్య, ఏఎంఓ శ్రీనివాసరావు, విబిడి కన్సల్టెంట్ ఎల్. శ్రీకాంత్, మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహం, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐబిపిఎస్ ద్వారా పారదర్శకంగా నియామకాలు

**- మార్చి నాటికి రూ.3500 కోట్ల లక్ష్యం**

**: డిసిసిబి పర్సన్ ఇంచార్జ్ శివాల సూర్యనారాయణ**



**శ్రీకాకుళం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నందు ఉద్యోగుల నియామక ప్రక్రియ ఐబిపిఎస్ ద్వారా విజయవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు పర్సన్ ఇంచార్జ్ శివాల సూర్యనారాయణ తెలిపారు. బ్యాంకులో 19 అసిస్టెంట్ మేనేజర్లు, 35 స్టాఫ్ అసిస్టెంట్ల భర్తీకి జనవరి ఎనిమిదిన ప్రకటన విడుదల కాగా, ఐబిపిఎస్ ద్వారా వ్రాత పరీక్షలు మే నెలలో నిర్వహించిన విషయం విధితమే. అందులో భాగంగా 18 మంది అసిస్టెంట్ మేనేజర్లు, 31 మంది స్టాఫ్ అసిస్టెంట్లు అర్హత సాధించగా శనివారం పర్సన్-ఇన్-చార్జ్ శివాల సూర్యనారాయణ చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా పర్సన్ ఇంచార్జ్ మాట్లాడుతూ, 2012 నుండి ఐబిపిఎస్ ద్వారా పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని, క్రమశిక్షణతో పనిచేస్తూ బ్యాంకు అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం బ్యాంకులో 187 మంది శాశ్వత ఉద్యోగులు పనిచేస్తుండగా, బ్యాంకు వ్యాపారం రూ.2610 కోట్లుగా ఉందని, 2026 మార్చి నాటికి దీన్ని రూ.3500 కోట్లకు తీసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసీసిబి సిఇఓ డి. సత్యనారాయణ, జి ఎం ఎస్విఎస్ జగదీష్, డిజిఎం ఎస్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిమ్మాడలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు



**కోటబొమ్మాళి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** మండలంలోని నిమ్మాడ గ్రామంలో జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు గ్రామ సర్పంచ్ సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలో పాల్గొనడానికి జిల్లా నలుమూలల నుంచి 23 జట్లు పాల్గొనగా ఫైనల్కు నిమ్మాడ, టెక్కలి, కంచిలి జట్లు చేరుకున్నాయి. ఈ పోటీలో గెలుపొందిన జట్లకు ప్రథమ బహుమతి రూ. 10000, ద్వితీయ బహుమతి రూ.5000, తృతీయ బహుమతి రూ.3000 ఇవ్వడం జరుగుతుంది. నగదు బహుమతితో పాటు ట్రోఫీలను కూడా అందజేయడం జరుగుతుందని సర్పంచ్ సురేష్ తెలిపారు.

## నేర నియంత్రణలో భాగంగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్'



**మెలియాపుట్టి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** నేర నియంత్రణ, చట్టవ్యతిరేక కార్యాకలపాలను అరికట్టే చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి ఆదేశాలతో శనివారం మెలియపుట్టి మండలములోని భరణికోట గ్రామంలో జక్కర వీధి తదితర వీధులలో పోలీసులు కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఎలాంటి నిషేధిత వస్తువులు దొరకలేదు.అనుమానిత వ్యక్తులు, పాత నేరస్తుల ఇళ్లల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు.సరైన అనుమతులు లేని నాలుగు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నామని ఎస్సై. పి రమేష్ బాబు తెలిపారు. ఆయనతోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## లీల సుందరయ్య నగర్‌లో దీపారాధన



**ఆరిలోవ, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు లీలా సుందరయ్య నగర్ లో శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రులు లో భాగంగా ఎల్లో బాయ్స్ ఆధ్వర్యంలో దీపారాధన కార్యక్రమం యడ్ల సత్యనారాయణ ఆర్థిక సహాయంతో నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. నేడు శ్రీ లక్ష్మీ గణపతి హెూమం అనే పూజా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని గ్రామ అధ్యక్షులు ఏడువాక సన్యాసిరావు తెలిపారు .ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాయి వివేక్, కార్తీక్, వాసు, సాయి, సూర్య, దినేష్, మోహన్, శ్రీమహాలక్ష్మిరేవతి, పూజ, రోజా, గాయత్రి, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాపురం గ్రామంలో భారీ ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం





**పద్మనాభం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం కృష్ణాపురం గ్రామంలో గణపతి నవరాత్రులను పురస్కరించుకొని శనివారం రాత్రి భారీ ఎత్తున అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. పగలంతా గ్రామస్తులు పొలం పనులకు, యువత ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాలకు, మరి కొంతమంది ఇతర పనులు రీత్యా బయటకు వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకుంటారు కావున రాత్రికి అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని వినూత్నంగా ఆలోచించి, శనివారం రాత్రి 7:00 నుంచి భారీ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సుమారు 2000 మంది భక్తులు స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించినట్లు శ్రీ సిద్ధి వినాయక ఉత్సవ కమిటీ తెలియజేశారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమం కృష్ణాపురం రాయల్ స్ట్రీట్ లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు, స్థానిక యువత, గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వీకరించారు.

## మహిళా విభాగం సంస్థ గతంగా బలోపేతం కావాలి




**విశాఖపట్నం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ మెంబర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ మహిళా విభాగం ఆత్మీయ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో విశాఖపట్నం జిల్లా వైసీపీ పార్టీ అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త శ్రీ కె.కె రాజు గారు విశాఖ పార్లమెంట్ పరిశీలకులు శ్రీ కదిరి బాబురావు గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ కె.కె రాజు గారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నాటి ముఖ్యమంత్రి వరులు శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలలో,నామినేటెడ్ పదవుల్లో ఎక్కువ శాతం మహిళలకే పెద్ద పీట వేసారని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఈరాష్ట్రంలో ఉన్న మహిళలకు మోసపూరిత హామీలు ఇచ్చి ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళలకు ప్రతి నెల 1500 రూపాయలు ఇస్తామని, ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సంక్షేమము విషయంలో కక్ష పూరితంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు రానున్న రోజుల్లో మహిళా విభాగం సంస్థగతంగా బలోపేతం కావాలని పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈసమావేశంలో జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణికుమారి,55వార్డు కార్పొరేటర్ కె.వి.యన్ శశికళ,రాష్ట్ర మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి శ్రీదేవి,జిల్లా అధికార ప్రతినిధి మంచ నాగమల్లీశ్వరి,వార్డు మహిళ అధ్యక్షురాల్లు,నియోజకవర్గ మహిళ నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు

# ఉన్నత ఉద్యోగ ప్రధాయిని "ఏపీ స్టడీ సర్కిల్" ను బలోపేతం చేయండి



**విశాఖపట్నం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** దేశంలోనే ప్రతిష్టాత్మకమైన యూపీఎస్సి గ్రూప్ -1 పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు రాబట్టేందుకై ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కొరకు 1989 లో (జీవో ఎంఎస్ నం:113 ఎస్ డబ్ల్యు(క్యూ1) ద్వారా) ఏర్పాటు చేయబడిన, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఋషికొండ లో నిర్వహించబడుతోన్న ఏపి స్టడీ సర్కిల్ ను బలోపేతం చేయాలని, 2025-26 సంవత్సరానికి గానూ జూలై లో విడుదల కావాల్సిన సివిల్స్, గ్రూప్-1 పోటీ పరీక్షల కోసం ఉచిత వసతి శిక్షణ నోటిఫికేషన్ ను వెంటనే విడుదల చేయాలని కోరుతూ, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన మరియు ఏపి స్టడీ సర్కిల్స్ స్టూడెంట్స్ ఫోరం ఆధ్వర్యంలో విశాఖ సర్క్యూట్ హౌస్ లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామిని కలసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి సమస్యను మంత్రి కి వివరిస్తూ, ప్రధానంగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి జూలై లో విడుదల కావాల్సిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు సివిల్స్ గ్రూప్-1 పోటీ పరీక్షలలో శిక్షణ కోసం నోటిఫికేషన్ విడుదల కాలేదని, 2025-26 నోటిఫికేషన్ విషయంలో ఇప్పటికే కొంత ఆలస్యం జరిగిందని మంత్రి దృష్టికి తెస్తూ, వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు అండగా నిలవాలని కోరారు. ఇప్పటికే 16,347 ప్రభుత్వ టీచర్ పోస్టుల భర్తీ, 6100 పోలీస్ కానిస్టేబుళ్ల భర్తీ దిగ్విజయంగా పూర్తి చేసి, ఎంతోమంది నిమ్న వర్గాలకు చెందిన నిరుద్యోగులను ఆదుకున్న మన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఉత్తరాంధ్ర ఉభయగోదావరి జిల్లాల ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ లకు చెందిన నిరుద్యోగ యువతకు సివిల్స్, గ్రూప్-1 పోటీ పరీక్షలలో ఉన్నత స్థానంలో నిలిచేందుకు నాణ్యమైన ఏపీ స్టడీ సర్కిల్ ద్వారా ఉచిత శిక్షణను అందించాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా రాష్ట్రంలోని నిరుద్యోగులకు దిక్సూచి వంటి ఏపి స్టడీ సర్కిల్ ను మరింత బలోపేతం చేసే దిశగా స్టడీ సర్కిల్ కు పూర్తి స్థాయిలో శాశ్వత పాతిపదికన రెగ్యులర్ డైరెక్టర్ ను, టీచింగ్ ఫాకల్టీ ని నియమించాలని కోరారు.. ప్రస్తుతం 9 నెలలుగా ఉన్న కోచింగ్ కాలవ్యవధిని కనీసం 12 నెలలకు పెంచాలని, సీట్ల సంఖ్యను కూడా పెంచాలని విజ్ఞప్తి చేశారు. స్టడీ సర్కిల్ కు కేటాయించిన ఎ.3.60 లు స్థలం కబ్జా కాకుండా చుట్టూ రక్షణ గోడను నిర్మించి స్థలాన్ని పరిరక్షించాలని కోరారు. ఏపీ స్టడీ సర్కిల్ స్టూడెంట్ ఫోరం అధ్యక్షులు కొల్లు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, ఏపీ స్టడీ సర్కిల్ సక్రమ నిర్వహణకు, అభివృద్ధికి అన్ని రంగాలను కలుపుకొని ఒక మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేయాలని, సుదూర ప్రాంతాల నుండి వచ్చే గెస్ట్ ఫాకల్టీ లకు తగిన వసతి సౌకర్యం కల్పించాలని, మొదట స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేసినప్పుడు మంజూరయిన నాన్ టీచింగ్ స్టాఫ్ ను పునరుద్ధరించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావాడ సీతారాం మాట్లాడుతూ, యుపిఎస్సి సివిల్స్ ఏపీపీఎస్సీ ఉద్యోగాల భర్తీ లో ఉత్తరాంధ్ర నిరుద్యోగ యువతకు అత్యుత్తమ ఫ్యాకల్టీ తో శిక్షణ ఇప్పించాలని కోరారు. సమస్యలు విన్న ఇన్చార్జి మంత్రి డోల బాల వీరాంజనేయులు సానుకూలంగా స్పందిస్తూ, స్టడీ సర్కిల్ బలోపేతానికి ఈ ప్రాంత నిరుద్యోగ యువత కు న్యాయం చేకూరేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపడుతుందని భరోసానిస్తూ, యు పి ఎస్ సి గ్రూప్-1 వంటి పోటీ పరీక్షలు కోసం అవసరమైన కోచింగ్ నోటిఫికేషన్ త్వరలో జారీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు అల్లాడి వీరభద్రరావు, రామకృష్ణ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 56 బెటాలియన్ లో ఐటిబిపి కానిస్టేబుల్ ఆత్మహత్య



**ఆనందపురం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** విశాఖ ఆనందపురం మండలం పంద లపాకలోని 56వ బెటాలియన్ ఐటీబీపీ హెడ్‌క్వార్టర్స్‌లో కానిస్టేబుల్ ఆత్మహత్య ఘటన కలకలం రేపింది. ఐటిబీపీ కానిస్టేబుల్ (జిడి)గా పనిచేస్తున్న జగదల నరేంద్ర నాథ్ (32), ఆర్.ఎస్.రంగాపురం గ్రామం, ధోనే మండలం, కర్నూల్ జిల్లాకు చెందినవాడు శుక్రవారం సాయంత్రం తన క్వాటర్స్ లో ఉరి వేసుకొని ఆత్మహత్య పాల్పడ్డాడు. 2014 బ్యాచ్ కు చెందిన కానిస్టేబుల్ నరేంద్ర నాథ్ గత 15 నెలలుగా ఆనందపురం 56వ బెటాలియన్ యూనిట్‌లో విధులు నిర్వహిస్తున్నారు. శుక్రవారం సాయంత్రం 6 గంటలకు గార్డుగా విధులు నిర్వహిస్తుండగా,అనంతరం సుమారు 7.35 గంటలకు బెటాలియన్ హెడ్‌క్వార్టర్స్‌లోని మామిడి చెట్టుకు నైలాన్ వైర్‌తో ఉరివేసుకొని మృతి చెందడంతో ఒక్కసారిగా అధికారులు ఉలిక్కిపడ్డారు. బెటాలియన్ అధికారి



సంఘటనా స్థలాన్ని పరిశీలించి అక్కడికక్కడే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయం పై బెటాలియన్ ఇన్‌ఛార్జి సూరజ్ ప్రకాష్ జోషి ఆనందపురం పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అన్నంరెడ్డి వాణి ఆత్మకి శాంతి చేకూరాలి

**విశాఖపట్నం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** మాజీ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మరియు ఉడా మాజీ డైరెక్టర్ స్వర్గీయ శ్రీమతి అన్నంరెడ్డి వాణి గారి మృతి తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు పేర్కొన్నారు. శ్రీమతి వాణి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలి గా పార్టీ కి ఎన్నో సేవలందించారని అదేవిధంగా వుడా మాజీ డైరెక్టర్ గా కూడా విశేషంగా పని చేశారని పేర్కొన్నారు. ఆమె ఆత్మ కి శాంతి చేకూరాలి అని తెలిపారు. శ్రీమతి అన్నంరెడ్డి వాణి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వాణి కుటుంబానికి పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.



## సుస్వదీప్ కంపెనీ నియామకాల్లో 42 మందికి ఉద్యోగావకాశం




**శ్రీకాకుళం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో శనివారం నెహ్రూ యువ కేంద్రంలో నిర్వహించిన సుస్వదీప్ కంపెనీ నియామక ఇంటర్వ్యూలలో 93 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో అన్ని అర్హతలు కలిగిన 42 మందిని ఎంపిక చేసినట్లు జిల్లా ఉపాధి కల్పనా అధికారి కె. సుధ ఒక ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా కుంకుమ పూజలు



**టెక్కలి, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** రావివలస గ్రామం దేవర పేట వీధిలో వినాయకచవితి నవరాత్రులు శుభ సందర్భంలో భాగంగా కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ చింత కుటుంబాన్ని దువ్వాడ పరామర్శ



**పలాస, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం, వజ్రపుకొత్తూరు మండలం,ఉద్దానం రామకృష్ణ పురం మాజీ సర్పంచ్ చింత జనార్ధనరావు మృతి చెందిన సమాచారం తెలుసుకున్న పలాస పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు దువ్వాడ శ్రీధర్(బాబా),పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబులు శనివారం గ్రామానికి వెళ్లి జనార్ధన రావు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనార్ధన రావు ఆకస్మికంగా శివైక్యం అవ్వడం చాలా బాధాకరం అని అతని పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని షిరిడీ సాయి బాబా ను కోరారు.సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో ఉంటూ గ్రామానికి సర్పంచ్ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు.ఈయన వెంట జుత్తు నీలకంఠం, గొర్లె వేణు,కూన హేమాచలం,మరడ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# కబడ్డీ జట్టులో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

### పలు స్కూల్స్ విద్యార్థుల ఘనత





**విశాఖపట్నం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** పికెఎల్ సీజన్ 12లో వారి ప్రారంభ ఆటకు ముందు, వైజాగ్‌లోని పాఠశాలల కోసం బెంగాల్ వారియర్జ్ చాలా ఆలోచనాత్మకమైన మరియు ఆనందించే చొరవను రూపొందించింది, ఇది మొట్టమొదటి బెంగాల్ వారియర్జ్ బీచ్ కబడ్డీ లీగ్‌ను నిర్వహించింది. ఈ పోటీ వైజాగ్‌లోని ఐకానిక్ ఆర్‌కె బీచ్‌లో జరిగింది. బీచ్‌లో వరుసగా జరిగిన ఉత్కంఠభరితమైన మ్యాచ్‌లు మరియు ఉత్కంఠభరితమైన పోటీల తర్వాత, చంద్రపాలెం, మదువాడ నుండి వచ్చిన జిల్లా పరిషత్ హైస్కూల్ బాలుర మరియు బాలికల పోటీలలో టైటిల్‌ను గెలుచుకుంది. రెండు ఫైనల్స్‌లోనూ, చంద్రపాలెం, మదువాడలోని జిల్లా పరిషత్ హై స్కూల్ గోపాలపట్నం నుండి హై స్కూల్ (బాలురు మరియు బాలికలు) తో తలపడింది. బాలికల ఫైనల్‌లో చంద్రపాలెం, మదువాడలోని 50-11 తేడాతో గెలిచింది, మరియు బాలుర ఫైనల్‌లో వారు 37-12 తేడాతో గెలిచారు. ఈ పోటీలో 10 రోజుల పాటు గొప్ప ఉత్సాహం మరియు నైపుణ్యం కనిపించింది, వైజాగ్ నలుమూలల నుండి 3,000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మరియు ఈరోజు, బీచ్‌లో, ఈ ఉత్కంఠభరితమైన పోటీ యొక్క గ్రాండ్ ఫినాలే జరిగింది. ట్రోఫీని కాంటాక్ట్ స్పోర్ట్స్, కాప్రి స్పోర్ట్స్ డైరెక్టర్, బెంగాల్ వారియర్జ్ కెప్టెన్ దేవంక్ దలాల్ మరియు ప్రధాన కోచ్ నవీన్ కుమార్ ఆనందంతో మరియు ఆనందంతో ఉన్న విద్యార్థులకు అందజేశారు. బెంగాల్ వారియర్జ్‌కు చెందిన జాంగ్ కున్ లీ మరియు విశ్వాస్ ఎస్ కూడా హాజరయ్యారు. బహుమతి పంపిణీ కార్యక్రమం తర్వాత, ఛాంపియన్లు మరియు బెంగాల్ వారియర్జ్ ఆటగాళ్లు సంభాషించారు, భవిష్యత్తులో వారి ఆటను ఎలా మెరుగుపరుచుకోవాలో చిట్కాలు ఇచ్చారు. ఆగస్టు 31న డిఫెండింగ్ ఛాంపియన్స్ హర్యానా స్టీలర్స్‌తో తలపడే పికెఎల్ సీజన్ 12లో బెంగాల్ వారియర్జ్ తొలి ఆటను చూడటానికి మదువాడలోని చంద్రపాలెం నుండి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు కూడా ఆహ్వానం అందింది. బెంగాల్ వారియర్జ్ వైజాగ్‌లో మరో మూడు ఆటలు ఆడనుంది, సెప్టెంబర్ 7న స్వదేశీ జట్టు తెలుగు టైటాన్స్‌తో ఒక మ్యాచ్ జరగనుంది. యువ కబడ్డీ ఆటగాళ్ళు కొన్ని గొప్ప పోటీలను అందించడంతో పాటు వారి స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు వారిని ప్రోత్సహించడంతో బెంగాల్ వారియర్జ్ బీచ్ కబడ్డీ లీగ్ అద్భుతమైన ప్రేక్షకులను చూసింది. ఈ సందర్భంగా కాప్రి స్పోర్ట్స్ డైరెక్టర్ - కాంటాక్ట్ స్పోర్ట్స్ అపూర్వ్ గుప్తా మాట్లాడుతూ, "ఈ రోజుల్లో వైజాగ్‌లో బెంగాల్ వారియర్జ్ బీచ్ కబడ్డీ లీగ్‌కు ఉత్సాహం మరియు తిరుగులేని మద్దతు లభించడం చూసి మేము సంతోషిస్తున్నాము, ఇది ఈ రోజుల్లో మా రెండవ ఇల్లులా ఉంది. టైటిల్ గెలుచుకున్నందుకు జిల్లా పరిషత్ హైస్కూల్ (చంద్రపాలెం)కి అభినందనలు మరియు వైజాగ్ నగరంలోని ప్రతిభావంతులైన యువత కోసం పెద్ద మరియు మెరుగైన పోటీతో ప్రతి సంవత్సరం తిరిగి రాగలమని మేము ఆశిస్తున్నాము."

## ప్రధాన మంత్రి కుసుమ్ పథకంలో భాగంగా మహారాష్ట్రలో 10,714 సోలార్ పంపింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసేందుకు రూ. 320 కోట్ల ఆర్డర్

### గెలుచుకున్న సీఆర్ఐ పంప్స్



**విశాఖపట్నం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** పునరుత్పాదక ఇంధన జల పరిష్కారాల్లో అగ్రగామి అయిన సీఆర్ఐ పంప్స్ విభాగం సీఆర్ఐ సోలార్ "మాగెల్ త్యాలా సౌర్ కృషి పంప్" పథకం కింద రూ. 320 కోట్ల విలువైన 3 హెచ్పి, 5 హెచ్పి, 7.5 హెచ్పి సామర్థ్యాలతో కూడిన 10,714 ఆఫ్ గ్రిడ్ డీ సీ సోలార్ ఫొటోవోల్టాయిక్ వాటర్ పంపింగ్ సిస్టమ్స్ డిజైన్, సరఫరా, ఇన్‌స్టాలేషన్, కమిషనింగ్ కోసం మహారాష్ట్ర స్టేట్ ఎలక్ట్రిసిటీ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ నుంచి లెటర్ ఆఫ్ ఎంప్యానెల్‌మెంట్ పొందింది. ఎస్ పీ డబ్ల్యూ పీ ఎస్ అంతర్‌నిర్మిత ఐ ఓ టీ ఆధారిత రిమోట్ మానిటరింగ్ సిస్టమ్ తో రిపేర్లు, మెయింటెనెన్స్ కవర్ చేస్తూ 5 సంవత్సరాల వారంటీతో వస్తుంది. తక్కువ నీటి సరఫరా, ఆఫ్-గ్రిడ్ గ్రామీణ ప్రాంతాలలో నమ్మకమైన నీటి సదుపాయాన్ని అందించడంలో ఈ చర్య సాయపడుతూ సంప్రదాయ ఇంధనంపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించి నీటిపారుదల విశ్వసనీయత పెంచి వ్యవసాయ ఉత్పాదకత, గ్రామీణ శ్రేయస్సుకు ఊతంగా నిలుస్తుంది. దేశవ్యాప్తంగా ఐ ఓ టి ఆధారిత స్మార్ట్ పంపుల ద్వారా 1,81,000లకు పైగా సోలార్ పంపింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేసి ఇంధన సామర్థ్య సుస్థిర జలమౌలిక సదుపాయాల దిశగా భారతదేశాన్నినడిపించే పరివర్తనను సీఆర్ఐ కొనసాగిస్తోంది. ఈ ప్రాజెక్టులు 6,100 మిలియన్ యూనిట్ల కే డబ్ల్యూ హెచ్ ఇంధనాన్ని పొదుపు చేయడంతో పాటు 4.8 మిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలను నిరోధించాయి.

## సెప్టెంబర్ 6 మారథాన్ 5 కే రెడ్ రన్

### డిఎంహెచ్ఓ డాక్టర్ కె. అనిత

**శ్రీకాకుళం, ఆగస్టు 30, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 6వ తేదీన మారథాన్ 5 కే రెడ్ రన్ ఉంటుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. అనిత మరియు జిల్లా , ఎయిడ్స్ మరియు టీబీ ఆఫీసర్ డాక్టర్ తాడేళ్ల శ్రీకాంత్ ఒక ప్రకటనలో వెల్లడించారు. యువతలో హెచ్ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించడం నిమిత్తం ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ విభాగం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 6వ తేదీన ఉదయం 5:30 నుంచి పరుగు పందెం 80 ఫీట్ రోడ్డు కలెక్టర్ ఆఫీస్ వద్ద నుండి ప్రారంభిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న 17 నుంచి 25 సంవత్సరాలులోపు చదువుతున్న యువతి యువకులు, ట్రాన్స్ జెండర్లు ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొవలసిందిగా కోరారు. పాల్గొనిదాలచిన వారు వారి యొక్క కాలేజ్ కార్డ్ మరియు ఆధార్ కార్డ్ లను తప్పకుండా తీసుకొనిరావలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన యువతి యువకులు మరియు ట్రాన్స్ జెండర్స్ సెప్టెంబర్ 5వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రిజిస్ట్రేషన్ కొరకు ఈ ఫోన్ నెంబర్ కు 9494474206 ఉదయం 10 గంటల నుంచి సాయింత్రం 5 గంటలలోపు కాల్ చేసి మీ యొక్క పేరును రిజిస్ట్రేషన్ చేసుకోవలసినదిగా ఆ ప్రకటనలో కోరారు. చివరి తేదీ తరువాత ఎటువంటి రిజిస్ట్రేషన్లు అంగీకరించబడవని, ఈ కార్యక్రమంలో గెలుపొందిన విజేతలకు (యువతి, యువకులు మరియు ట్రాన్స్ జెండర్స్) ఈ యొక్క 3 విబాగాల్లో మొదటి బహుమతి 10,000/- రెండవ బహుమతి 7,000/- ప్రకటించడం జరుగుతుందని, జిల్లాలో గెలుపొందిన యువతి యువకులు మొదటి నాలుగురు మరియు ట్రాన్స్ జెండర్స్ మొదటి ముగ్గరికి రాష్ట్రస్థాయి 5 కే రెడ్ రన్ లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో ఉన్న డి.ఎస్.డి.ఓ డాక్టర్ శ్రీధర్, అసిస్టెంట్ కమిషనర్ వైద్య శాఖ, , ౨× జిల్లాలో వివిధ కళాశాల కోఆర్డినేటర్స్ మరియు అందరి సహాయ సహకారాలు అందించాలని డిఎంహెచ్ఓ అనిత కోరారు.శ్రీనివాసరావు సహకారంతో వార్డులో గల దీర్ఘకాలిక సమస్యలక